ఆంధ్రసచిత్రవ త్రిక

కథక సాహిత్యం



25 న.పై. 6-1-60

ANDHRA PATRIKA
ILLUSTRATED WEEKLY



"కోరిక తీరిక లేని ప్రణయాన్వ
కోరిక ఈ అభిసారిక"

చిత్రకారుడు : కేతినీడి భాస్కరరావు, (విజయనగరం).

ఆంధ్రసచిత్రవారపత్రిక

పై వారమే

సంక్రాంతి ప్రత్యేక సంచిక

ముఖ్యాకర్షణలు

తిరుమల దివ్యక్షేత్రం

(ప్రత్యేక సచిత్ర శీర్షిక)

★ ★ ★

సినీతార శ్రీమతి భానుమతీరామకృష్ణ హాస్యరసభరితంగా రచించిన

అత్తగారూ - ఆవు నెం. ౨౪

★ ★ ★

సినీనటుడు ఎస్. వి. రంగారావు రచించిన వ్యాసం

వేట

(అడ్డతీగల అడవుల్లో ఒక అనుభవం)

★ ★ ★

“నా ఆగ్రా యాత్ర”

సినీతార శ్రీమతి సావిత్రీగణేశన్ వ్యాసం

★ ★ ★

సినిమా పోటీ ఫలితాలు

(దీపావళి సంచికలో ప్రకటించిన “మీకేం కావాలి?” ప్రశ్నావళి ఫలితాలు)

★ ★ ★

రసవత్తరమైన కథలు, గేయాలు, వ్యాసాలు, చిత్రాలు ఇంకాఎన్నో శీర్షికలు

మీ ఏజెంటువద్ద ముందుగానే మీ కాపీ రిజర్వు చేసుకోండి

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 17

6-1-59
బుధవారం

వికారి పుష్య శుద్ధ అష్టమి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 18-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుశెట్టివీధి

విషయాను క్రమణిక

ముఖచిత్రం: పద్మశ్రీవారి 'జగన్నాటకం'లో
కృష్ణకుమారి.

★

ఉత్తరాలు

శ్రీ కృష్ణశాస్త్రి

ఆర్యా, తమ 9-12-59 తేదీనాటి వారపత్రికలో శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి గారిని గురించి వ్రాసిన పరిచయవాక్యములలో, ఆయన కవితాధార ఎందరినో కవులను [illegible] కవిత్వం అను వాక్యము విచారకరము, శాస్త్రి గారి కవితాధార ఎందరో యువకులలో మిక్కిలి కృష్ణ కూడ లేదు. ఈ నాటికిని [illegible] పత్రికలలో ప్రకటితములగుట యే పద్యాదయాభినందనల నందుటయు నే నెరుంగుదును. పంచకృతిధూయిష్ట మగు వారి పూర్వరచనలు పండితులనలరింప, నేటిరచనల [illegible] గారు చెప్పినట్లు "నవ్వలేదు గాక నాకేటి సిగ్గు ? నా యుద్యమే గాక నాకేటి వెఱపు" అను వాక్యములు స్మరణీయములు. [illegible] మనవి ఏమన మీ తెలుగు పెద్దల మధ్య చీకటి తెరలు తీయించుట మనా [illegible].

కోటమర్తి నాగేశ్వర శర్మ,
హైదరాబాదు.

పదికట్టు

ప్రతివారం ఆంధ్రపత్రిక పదికట్టు పూర్తి చేస్తూ, వారపత్రిక ఎప్పుడు వస్తుందా అని చూస్తూ వుంటాం. పదికట్టును పదలకుండా ప్రతివారం వేస్తారని ఆశిస్తున్నాం.

[illegible] రాజశేఖరరావు,
[illegible]

-చిన విశేషం కాదా? అనేకత్రి [illegible] ఇంతవరకు ప్రకటించిన [illegible] చాల కోరదగిన విషయం.

టి. [illegible], కల్వర్.

[illegible] ఫలితాలు సంక్రాంతి (13-1-60) సంచికలో చూడండి. సం

స్వర అహరి

[illegible] కలో [illegible] [illegible] [illegible], రత్న [illegible], [illegible] [illegible]

న్యూఢిల్లీ లేఖ
శ్రీకృష్ణ

నెహ్రూ శాంతిగీతానికి కమ్యూనిస్టుల తాళం!

కేంద్ర విద్యాశాఖ ధోరణి:

పార్లమెంటు సమావేశాల వాయిదా

చైనాపై ప్రధానమంత్రి అవలంబిస్తున్న శాంతివిధానాన్ని కమ్యూనిస్టులు బాలా సమర్థిస్తున్నారు. చిట్టచివరి క్షణంవరకు శాంతియుత పరిష్కారానికే కృషి చేయాలనే ఆయన నిర్ణయానికి వీరు పూర్తి సహకార సానుభూతులు ప్రకటిస్తున్నారు. దీనికంతా కారణం ఒకటే... దండెత్తి వచ్చినవారు తోటి కామ్రేడులు!

పార్లమెంటు సమావేశాలు చైనాపై చర్చతో ముగిశాయి. ఈసారి సమావేశాల ప్రారంభం కూడా చైనాగొడవతోనే ప్రారంభమైన సంగతి అందరకూ తెలిసిందే.

మంగళవారంనాటి చర్చ అనుకున్నట్లు, ఆశించినంత గా లేదు. ఆఖరుకు ఆచార్య కృపలానీకూడా ఆశించినట్లుగా మాట్లాడలేదనే చెప్పాలి. ప్రారంభించి వచ్చినప్పుడల్లా ఆయన అంతే. బాగా మాట్లాడలేరు.

ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ ప్రసంగానికి కాంగ్రెసు సభ్యులు చాలా సంతోషించారు. ఆయన కమ్యూనిస్టుపార్టీ ఉపనాయకుడు. 'రాయబారాలు-సంప్రదింపులు-చివరి క్షణం వరకు సంప్రదింపులు' అనే శ్రీ నెహ్రూ విధానాన్ని శ్రీ ముఖర్జీ హృదయపూర్వకంగా బలపరిచారు. అయితే ఉత్సాహంతో కమ్యూనిస్టులకు ఒక్క ప్రశ్న! బర్మాకు ఇంగ్లీషు వారే ఇంకా పాలకులనుకోండి. ఇండియా—బర్మా సరిహద్దులలో మనుష్యులు వెళ్ళడానికి వీల్లేని (లడక్ ప్రాంతాల వంటివే) ప్రాంతాలను బర్మాలో అంతర్భాగమని ఆంగ్లేయులేకనుక కబళపరచుకుంటే మన కమ్యూనిస్టుమిత్రులు ఈ శాంతిమంత్రం జపించేవారా? శ్రీ నెహ్రూ నేడు తాను చెబుతున్న గాంధీయసూక్తులు వల్లించేవారా? ఆ సూక్తులెంత ఆచరణసాధ్యం కావో ఆయనకు తెలిసివచ్చేది. మన కమ్యూనిస్టులు అటువంటి చర్యను 'వలసతత్వమనీ'—'సామ్రాజ్య తత్వమనీ' చెవినిల్లు కట్టుకుని ఘోషించేవారు. కమ్యూనిస్టేతరులు దురాక్రమణజరిపితేనే వారలా ఘోషించేది ఇక శ్రీ నెహ్రూ! ఆ పరిస్థితుల్లో ఆయన దానిని 'నగ్నమైన దురాక్రమణ'గా వర్ణించేవారు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ చైనా ప్రధానికి ఇటీవల వ్రాసిన లేఖలో అంతర్జాతీయంగా ఉన్న ఉద్రిక్తపరిస్థితులుతగ్గి శాంతి వాతావరణం నెలకొంటున్న విషయం ప్రస్తావించి, "మన ఉభయదేశాల స్నేహాభివృద్ధి కోసంకూడా కాదు... కేవలం నేడు ఒక దారికిపడిన ప్రపంచపరిస్థితులదృష్ట్యా నేను పదేపదే శాంతియుతంగా మనసమస్యలు పరిష్కరించుకోవాలని ఇటీవలి సరిహద్దు సంఘటనలుకూడా లెక్కచేయకుండా కోరుతున్నాను—"అని పేర్కొన్నారు. రానున్న పరిణతులు ఈ మాటలవలన తెలియాలి మరి! ఇక పైజరిగే దురాక్రమణ ఎదుర్కొనడం జరుగుతుందన్నారు శ్రీ నెహ్రూ. సంప్రదింపులకు ముందుగా—ఆక్రమించుకున్న భూభాగంనుంచి వైదొలగేటట్లు చైనీయులను ఒత్తిడిచేసే ప్రయోజనం ఉంటుందనే ఆశ ఆయనకు నేడులేదు. సంప్రదింపులకు ఆషరతు పెట్టాలనే యోచన మొన్నటిదాకా శ్రీ నెహ్రూకు ఉంది. నేడూ ఉండవచ్చు. కాని చైనీయులు వింటారనే ఆశ నేడు ఆయనకు లేదు.

మొన్నటి పార్లమెంటరీ సమావేశం అనేక ఇతర కారణాలవల్లకూడా ప్రాముఖ్యం వహించింది. మరో పదేళ్ళవరకు షెడ్యూల్డు కులాలకు రక్షణ కల్పించబడింది. ఇక ఆహార విషయమై జరిగినచర్చ విఫలమైంది. ప్రభుత్వ ఆహారధాన్యాల విక్రయం మొదలైన మూలసమస్యపై అంగీకారం కుదరకపోవడం అందుకొక కారణం. చెరకు ధర పెచ్చు పెరగడంతో ధాన్యంపండే భూమిలో చాలాభాగం చెఱకుపంట క్రిందికివచ్చే అవకాశమూ ఏర్పడింది.

విద్యార్థుల అల్లరులు అలహాబాద్ యూనివర్సిటీ మూసివేత ఈరెంటిపై లోక్ సభలో వాయిదా తీర్మానం ఒకటి ప్రవేశపెట్టారు. యూనివర్సిటీ విద్య కేంద్రానికిసంబంధించిందికాదనీ కనుక అది పార్లమెంటుచర్చకు రానవసరంలేదని విద్యామంత్రి చెప్పారు. వాయిదా తీర్మానం త్రోసివేస్తూ స్పీకరు శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ రాష్ట్రాలకు కేంద్రానికిగల అధికారాల పరిమితులు సరిగా తేల్చి కేంద్రానికిగల అధికార పరిమితి వివరాలను గూర్చిన నివేదిక ఒకటి తనకు ఇవ్వవలసిందిగా రెండేళ్ళక్రితం ప్రభుత్వాన్ని తానుకోరినవిషయం మళ్లీ ఆనాడు (రెండేళ్ళ తర్వాత) జ్ఞాపకంచేశారు. ఈ రెండేళ్లనించీ ఆయన ఆనివేదిక కోసం ఎదురు చూస్తు న్నారన్న మాట! అలహాబాద్ యూనివర్సిటీమూసివేతలో బాధ్యత తమకేమీ లేదని విద్యామంత్రి వెల్లడిస్తూ తనకు అధికారంగల వివిధ విషయాలు వివరంగా పేర్కొన్నారు.

1. ప్రీ-ప్రైమరీ—ప్రైమరీ—బేసిక్ విద్య—స్త్రీ విద్య—
2. అక్షరాస్యుల నిరుద్యోగ నివారణ ప్రణాళికలు.
3. అఖిలభారత ప్రాథమిక విద్యామండలి
4. బాలసాహిత్యం ఉత్పత్తి ప్రోత్సాహం.
5. సాంఘిక విద్యా-శిక్షణ.
6. జాతీయ మూల విద్యాకేంద్రం.
7. పట్టణ ప్రాంతాలలో సాంఘిక విద్యకై సాయం పాఠశాలలు (కార్మిక సంస్థలు)
8. వయోజన విద్య.
9. అఖిల భారత వయోజన విద్యాసమితి.
10. జనతా కళాశాలల అధ్యాపకులశిక్షణ కేంద్రం.
11. చలన చిత్రాల ద్వారా విద్యాబోధన అభివృద్ధి.
12. చలనచిత్రాలద్వారా విద్యాబోధనకు జాతీయ సమితి.
13. చలనచిత్ర విద్యాబోధనకు జాతీయ కార్యవర్గం.
14. సమావేశాలు, విషయనిర్ణయసభలు.
15. మొబైల్ సినిమా కేంద్రాలు.
16. కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి సాంఘిక సంక్షేమ సలహామండలి.
17. శిశు, మహిళా సంక్షేమ విషయాలు కూడా చూచే సాంఘిక సంక్షేమ మండలి.
18. యూనివర్సిటీలు, కాలేజీలు స్కూళ్ళు వీటిలో వర్క్ ప్రాజెక్టులు.
19. కార్మిక, సాంఘిక సేవా శిబిరాలు



గడచిన నెల 18 వ తేదీన భారత దేశంలో పర్యటనార్థంవచ్చిన స్వీడిష్ ప్రధానమంత్రి ఎర్లాండర్, ఆయన పత్ని, వారికి పాలం విమానాశ్రయంలో స్వాగతమిచ్చిన ప్రధాని నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధీ.

★ న్యూఢిల్లీ లేఖ ★

20 ఆటలు, వ్యాయామ శిక్షణ.
21 వ్యాయామం, క్రీడలు—వీటికి సంబంధించిన కేంద్ర సలహా మండలి.
22 ఆరోగ్య పోషణ.
23 యోగ పరిశోధనా సంస్థలు.
24 యువజన బోధనా శిబిరాలు, నాటక కేంద్రాలు.
25 యువజనుల విహార యాత్రలు—కొండ ఎక్కటం.
26 యువజనుల హాస్టల్స్.
27 యువజన ఉత్సవాలు.
28 యూనివర్సిటీలలో కార్యక్రమాలు.
29 జాతీయ యువజన కేంద్రం.
30 ఇతర కేంద్రాలు, క్లబ్బులు.
31 యువజన సంక్షేమ బోర్డు, కమిటీలు.
32 జాతీయ క్రమశిక్షణా ప్రణాళిక.
33 బాలభవన్.
34 పిల్లల మ్యూజియం.
35 కేంద్ర విద్యా సంస్థ.
36 బోధనా భాషా (ఇంగ్లీషు విద్య) సలహా సంఘం.
37 ఉపాధ్యాయులకు జాతీయ బహుమతులు ఇచ్చే ప్రణాళిక.
38 రాష్ట్రాలలో వృత్తి విద్య.
39 రాష్ట్ర మాధ్యమిక విద్యాభివృద్ధి పథకాలు.
40 మాధ్యమిక పాఠశాలల ఉపాధ్యాయుల వేతనాల అభివృద్ధి.
41 యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌తో సహా యూనివర్సిటీ విద్యా వ్యవహారాలు.
42 యూనివర్సిటీలకు ఋణాలు.
43 ప్రణాళికలలో చేర్చిన స్త్రీ విద్యాభివృద్ధి కార్యకలాపాలు.
44 యూనివర్సిటీలలో ప్రవేశ పెట్టబడిన మూడేళ్ళ డిగ్రీ కోర్సు.
45 యూనివర్సిటీ ప్లానింగ్ ఫోరమ్స్.
46 యూనివర్సిటీలు కాక ఇతర ఉన్నత విద్యా సంస్థలకు గ్రాంటులు.
47 గృహ విజ్ఞానం—పరిశోధన (T.C.M)
48 విద్యార్థుల క్రమశిక్షణా రాహిత్యం.
49 గ్రామీణ విద్యా సంస్థలకు గ్రాంటు ఇవ్వటంగురించి.

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖకు ప్రాథమిక విద్య పట్ల బాధ్యతలేదని ఇంతవరకు విద్యామంత్రి ఖండించలేదు. 1921 లో రాష్ట్రాలకు బదిలీ చేయబడిన శాఖలకు ఆయన డబ్బు ఉదారంగా ఇచ్చుచున్నారు. అయినా తానా బాధ్యతలు ఒప్పుకోరు ఈ విద్యామంత్రి.

ఒకప్పుడు పార్లమెంటులో ప్రసంగిస్తూ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ కాశ్మీరీలంతా భారతీయులని, కాని భారతీయులంతా కాశ్మీరీలు కారని చెప్పారు. భారతీయులనబడే వారిలో కొందరు మాత్రమే కాశ్మీరీలు. ఒక్క కాశ్మీర్ విషయంలోనే కాదు ఏ రాష్ట్రం విషయంలోనైనా యిదే నిజం వర్తిస్తుంది. గుజరాతీలంతా భారతీయులే కాని భారతీయులలో కొందరే గుజరాతీలు. అయితే ప్రధానమంత్రి అన్న మాటల అర్థ సందర్భాలు వేరు. కాశ్మీరీ అయిన ప్రతివ్యక్తి భారతీయుడు అనుభవించే అన్ని హక్కులూ ఇండియాలో అనుభవించవచ్చు—ఆస్తి హక్కు, ఉద్యోగపు హక్కుతో సహా. అయితే కాశ్మీర్‌లో పుట్టి, పెరిగితేతప్ప కాశ్మీర్‌లో ఈ హక్కులు ఇతర భారతీయులకుగావు. కాశ్మీర్ వాడు కానివాడు కాశ్మీర్‌లో ఆస్తి, ఉద్యోగాల హక్కులు పొందలేడు.

పార్లమెంటులో కాశ్మీరీ సభ్యులు నియుక్తులైన పరిస్థితులు, ముఖ్యంగా గ్రహించినవారు కాబట్టి భారత్ యొక్క విధానాలలోను, రాజకీయాలలోను గట్టిగా (అతిగా) చేయి పెట్టలేరు. శ్రీ ఎ. ఎం. తారిక్ ఆ మాట ఒప్పుకోరు. ఆయన అన్నిటిలోను కల్పించుకుంటారట! ఈసారి ఢిల్లీ విషయంతో సహా, భారత్ వ్యవహారాలన్నిటి మీద ప్రశ్నలు అడిగారు. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలలో విశేష ఆసక్తిని ఆయన ప్రదర్శిస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం శ్రీ ఫిరోజ్ గాంధీని ఆయన గట్టిగా అనేక విషయాలలో బలపరిచారు. ★

గృహమే స్వర్గసీమ

ఎన్. రాజ్యలక్ష్మి

"మళ్లా ఎక్కడకు రాధా, బయలు దేరావ్?"

"బయటకు" ముక్తసరిగా అంది రాధ,

"బయటకు అన్న సంగతి నాకూ తెలుసు. ఆ 'బయట' అనే మాటకు ఏదో ఒక పేరుంటుందిగా. ఆ పేరేమిటనే నేను అడిగేది?"

"అసలు నీ ఉద్దేశ్యం ఏమిటి మాలతీ! నేను సరదాగా, సంతోషంగా ఉండటం నీకిష్టంలేదా చెప్పు? పోనీ షికార్లూ సినిమాలు మానేసి, నీలాగా ఓ భగవద్గీత పుచ్చుకొంటాను. అలాగయినా నీ మనస్సు సంతోషిస్తుందేమో," అంది రాధ తీక్షణంగా.

"భగవద్గీతగురించి పూర్తిగా తెలిసిన దానవయితే అలా మాట్లాడవ్ రాధా! ఏ గ్రంధాన్నయితే అజ్ఞానంతో ఇప్పుడు వెక్కిరిస్తున్నావో అదే ఒకనాడు నీ జీవిత గమనాన్నే మార్చి, దానికి విలువంటూ ఒకటి ప్రసాదిస్తుంది," అంది మాలతి.

"ఇప్పుడు నువ్వు ఆ పవిత్రగ్రంథాన్ని గురించి చెప్పి, నన్ను ఆ సత్పథానికి మళ్ళించాల్సినంత అవసరం లేదు. ఆ విజ్ఞానమూ, ముక్తీ ఏమిటో నువ్వే సంపాదించు. నాకు నీలాంటి ముసలమ్మలంటె తగని అసహ్యం. ఇలాంటి వాళ్లు ఇంకా కొంతమంది ఉండబట్టే స్త్రీలంతా వంటింటి కుందేళ్ల లాగ గడుపుతున్నారు. వాళ్లు అలా బానిసల లాగ జీవించడానికి కారణం ముఖ్యంగా స్త్రీలే! సరే!... నేను వెడుతున్నా" రాధ స్లిప్పర్స్ వేసుకొని టక- టకా వెళ్ళిపోయింది. వెడుతున్న రాధని చూసి మాలతి ఒక్కసారి నిట్టూర్చింది.

మాలతి, రాధ అక్కచెల్లెళ్ళు. తండ్రి పోయిన తరవాత తల్లి అంతపెద్ద ఆస్తిని జాగ్రత్తచేసి, పిల్లల చదువుకోసం మద్రాసు చేరింది. మాలతి అదోక తరహా మనిషి. బి. ఎ. ఫస్టియర్ వరకు చదివి 'ఆడపిల్లలకు చదువెందుకులే! ఇంటిని చక్కబెట్టుకోడానికి ఈ చదువు చాలు'-అని కాలేజీ జీవితానికి స్వస్తి చెప్పింది. ఇంటిపనులలో తల్లికి సహాయంచేస్తూ తీరిక వేళల్లో భగవద్గీత, రామాయణం లాటి గ్రంధాలు చదువుతూ ప్రొద్దుపుచ్చుతోంది. ఇంటిముందు చక్కగా చిన్నతోట వేసింది. స్వయంగా వాటికి గొప్పులు త్రవ్వుతూ నీళ్లుపోస్తూ వాకిలిఅంతా పూలమొక్కలతో కలకల లాడేటు చేసింది. ఇంటికి వచ్చే అతిథులను బంతి, చేమంతి, కాశ్మీర్, గులాబీలు తలలు ఊపుతూ సాదరంగా లోనికి రమ్మని ఆహ్వానిస్తాయి. "స్వయంగా వేసిన తోటలో కూర్చుని మెల్లిగా పాటపాడుకొంటే మనసు ఎంత



గృహమే స్వర్గసీమ

ఖంతోషంగా ఉంటుంది!" అంటుంది మాలతి.

మాలతి చాలా సాదాగా ఉంటుంది. తెలచీర, పెద్ద కుంకుమబొట్టు, చేతులనిండా గాజులతో ఉన్న మాలతిని చూస్తే, ఏ వ్యక్తీ ఆమె చదువుకున్నది అని అనుకోరు. రాధ మాలతికి పూర్తిగా వ్యతిరేకం. వేషంలో, మాటల్లో ఎంతో తేడా ఉంది. పెదవులకు లిప్‌స్టిక్, హైహీల్సు, హ్యాండ్ బ్యాగ్ వస్త్రాలతో రాధ సినీతారలా వెలిగిపోతుంది. ఆమె ప్రక్క ఏ ఆడంబరమూ లేకుండా నిర్లిప్తంగా ప్రకాశిస్తుంది మాలతి.

రాధ కళ్ళల్లో ఏదో ఆకర్షణ!

మాలతి కనులలో అందని అగాధాలు!

రాధ జాలి హృదయ!...

మాలతి నిండుకుండ...

రాధ స్త్రీ స్వాతంత్ర్యాభిలాషి!...

మాలతి భర్త అడుగుల్లో నడవాలనుకొనే వనిత!...

రాధ కష్టాలు సహించలేదు...

మాలతి అతీతురాలు!

వాళ్ళిద్దరికీ ఒక్క గుణం కలవదు. వాళ్ళ అభిప్రాయాలు కూడా ఒకటి కాదు.

"ఆడదానికి గృహమే స్వర్గసీమ!" అంటుంది మాలతి.

"బయట మాటకు స్త్రీకి ఎందుకు స్థానం లేదు?" అని వాదనకు దిగుతుంది రాధ. మాలతి కూడా ఊరుకోదు.

"ఎంత చదువుకున్నా ఇంట్లో ఉండి గృహబాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తేనే గౌరవం. ఏదో ప్రపంచాన్ని ఉద్ధరించాలి అనే కాంక్షతో బయటకు ఎప్పుడయితే అడుగు పెట్టిందో, అప్పుడే 'గౌరవం' అనే పదానికి అర్థం లేకుండా పోతుంది" అంటుంది.

"అయితే బి. ఏ. లు ఎమ్. ఏ. లు చదవడం ఎందుకనో అదికూడా కొంచెం చెప్పు వింటాం!"


"కేవలం స్త్రీలు చదవడం ఉద్యోగం కోసమే అనే గనక అనుకుంటే అది పొరపాటే అవుతుంది రాధా! అది విజ్ఞానార్జనకోసమే అని అనుకున్నట్లయితే ఆమె ఎమ్. ఏ. చదివినా తన బాధ్యత సక్రమంగా నిర్వహించ గలుగుతుంది!" అంది శాంతంగా మాలతి.

"అయితే అసలు ఆడవాళ్ళకు చదువు ఎందుకనా నీ ఉద్దేశ్యం! నీ అభిప్రాయ మేమిటో సూటిగా చెప్పు?"

"నేను చదువవద్దనడం లేదమ్మా. చదువుకోవచ్చు. ఎంతవరకు ఆసక్తి ఉంటే అంతవరకు చదువుకోవచ్చు. ఉద్యోగాలకు ఆశపడి బయటకు అడుగుపెడితే ఆమెకు మర్యాద ఉండదని అంటున్నాను."

"అయితే ఆడది ఉద్యోగం చేసినందువల్ల వచ్చే నష్టాలు ఏమిటో కూడా కొంచెం చెప్పు! విని ఆనందిస్తా!" రాధ మాటల్లో వ్యంగ్యం ధ్వనించింది.

"అసలు చదువుకున్న స్త్రీ భర్తకు ఆసరాగా సహాయపడాలని గాని, మొగవాళ్ళతో సమానంగా మెలగాలని గాని, చదివిన చదువును వినియోగించుకోవాలని గాని ఉద్యోగాన్వేషణకు బయలు దేరుతుంది. మొగవాళ్ళకన్నా ఇప్పుడు ఆడవాళ్ళకు త్వరగా లభిస్తున్నాయ్. జాయిన్ అయిన దగ్గరనుంచి ఆమెకు అనేక బాధలు. ఆఫీసరు మంచివాడుకావచ్చు. కాకపోవచ్చు. అసలు మొగవాళ్ళు ఆడవాళ్ళు ఎక్కడున్నా కనబడితే ఎక్కడి వక్కడ వదిలేసి ఆమెకేసి



చిత్రం: ఆర్. వి. ఆనందరావు, మద్రాసు.

కళ్ళప్పగించి చూస్తారు. ఆమె అందమైనది అయినా కాకపోయినా ఆమె యౌవనవతి అయితే చాలు. అటువంటి పరిస్థితులలో పక్కన ఒక అందమైన అమ్మాయి పనిచేస్తుందంటే వాళ్ళ పరిస్థితి ఎట్లా ఉంటుంది? వాళ్ళ సంగతి ఎలా ఉన్నా ఆ అమ్మాయి కెంత బాధగా ఉంటుంది. ఒక్కొక్కసారి ఆమె చలించి శీలాన్ని కాపాడుకోలేక పోవచ్చు, అసలు మన స్త్రీలంతా అబలలు రాధా! ఎంత చదువుకున్నా, ఎంత పెద్ద ఉద్యోగం చేసినా మగవాళ్ళను ఎదిరించలేము. స్త్రీకి మగవాడి సహాయం ఎంతైనా అవసరం. అతని సహాయం లేనిదే ఆమె ఒక్క అడుగన్నా ముందుకు వెయ్యలేదు."

"ఎందుకు వెయ్యలేదో నేను చూస్తా! ఊరుకున్నంత సేపే గాని ఆడది కార్యరంగంలోకి దూకిందంటే కాళిలా గర్జిస్తుంది. ఆమెకు అడ్డంటూ ఉండదు. చేయలేనిదంటూ లేదు, అది నేను నిరూపిస్తా! ఆడది అబలకాదు! అని తెలియజెబుతాను" అంది రాధ ఆవేశంగా.

"ఎట్లా నిరూపించగలవ్?" అంది నవ్వుతూ మాలతి.

"నేను వివాహం చేసుకోను. పై చదువులు చదివి మంచి ఉద్యోగం చేస్తా! ఈ మొగాళ్ళందరినీ నా చుట్టూ కుక్కలలాగ తిప్పుతాను. మంచిపేరు ప్రఖ్యాతులు గడిస్తా!

"పేరు! ప్రఖ్యాతి... అసలు దానికి సరిన మాట ఇంకొక్కటి చెప్పు రాధా! పెళ్ళి అనేది లేకుండా నువ్వు నీ జీవితాన్ని గడపగలనని అనుకుంటున్నావా? పెళ్ళి లేకుండా కేవలం ఉద్యోగం చెయ్యగానే స్త్రీ జన్మ సార్థకం కాదు. ఆశీర్వని చూడు! బి. ఏ. ప్యాసయింది. మంచి ఉద్యోగమే చేస్తుంది. అయినా ఆమెకు ఎలాంటి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయో చూడరాదూ! వాటినేనా నువ్వు గడిస్తానన్నది?" అన్నది మాలతి హేళనగా.

"ఎవరికో ఏదో చెడ్డపేరు ఉన్నదని ఉద్యోగం చేసినంత మాత్రాన అందరూ చెడిపోతారని నేను అధైర్యపడను." అంది రాధ.

"లేదు... లేదు అలా అనకు. వివాహం అన్నది చేసుకున్నాక తప్పక ఆ స్వాతంత్ర్యము నశిస్తాయి. అతని అధికారంలో గడిపేటప్పుడు ఆమె విచ్చలవిడిగా తిరగడానికి అవకాశం లేదు. గృహనిర్వహణలో మునిగి తేలుతుంది. లోగడ ఏమున్నా ఆమె హృదయంలో అపవిత్రబీజాలు ఉన్నా, అవి మొలకలెత్తి వేళ్ళు పాకకుండానే ఆ ప్రవాహంలో పడికొట్టుకుపోతాయి. భర్తని

(53-వ పేజీ చూడండి)



కొబ్బరి తోట

...శేషు...

అధికార్ల ఉత్తరువు ప్రకారం, గ్రామ నౌకరు ఊరంతా టముకు వేశాడు.

అప్పయ్యగారు మునసబుగారి దగ్గరకొచ్చి "ఏం! మునసబూ, ఈ ఏడు వరదలు ముమ్మరంగా వస్తయ్యని టముకు వేయించావ్. నిజంగా వస్తయ్యా, డిపార్టుమెంటోళ్ళ మాటవరసకేనా?" అన్నాడు.

"పెద్దలు కూడా అలా చెపుతా వుంటండి. ఆ పై కొండల్లో ఎక్కువగా వర్షాలు పడ్డయ్యట. ఆ నీరంతా మన నదికి దిగులుద్దండి. చూశారుగా, క్రిందటేడు వరదకి గట్టు గళ్ళుపడడం, పడవలు మునిగిపోడం, జననష్టం, పంట నష్టం, అందుచేత గవర్నమెంటోళ్ళు ముందుగా జాగ్రత్తపడమని ఆఫీసర్లుగార్కి చెప్పారట. లంకలోళ్ళందరికి జాగ్రత్తగా ఉండమని హెచ్చరించెళ్ళారు డిపార్టుమెంటోళ్ళు" అన్నాడు మునసబుగారు.

"ఏం వరదలో ఏమో, మా కొబ్బరితోట క్రిందటేడే కాపటాల్సింది. ఉప్పెనకి కాపట్టలేదు. ఈ యేడు బాగుందనుకున్నా. తోటంతా ముచ్చటగా కాపట్టింది. పట్టింది గదా అనుకుంటే దొంగనాయాళ్ళు పుచ్చికి పుచ్చికే తెంపేస్తున్నారు. మిగిల్నయ్యుంటే ఈ వరదలకి, దొంగతనం చెయ్యడం చాతకానోడికి కూడా మనసౌతది."

"మీ లంకలో సత్యదేవులే కదండి కాపలాకి వాడుండగానే దొంగతనం జరుగుతోందా?"

"నిజమేనయ్యా, వాడు ఒక్కడూ నలుగురికి సమాధానం చెప్పగలిగినోడే. అయిదు ముందొస్తే ఏం చేస్తాడు."

"కొంపతీసి వీడు కూడా దొంగల్లో చేరాడేమో! ఎవరు చూడొచ్చారు."

"మునసబుబుద్ధి పోనిచ్చుకున్నావు కాదయ్యా మీతాని. సత్యదేవుడంటే చాలా నమ్మకమైనోడు. పదిళ్ళనించి నిక్కచ్చిగా నమ్మకంగా వున్నాడు. అది నీకు తెలిసిందేగా. అంత తోటలో ఏమూల ఏం జరిగిందో ఏం తెలుస్తది!

'ఏమో. అంత పెద్ద తోటలుండడం కూడా నష్టమేనండి.'

'పిచ్చోడా. తుఫానులు సముద్రాలకి రాకపోతే మురికిగుంటల కొస్తాయా! లాభమైనా నష్టమయినా ఆ స్థితికేకదయ్యా. లేకపోతే దొంగలికి పనేముంటుంది. ఎత్తుకుపోయాళ్ళోయని రోజెళ్తే నా జవడుంటాడు!' అన్నాడు అప్పయ్యగారు నవ్వుతూ.

'సరేండి కాని, ఆ సత్యదేవుడిని, మకాం, వరదలు తగ్గేవరకు ఏటిగట్టువక్క పెట్టించండి. అన్నట్టు మరచాను ఇనస్పెక్టరుగారింట్లో బారసాలటండి. పెద్దరైతులు కదాని మీతో చెప్పమన్నారు.' అన్నాడు మునసబు.

"ఇంకచేం బావుంది... ఈ ఉద్యోగస్థులతో చచ్చిపోతున్నామయ్యా. ఎన్ని పార్లు, ఎంతమందికి—...ప్రతీమేటూ. మాద్దుండాలి మెటికనా! ఆయన భారసాల పరిస్థితులు తెమ్పుకోకపోతే సేం. ప్రతీయేడూ బారసాలేనా' అని విసుక్కున్నాడు అప్పయ్యగారు. అంతలో అలా వెళ్తున్న సాతేరుని చూచి—


ఎక్కడికిరా పోతూ వెళ్తున్నదీ. వరద ఎక్కడిదాకా పొడిచిందీ చూసి, మా లంక కెళ్ళి సాదేవుణ్ణి ఇంటికి రమ్మన్నానని చెప్పు ఓయి...మరచిపోకేం' అని పురమాయించాడు. వాడినటు పంపి, 'ఎల్లొస్తా మునసబూ' అంటు లేచాడు.

'ఇనస్పెక్టరుగారి మాట మర్చిపోకండి— లేకపోతే.....'

'అల్లాగేలేవయ్యా, ఏం తప్పుద్ది గనక'

* * *

అప్పయ్యగారు భోజనానంతరం, చు



పోటీలో బహుమతి(రూ12) పొందిన కార్టూన్



చిత్రం: డి. మాధవకిశోర్, బందరు.

★ కొబ్బరితోట ★

పుట్టించి సహదేవుడికోసం చూస్తూ కూర్చున్నారు.

సహదేవుడు రాగానే 'ఏరా!' అని పలుకరించారు.

'ఏదో, కాదండి మనతోట్లో గోదారి గట్టున ఉన్న చెట్ల కాయలు ఎవరో దింపేశారని చెప్పిందండి మీ పాలేరు. చూసొచ్చానండి' అన్నాడు.

ఏడవలేకపోయావు ఎన్నిసార్లు చూడ్డం — దొంగలెవరో తెలుస్తుందా? తెలిసిన వెంటనే మక్కెలిరగొట్టెయ్య — అయినా నేనేం చేసుకుంటాను." అన్నాడు అప్పయ్యగారు.

'తెలిస్తే ఊరుకుంటానా బాబయ్యా. వాడి చిక్కటం లేదండి కొబ్బరికాయ దింపిన సమాచారం లేదండి.'

'మళ్ళీ వరిగ్గా చూసుకున్నా, వాళ్ళ అంతు తేల్చాలి. ఆ సుబ్బిశెట్టి కొబ్బరితోట్లు లేవు. అయినా చెప్పలేడు గాని, [illegible] కొంటుంటే ఎవరూ [illegible]. ముందర నీ మకాం ఏటిగట్టవతల తోటలో చెప్పు. వరద గట్టిగా వచ్చేటట్టుంది — ఆ చిన్నదితో [illegible] అక్కడ [illegible] స్థలాలలోకి తోలించు. గుడ్డిప్పిల్లని యింటికి తోలెయ్యి' అన్నాడు.

'చిత్తం'. అని సహదేవుడు తన కొంప చేరుకున్నాడు. తన కూతురు లక్ష్మిని పెద్దాడి 'మాయమ్మేదే' అన్నాడు. 'తోట్లో యిటికాం మునిగిపోతుందిట. నాన్నని కల్లిందా' అంది లక్ష్మి. భార్య సత్తెమ్మ తిరిగి వచ్చేలోపున, కుండా మండా సర్ది, దూడల్ని, గుడ్డిప్పిల్లని, యజమాని చెప్పినట్లు వాటి వాటి స్థలాలకు తోలించాడు సహదేవుడు. తన కుటుంబాన్ని తీసుకుని ఏటిగట్టువతలకు మకాం మార్చాడు.

వరద ముమ్మరంగా, ఉధృతంగా వచ్చింది. ఏ క్షణాన ఎక్కడ గట్టుకు గండిపడుతుందో అని ప్రజలంతా భయంతో ఉన్నారు. అప్పయ్యగారు తనసిబ్బందితో వచ్చి, యిసుక బస్తాలు సిద్ధంగా తెప్పించి, గండి ఎక్కడ పడుతుందా అని ఆలోచిస్తున్నారు.

లంకలో కొబ్బరిచెట్లవంగినవాకిలను ఒరుసుకుంటూ పరుగెత్తుతోంది నీరు. చెట్లవన్నింటినీ ముంచెయ్యాలనే ఆవేశంతో కాబోసు పైకి క్రిందకు ఎగురుతూ తరకలు వేస్తోంది నీరు. చెట్లు ఎంతసేపు వాలకుండా మంచో గలతో అని పట్టుదలతో, ప్రతి చెట్టుచుట్టు తిరుగుతోంది నీరు. ఇంతగా పరుగెట్టుతున్నా గుడు కాబోలుఆయాసపడుతున్నట్టుదప్పుడు చేస్తున్నది నీరు. నీటిలో కొట్టుకువచ్చిన కర్ర కంప తెచ్చుకుందుకు కొందరు అంత వడిగల నీటిలో చిన్న చిన్న పడవలమీద బయలుదేరారు.

ఇంతలో గట్టుమీద ఒకచోట జనంపోగడి దేనినో చేతులతో చూపించుకుంటూ కంగారుపడుతున్నారు. కొందరు, అది చూచి భయపడి గగ్గోలు పెడుతున్నారు. ఈచిత్రం చూడ్డానికి అప్పయ్యగారువచ్చి 'ఏమిట్రా వాడు' అన్నారు. ఒకవ్యక్తి 'మనిషేనయ్యా నీటిలో పడి లేదండి. ఎక్కడిదో మందిజాతైనదండి. ప్రాణాలు కాచుకొందుకు ఆ కొబ్బరి చెట్టెక్కిందండి. మా మంచి తెల్ల తాచండి. రెండు బారలుంటదండి' అన్నాడు.

'వదలకండి. చంపెయ్యండి. ఏలాగో అలా, అని అప్పయ్యగారు అక్కడ నుండి బయటకు తప్పుకున్నారు కంగారుగా.

ఇదే సమయమనుకున్నారు కొందరు. వారు పడవలమీద బయలుదేరారు లంకల్లోకి. పడవ, గట్టు వదలి కొంచందూరం వెళ్ళేటప్పటికి గట్టుమీద జనానికి కనుమరుగైపోయింది చెట్లు ఉండడంచేత.

తరవాత వారు చేతికి అందినంత వరకు ముదురు కొబ్బరికాయలు కోసి పడవలో వేసుకుని, ఏదదాటి అవతల ఊరికివెళ్ళి, కాయలు సొమ్ము చేసుకుని, తిరిగి వచ్చే సమయంలో నదిలో కొట్టుకువచ్చే కర్రలు చేతికి అందినవన్నీ పడవలో వేసుకుని, పెద్ద మనుషుల్లా యిళ్ళు చేరుకున్నారు.

వరద తగ్గుపట్టింది. తగ్గింది. లంకల్లో కాంపలున్నవాళ్ళందరు మెల్లిగా తిరిగి వారి వారి మకాములకు చేరుకున్నారు. అప్పయ్యగారూ, సహదేవుడిని వెంటబెట్టుకుని తోటంతా తిరిగి చూచారు. కాయలు పోయిన చెట్లు చూసి నీరుగారిపోయారు. సహదేవుని నానా చివాట్లు పెట్టారు! "చూశావా, తోటలో కాయలు ఈయేడు బాగా కాశాయనుకుంటే, కాయలన్నీ తెంపుకు పోయారు. నువ్వుండీ లేనివాడితో సమానమయ్యావు. నీకు కాపుదల చేతకాకపోతే చెప్పు, నలుగురు మనుషుల్ని పాయిం పంపుతా. ఈసారి మళ్లీ తోట [illegible] రయిందా..."అని వెళ్ళిపోయారు.

సహదేవుడికి సహజమయిన కోపం వచ్చింది...ఉక్రోషంతో బయలుదేరాడు ఆమాకికోసం తిన్నగా సుబ్బిశెట్టి కొట్టు మీదకి వచ్చాడు. కొత్తగా కొన్న కాయలన్నీ తిరగేసి చూశాడు. వాళ్ళ తోటలో కాయల్ని పోలిన కాయలు ఏమీ అక్కడ దొరకలేదు. అయినా అనుమానం తీరలేదు, బాగా లాభాలు గడించండి శెట్టిగారు' అని కసిగా దీవించి వెళ్లిపోయాడు.

రేవు దాటాడు. అవతల తోటలోకి వెళ్ళాడు. అక్కడ దొంగకాయలు కోసే చిన్న గిన్న కొల్లన్నీ తిరిగాడు. తిన్నగాతిన్నగా ఒక చిన్న కొట్టుమీద పాత్స్యం కనబడింది. అక్కడ ఓ ఆడమనిషి కూర్చునిఉంది, సహదేవుడు కొబ్బరికాయల్ని చేత్తో పట్టుకుని కోపంగా 'ఎవరమ్మాయి నీవు' అని అడిగాడు. ఆ మనిషి, వ్యరూపాన్ని చూచిన ఆ ఆపబిడ్డ భయపడి వెంటనే, 'నాగన్న' అనేసింది. ఆ పేరు విన్న సహదేవుడు చరచరా, ఆ దాపు చేస్తున్న గూడెంలో నాగన్న యింటికి వెళ్ళాడు. 'రా, మా తోటలో కాయలు నీవు అమ్మడానికి ఎలా వచ్చాయి: ఇలా ఎన్నాళ్ళనుండి చేస్తున్నావు' అన్నాడు కోపంగా.

నాగన్న తిక్కగా, 'నీతో నేంటి, నీకాయేంటి—నీ కాయలు నా కెందుకు కావాలి—నా కావాలంటే యింకా తోటలేవా. నీ కాయలు నా కెందుకు కావాలి అది చెప్పడవూ, నువ్వు నా దగ్గిరకు రావటం. సిగ్గులేక ఈ గూడెంలో ఎందుకొచ్చావు?' అన్నాడు నాగన్న.

* * *

సహదేవుడు, తన భార్య సత్తెమ్మతో, తోటలో దొంగతనం చేస్తున్నది నాగన్నే నని చెప్పాడు. సత్తెమ్మ నివ్వెరపోయింది. 'ఆడితో నీకు తగాదా వద్దు' స అర్ధాంగిగా సలహా చెప్పింది. అయ్యగార్కి చెప్పి ఈ తోట కాపు వదిలేద్దామన్నది.

'నాగన్నకు బెదిరి పారిపోమంటావా' అన్నాడు సహదేవుడు. నాటినించి చాలా జాగ్రత్తగా ఉంటున్నాడు తోటలో. రాత్రిళ్ళు గస్తీ, పగలు నిద్ర. ఈ సంగతి కనిపెట్టిన నాగన్న పట్టపగలే తోటలో దొంగతనం జరిపాడు. అచ్చయ్యగారువచ్చి చెట్లకాయలు మళ్ళీ మాయమయ్యాయనే సరికి సహదేవుడు ఆ వైనం కానకలేక పోయాడు. సహదేవుడికి పట్టరానికోపం వచ్చింది. యజమానిమీద కాదు. నాగన్న మీద యజమానిని సాగనంపాడు, వెంటనే రేవు దాటాడు. నాగన్న యింటికి వెళ్లాడు.

'నాగన్నా' అని పెద్దకేక పెట్టాడు. అమాయకుడిలా నాగన్న వచ్చాడు.

'నువ్వు చెప్పినమాట వినవట్రా. మళ్ళీ తోటలో కాలెలా పెట్టావు' అని చెయ్యి పైకెత్తేలోపున పదిమందివచ్చి సహదేవుణ్ణి పట్టుకున్నారు.

నాగన్న నవ్వుతూ 'ఎలా వచ్చావని నన్నడగటమేటోసి. పిల్లి వసిగి గంట కడతావా. నువ్వు కళ్ళు తెరచుకుని నిదరోతంటే నే కాయలు తెచ్చుకున్నా అంతే' అన్నాడు.

'అంటే నువ్వు పెద్ద ఆలోచనలోనే ఉన్నావన్నమాట. ఈసారి మళ్లీ తోటలోకి వచ్చావా'- అంటూ, పులిలా పది మందిని విదిలించుకుని నాగన్నని-పిల్లి నోటితో ఎలుక పిల్లని కుంజినట్లు-కుంజి పారేశాడు; సహదేవుడు. ఏం చేయబోతాడో అన్న భయంతో పదిమంది వెర్రి వాళ్ళైపోయి పిచ్చబలంతో సహదేవుని రెక్కలు విరిచి పట్టుకున్నారు.

నాగన్న శరీరాన్ని కూడ తీసుకుని, ఏకీలుకాకీలు జాగ్రత్తగానే ఉన్నాయని రూఢ చేసుకుని, తనవాళ్ళు పది మంది ఉన్నారనే ధీమాతో ముందుకొచ్చి 'పోరా ఎదవా నువ్వు చేసేదేటి నీకు తోటకాపలా యేటి. పెద్దయోధుడిలా మా గూడెం వచ్చావు. అల్లాగే పోయి మీకామందు దూడల్ని కాచుకో. పో' అని చాచి లెంపకాయకొట్టాడు.

పులిలాంటి సహదేవుడు ఆ పరిస్థితిలో ఏమీ చేయలేక దెబ్బ తిన్న పులిలా యింటికి చేరుకున్నాడు. మరునాడు ఊళ్ళోకెళ్ళి అచ్చయ్యగారికి ఈ విషయం చెప్పాలనుకున్నాడు. వెళ్ళాడు. యజమానిని చూచి ఏదో చెప్పాలనుకున్నాడు. ఎందుచేతనో చెప్పడానికి మనస్సు ఒప్పలేదు. అసలు విషయం మాని మిగతా విషయాలు మాట్లాడాడు. లంకలో యిటికామ ఎప్పుడు తీయిస్తారని అడిగాడు. అచ్చయ్య గారు 'చూద్దాం' అన్నారు. తోటపనివారితో ఏదో మాట్లాడి తన యింటికి చేరుకున్నాడు.

మర్నాడు ఉదయమే తన తోటలో, నలుగురితో ఉన్న నాగన్నను చూచి సహదేవుడు కస్సుమన్నాడు.

'నేను చెయ్యాల్సినపని నువ్వు చేస్తున్నావేటి' అన్నాడు నాగన్న. సహదేవుడు కోపంతో యింట్లోకి పరుగున వెళ్ళి గుద్దుకర్రతీయబోయాడు. సత్తెమ్మ అడ్డుపడింది. అడ్డు తొలగించుకుని ఒక్క దూకున బయట పడ్డాడు. 'మళ్ళీ తోటలో ఎందుకు కాలెట్టావురా' అంటూ దుడ్డుకర్రతో నాగన్నను ఒక్కటి మోదబోయాడు. నాగన్నతో ఉన్న నలుగురూ ఏకగ్రీవంగా ఒక్కుమ్మడిని కర్రలెత్తి సహదేవుడికర్రను ఢీకొట్టారు.

'అయ్యో దేముడోయి. చంపేస్తుండారోయి' అని సత్తెమ్మ ఎలుగెత్తి ఏడుపు లంకించుకుంది. పిల్ల లక్ష్మి ఆ గగ్గోలు చూచి కావురుమంది.

నాగన్న పొందాగా ముందుకొచ్చి 'ఇప్పుడు కొట్లాటకి రాలేదు. పిల్ల బెంగ చూచి తగ్గుతున్నా. కాని మరోమాట రేపు అమాసినాడు తోటకి కన్నం వేస్తా, కాపలా జాగర్తగా కాయిమరి' అన్నాడు.

నాగన్న తిరుగుముఖం పట్టాడు. చురుకుపాలున్న ఆసామి ఒకడు ఎదురై 'ఇప్పుడెందుకు వదిలేశావన్నా' అన్నాడు. 'నిజ్వో నీలాటోడో అయితే అప్పుడే మఠిగ్గొట్టేవోణ్ణి. కాని సహదేవుడు మామూలోడు కాడు. ఆడు నిజంగా కోపమొచ్చి కర్రపట్టాడంటే మనకి ఇంకో ఇంతమందికి తుక్కురేగ్గొడతాడు... సరే. దానికి ఉపాయం ఆలోచించాంగా!" అన్నాడు నాగన్న సాలోచనగా.

భార్యపోరగా సహదేవుడు తన జాగ్రత్త కోసం ఊళ్ళోకి వెళ్లాడు. అచ్చయ్యగారికి ఈ జరగబోయే దొంగతనంగూర్చి చెప్పాలనుకున్నాడు. కాని ఆయన్ని చూడగానే సహ

★ కొబ్బరితోట ★

దేవుడికి ఔయ్యిభయుళ్లీ బలంవచ్చింది. ఈచిన్న విషయం, యజమానికి చెప్పటం ఎందుకా అనుకున్నాడు. అయ్యగారి దగ్గిర సెలవు పుచ్చుకున్నాడు. అలాగే ఏదో ఆలోచించు కుంటూ, కర్రకి, చేత్తో మెరుగుపెడు తున్నాడు. తనకాళ్లు అనుకోకుండా ఊళ్ళో తోటలోకి వెళ్లాయి. ఎదురుగుండా ఆతోట కాపరి మారీచు వచ్చాడు.

సహదేవుడు అనుకోకుండా, ఆలోచించ కుండా "సాయంత్రం వస్తావంట్రా" అని అనే శాడు. ఎందుకని అడగలేదు అడగకుండా వస్తానన్నాడు మారీచు. ఉభయులూ కలిసి కొంచందూరంలో వున్న గూడెం వెళ్లారు.

ఓగుడిసె ముందు నిలచి "బలరాముడూ" అని పిలిచాడు. "ఏటన్నా సంగతీ" అంటు బలరాముడు బయటకొచ్చాడు. "నాకు తోడొస్తావంట్రా" అన్నాడు సహదేవుడు. 'ఎందుకు? ఎక్కడికి?' అన్న ప్రశ్నలు వచ్చాయి బలరాముడి నోటివెంట. 'లంకలో కొబ్బరితోట అల్లరవుతోందిరా. దొంగలు చెప్పి కన్నేసేత్తారంట. మా అయ్యగారికి ఈసంగతి తెల్దు. దొంగల్ని పట్టాలివత్తావా మరి' అన్నాడు సహదేవుడు. సరేనని కర్ర భుజంమీద వేసుకుని బయలుదేరాడు. ముగ్గురూ లంకలో సహదేవుని కొంపకి చేరు కున్నారు.

సత్తాలు వాళ్లకి యిష్టంవచ్చిన కూరవండి కుష్షుప్రారిగా భోజనం పెట్టింది. చీకటిపడు తోంది. ముగ్గురూ చుట్టలు అంటించారు. కర్రలు పుచ్చుకున్నారు.

తోటంతా కలియదిరిగారు. తోటంతా తిరిగేసరకు, చీకటి దట్టంగా కమ్ముకుంది. నిశ్శబ్దం అంతటా కమ్ముకుంది. నదిలో చేపలు ఎగిరిపడుతున్న చప్పుళ్లు నిశ్శబ్దంలో పడిబుళక్ బుళక్ మంటున్నాయి. క్రమంగా ఆ వేగంతో రొజపెడుతోంది. అది ఏదో ఆలకిస్తున్నట్లు ఒక్కొక్కసారి ఆగి మరీ రొజపెడుతోంది. నది ఒడ్డున పొదల్లో నక్కలు సత్తాలు గుండెలో భయాలలా భయంకరంగా అరు స్తున్నాయి.

అంతపెద్దతోటకి, ఈ ముగ్గురే మానవ సంచారం. మిణుగురుపురుగులు వాటికి చేత నయినంత సహాయం చేస్తున్నాయి. పైన చుక్కలవెలుగు కనిపిస్తున్నది. ఆ తోటలో తిరగటం అలవాటులేని, మారీచూ బలరా ముడూ తడబడి తప్పటడుగులు వేస్తున్నారు. ఆ సమయాన బలరాముడు ఒక ఆలో చన చెప్పాడు: 'ముగ్గురం ఒకచోట కూర్చుం దాం' అన్నాడు.

'ఏడిసినట్టుంది. పడుకుందామన్నావు కాదు. నే చెప్పేది వినండి. ముగ్గురం మూడుపక్కలకీ పోదాం. ఎవరికైనా అలికిడి తగిలిందా, ఓ కేకేద్దాం. ఆ కేకేసినోడి దగ్గ రకి మిగతావోళ్లు లగెత్తొచ్చు. సరేనా?' అన్నాడు మారీచు.

'నివ్వు నిశాచరుడివిరా' అని విసుక్కు న్నాడు బలరాముడు.

సరేనని ఒకరిని ఈతపొద చాటున, మరియొకరిని కంచిపొదచాటునా ఉంచి, సహదేవుడు యిటికాను కొల్లదగ్గిర పొంచి కూర్చున్నాడు.

ముగ్గురూ, ఝాముఝాముకి కోడికూతలు వింటున్నారు. మూడుఝాములు లెక్క పెట్టుకున్నారు. ఆ సమయాన దూరంగా ఎదో కదలిన అలికిడయింది. వెంటనే సహ దేవుడు ఓ పొలికేక పెట్టి ఆ అలికిడివచ్చిన దిశగా పరుగెత్తాడు. మారీచు, బలరాముడు ఒక్క ఉరకలో సహదేవుడిని చేరుకున్నా రు చూస్తే ఒకపంది పరుగెత్తింది. అంతా అనుమానమేరా అన్నాడు బలరాముడు. ఆ రోజున, అనుకున్నవాళ్లు ఇక రారనుకుని యింటికిపోయి పడుకుందామని బయలుదేర బోయాడు సహదేవుడు, ఇంతలో ఒక మూల దభీమని చప్పుడయింది. కొబ్బరికాయ చప్పుడన్నాడు మారీచు.

ఒక్కక్షణంలో ముగ్గురు ఆ కాయపడ్డ చెట్టుదగ్గిరకు చేరుకున్నారు. చెట్టుక్రింద రెండు కొబ్బరి గెలలున్నాయి. ఇంకో గెల తాడుకి వేలాడుతోంది. చెట్టు ఎక్కినవ్యక్తి దిగేదాకు ఓరుకున్నారు. ఆ చెట్టుమీద వ్యక్తి సగం చెట్టుదిగి క్రింద ఎవరో ఉన్నట్లు పసిగట్టి, అక్కడినుండి, కత్తి క్రిందకు విసి రాడు. ఆ కత్తి బలరాముడిమీద పడింది. భుజంకు మెడకు మధ్యస్తంగా ప్రయాణం సాగించినకత్తి, తలనోకప్రక్కకు భుజం మరోకప్రక్కకు వేలాడేయించింది. బల రాముడు 'అబ్బా' అని నేలవాలాడు. అది చూచిన సహదేవుడు మూడంగలలో చెట్టెక్కి, చెట్టుమీదనున్న వ్యక్తిని ఒక చేత్తో క్రిందకువిసిరాడు. ఆపడ్డవ్యక్తిమూర్ఛయి 'రంపెల్లో' యనిఅరిచాడు. అంచింగేతపుగా మారీచు తనకర్రకు పనిచెప్పి ఆ వ్యక్తిని మరి లేవకుండా చేశాడు. ఆ కేక

వినిన వాళ్ళు ఇంకొ పది మంది ఆ స్థలానికి వచ్చి పడ్డారు. వారందరు వారివారికి తోచిన ఆయుధాలు పట్టుకున్నారు. మారీచు తన బలమైన కర్రతో పది మందిని ఎదుర్కొన్నాడు. సహదేవుడు కంగారుగా చెట్టుదిగి తన కర్రను అందుకుందుకు ఒంగి తడుము తున్నాడు. వెనుకపాటే, అదురుపాటుగా సహదేవుని నడ్డిలో బలంగా ఒక బల్లెం గుచ్చుకుంది. ఊహుం! అనుకుంటు బాధను ఓర్చుకుని, అదే బల్లాన్ని తన నడ్డినుండితీసి, కారే నెత్తురును లెక్క చెయ్యక, దాంతో పోరు మొదలెట్టాడు మారీచుకి ఆసరాగా. వీరిరువురి ధాటికి ఆగలేక ఆ పది మంది ధైర్యంగా వెనక్కి నడవసాగారు. వారిని వెనక్కి తరమాలనే ఆవేశంతో అదురు పాటున బల్లెంతో పొడిచారనే రోషంతో, మారీచు, సహదేవులు వారిని తరిమి తరిమి కొట్టుతున్నారు. 'ఆ పారిపోతారేట్రా. ఇద్దరిని పదిమంది కొట్టలేరట్రా. వీరికి వయ్యాలు' అన్నాడు ఒకడు. ఆ మాటలు నాగన్నవని గుర్తించాడు సహదేవుడు. 'నువ్వు వచ్చావట్రా' అని ఆగాడు సహదేవుడు. ఆగిందె తడవుగా ఆ పదిమంది పుంజుకున్నారు. తిరిగి పోరాటంలో మారీచుకి, సహదేవుడికి చాలా గాయాలు తగిలాయి. సహదేవుడికి బల్లెంపోటుచె పడ్డ గాయం విపరీతంగా బాధపెడుతోంది. ఇరువురు బాగా అలసిపోయారు. మారీచు చేతిలోకర్ర ఎగురుతున్నా కొట్టగలిగినదె కాని, గాయపరచలేదు. ఎవరో మారీచు కాళ్ళమీద కత్తితో గట్టిగా కొట్టారు. ఆ దెబ్బకి మారీచు శరీరంనుండి కాళ్ళు వేరై పోయాయి. మారీచు నేల కూలాడు. మరి కొందరు, కసితీర పడిన మారీచు శరీరాన్ని తూట్లు తూట్లుగా పొడిచారు. మారీచు పడగానే సహదేవుడు ఒక్కడైనాడు. ఎదుట పదిమంది ఒక్కపెట్టున సహదేవుని మీద దూకారు. సహదేవుని బల్లెం కొందరి చేతులు తెగగొట్టింది. కొందరిని నిలువునా చీల్చింది. కాని ప్రయోజనం లేకపోయింది. నాగన్న ఈటెతో సహదేవుని పొడిచాడు. ఈటె పైకిలాగాడు. ఆ ఈటె సహదేవుని ప్రేవులు బయటకు తీసుకు వచ్చింది.

'ఆరి చివరికి కసితీర్చుకున్నావట్రా' అని సహదేవుడు నేలకు ఒరగబోతు, తన బల్లాన్ని ఆసరాగా, గట్టిగా పట్టుకున్నాడు. తన కసి తీరిందనే ఆవేశంతో కసితీరా పొడవాలని గట్టిగా ఊపిరి పీల్చి రెండు చేతులతో ఈటె పైకెత్తి, సహదేవుని శరీరంలో దించాడు నాగన్న. సహదేవుని చేతిలో ఉన్న బల్లెం, ఆవేశంతో ఉన్న నాగన్న గుండెల్లో పొడుచుకుంది. ఆపోటుకి అబ్బా! అని ముందుకు పడ్డాడు. ఒకరిమీద ఒకరు కసులు తీర్చుకున్నందుకు యిరువురు ఒకే సమయాన తృప్తిగా ప్రాణాలు వదిలారు. పీడవదలిందని మిగిలినజనం జారుకున్నారు.

తెల్లవారింది. భర్త తెల్లవారినా యింటికి రాలేదని సత్తాలు తోటలోకి బయలుదేరింది. తోటమూల నెత్తురులో మునిగియున్న శవాలను చూచి బోరుమని ఏడుస్తోంది. ఈవార్త ఆనోట ఆనోట, ఊళ్ళో పెద్దలకందింది. అచ్చయ్యగారు, ఊరపెద్దలు, మునసబు గారు తోటలోకి వచ్చారు. 'ఖూనీలు' అన్నారు మునసబు గారు.

'బకీరు పంపవయ్యా' అన్నారు అచ్చయ్య గారు.

గ్రామ నౌకరుకిచ్చిపంపిన బకీరు పోలీసు యినస్పెక్టరుకి అందింది. ఆయన వెంటనే పరివారం, ఆయుధాల సమేతంగా ఖూనీలు జరిగిన చోటుకి వచ్చారు.

"అంతా అయిపోయింది బాబయ్యగారోయి. ఆనాగన్న కసితీర్చుకున్నాడు, అని గుండెలు బాదుకుంటు ఏడుస్తోంది సత్తాలు. లచ్చి నాన్నా నాన్నా అంటు వెక్కి వెక్కి ఏడుస్తోంది. అచ్చయ్యగారు వాళ్ళని ఊరడించడానికి ప్రయత్నం చేస్తున్నారు.

ఇనస్పెక్టరుగారు 'ఆ నాగన్నెవరు? ఎల్లా జరిగింది?' అని ఏవేవో ప్రశ్నలు అడుగుతున్నారు.

'ఎల్లా జరిగిందోవింటండోయి. చూతుం డారుగా, పోరి నా దేముడోయి' అని ఏడు స్తోంది సత్తాలు. ఏడుపు కొంచెం ఆపుకుంటు అసలుసంగతి చెబుతా వినండి అని మొద లెట్టింది. 'నా మొదటి మనువు నాగన్నండి ఆపిల్ల ఆడికూతురేనండి. ఆడు చెడ్డతిరుగుళ్ళ తిరిగి నన్ను చాలాబాధపెట్టేవోడండి. లచ్చి నెల్లపిల్లపుడు సహదేవుడు నన్ను చు చాడండి. నాగన్న పెట్టెబాధలు మూచాడం నాతో వచ్చెయ్యమన్నాడండి. నాకు యి మయిందండి. నేను మారుమనువుకి వచ్చ నండి. అప్పటినుంచి సుకంగా రోజాలుగ త్తున్నయండి. ఓనాడు ఏంబుద్దిపుట్టిం కాని, లచ్చినిమ్మని నాగన్న తగవుపెట్ట డండి. పిల్లని నేనివ్వలేను. సహదేవు పిల్లని తనకూతురులాగే చూచుకుంటువ డండి. నీ అంతు తేలుత్తానని ఎల్లిపో డండి. నాగన్న అన్నంత పనిచేసాడం మేం పదేళ్ళయిందండ అచ్చయ్యగారి లోకివచ్చి. నాగన్న ఇక్కడికివచ్చి అ చేసే ఒడండి' అని చెప్పి ఏడుస్తూ యిం వెళ్లింది.

'ఏం మునసబు మనం చెయ్యా దేమన్నా ఉందా?' అన్నారు అచ్చ గారు.

మునసబు గారు 'చిత్రం' అన్నారు.

ప్రేమ కవిత

వెన్నెలంత మధురము

వెన్నె లొలుకు రాత్రుల
వన్నెలాడి రమ్మిటు!
వలపులొలుకు పలుకుల
చెలియ! చేర రమ్మిటు.

చందమామ పూచెను,
పిల్లగాలి వీచెను,
వెన్నెలిపుడు గాచెను,
మదిని కోర్కె దోచెను.

విశాల విశ్వవీథిలో
భావనాసమాధిలో
యుష్మదానవాంబుజ
ధ్యానమేగదే చెలీ!

అణువు అణువు గూడియే
విశ్వమంత నేర్పడే!
సంయోగము లేనిదే
మనుష్మది లేదులే.

ఒకటొకటి గూడినపుడె
విశ్వమందు చలనము!
నేను నీవు గూడినపుడె
వెన్నెలంత మధురము!

కె. ఎస్. ఎస్. నారాయణమూర్తి


లంకె బిందెలు
బొమ్మల కథ- 10
మాణిక్యం కంటబడగానే గాలీ వానా తగ్గిపోయాయి—
అద్భుతం స్వామీ మీరా విద్యలింకా కళ్ళో ఎందుకు చెయ్యరాదు?
నాయనా! ఇవి ఒకరికి హాని చెయ్యడానికి ప్రయోగించ కూడదు
మాంత్రికుడూ మున్సబూ పరివారం మాణిక్యాన్ని బలవంతంగా మర్రి వద్దకు తీసుకుపోతూంటే, వారిని రాజూ, రెడ్డి, అవధాని వెంబడించారు
ష్! నెమ్మది- వాళ్ళాగారు—
అక్కడ
బాబోయ్! నన్నుపోనీండి- మీకోదండం!
ఎక్కడికి పోతావ్! డొక్క చింపేస్తా
ఇక్కడే బాబూ మర్రివుండేది మా నాయన చెప్పేవాడు- చాలామంది పెద్దలు దీని మీద నివాసం వుండేవారని-
ఇహ నేం- తవ్వండ్రా
ఒరేయ్- నువ్వు ఇక్కడ శుభ్రం చెయ్యి- చక్రం వెయ్యాలి
ఒరే- ఇల్రా మాట చూడు- కొంచెం అవతల ఓ గొయ్యి తవ్వు
కొత్తలు తెల్సుగా చూసుకో అమ్మణ్ణి
బాబోయ్ నన్నొదలండి!
ఇదంతా కనిపెడుతున్న రాజు—
వాళ్ళ వాలకం చూస్తే...
సామెత చెప్పినట్టుంది వాళ్ళు నరబలి వేస్తారని ఇప్పటికి తెలిసిందా!
ఇంతలో
మాలక్ష్మీ దొరికింది చల్లనితల్లి దయజూడు
పాము తగిలినట్టుంది- పదండి హా-
ముగ్గురూ చప్పుడు చేకుండా మున్సబు ముఠా పక్కనే వున్న పొదల చాటుకు చేరారు
మూడు బిందెల వరహాలే! దక్షిణ పెట్టి లాగండ్రా పైకి డా- చూస్తారేం-
రావట్లేదు బాబూ!
అలా తేలిగ్గా వస్తుందటయ్యా- నిధి నిక్షేపాలు- బలి కావాలి బలి-
ఉందిగా బలి—



మూడు బిందెలకి బత్కపా
ఈ మెమూల- తేవఁరు
కూడా?...
ఆఁ! ఆఁ! నాకే! నేనే......
కాపాలితే- హ్రాం
హ్రీం---
అంటూ విభూది తీసి
విసర బోయాడు
కానీ ఇంతలో ఓ బాకు
వచ్చి వాడి చెయ్యి నాపింది
మున్సబు ముఠా విస్తుపోయేలోగా వాళ్ళ
మీదకి రాజు, రెడ్డి, అవధాని ఉప్పెన
లాగా హఠాత్తుగా విరుచుకుపడ్డారు
మాణిక్యాన్ని ఎవడైనా పారేస్తాడంటే-!
మా రాజు అసలే పారెయ్యడు—
శుభం!
అయిపోయింది
మా ఆతిథ్యం మీకు చాలదని
తెలుసు- తెల్లారగానే పోలీసు
లు మీకు తృప్తి కలిగిస్తారు-
దుష్టులయితేనేం- వాళ్ళ దాష్టీకం వల్లనే
రాజ్యానికి ఇన్ని లక్షల వరహాలు సమకూరాయి
ఈ డబ్బంతా సర్కారు వారికి వప్పగిస్తారు
గాబోలు- దిక్కు లేని ఈ మాణిక్యాన్ని మటుకు......
అదేం బెంగలేదు లెండి

తెలుగు వెలుగులు 17



...ప్విన ఊళ్ళే పట్నాలవుతాయన్న నానుడి ...నిరసించిపోతున్న పుడల్లా ఎవరో ఒక ప్రజ్ఞా ...ి వచ్చిదాన్ని ఆదుకుని ఆ మాట నిలబెట్టి, ...ది ఉత్తి సామెతే కాదని నిస్పృహ చెందే ...కి ధైర్యం చెబుతూ ఉంటాడు. చలన చిత్రరంగంలో సినిమా దర్శకుడు ఎల్. వి. ప్రసాద్ గారి జీవితపు సుదికారం ఇదే.

ఒకప్పుడు ఒక పెద్ద మనిషి ఆయనను చూచి నవ్వారు-నువ్వు డైరెక్టరేమిటని. నిదానస్థుడు ప్రసాద్ మాటకు మాటజవాబుగా చెప్పలేదు తన సమాధానాన్ని 15 సంవత్సరాల జీవితం లోకి అనువదించి చూపించారు. ఇది ఆరంభించ డానికి పూర్వం - ఎన్నెన్నో బొంబాయి వీధులలో స్టుడియో ప్రాంతాలలో చలనచిత్రకారుల వాడలలో ఆయనా, ఆత్మవిశ్వాసం, కలసి కలలు కనీ అవేతినీ తిరగడం జరిగింది. పట్టుదల ఆశాభావం, అనుభవం, దిగులు, ప్రతిభ, నిదానం- ఇవే బాబాయి, మామయ్య, పెద్ద పదవిలో ఉన్న బంధువు, సంరక్షకుడు అయి ఆయనను నడిపాయి. కట్, స్టార్ట్ అని నాజూగ్గా పొగ్గా జబర్దస్తీగా కేకలు వేయడం నేర్చుకోలేకపోయినా, మిగతావన్నీ-నటన, ఛాయాగ్రహణం, కథా చిత్రణ, దర్శకత్వం, అన్నిటికన్న మిన్నగా జీవితమూ అర్థం చేసుకుని, నేర్చుకొని, చిన్న పట్నం వచ్చారు. ఆనాడు, ఆయన కొందలకు కొంటె పెద్దనటుడు అయేవారు. సత్యమే జయం లో దొంగపాత్ర, ద్రోహి లో కాశీ రాముడు తెలుగు చిత్రాల చరిత్రలోనే స్మరణీయమైన రెండు సందర్భాలుగా తీర్చి దిద్దారు. జీవితం మీద ప్రసాదీను చూసిన వారికి, తెరమీద ప్రసాద్ చైతన్యం బోధపడనంత అద్భుతంగా వుండేది. ప్రసాద్ ఆ మార్గంలో వెళ్లి ఉంటే తెలుగువారు గర్వించ తగ్గనటుడై ఈ పాటికి అనేక గొప్పపాత్రలను తెరమీద నిలిపి ఉండేవాడు; చాలా మైలురాళ్లు వేసి ఉండేవారు.

కాని, ఆయన దర్శకుడుగా ముందుకు సాగి— ఆ మార్గంలో ఈ ఘనకార్యం చేశారు. ఆయన తీసిన గృహప్రవేశం, షావుకారు, పెళ్లిచేసి చూడు తెలుగు చలనచిత్ర చరిత్రలో కొత్త బాటలు పరచిన చిత్రాలు. ప్రసాద గుణప్రధానమైన చిత్రణ ప్రసాద్ గారి పద్ధతి. ఒక కుటుంబం సినిమా చూడ వస్తే అందరినీ సంతోష పెట్టగల శిల్పం ఆయనది. కంటికి ఇంపుగా, చెవికి ఇంపుగా ఉండేలా చలనచిత్రంలో కనపడేది వినబడేదీ ఉండాలని ఆయనమతం. ఇందుకోసం ఆయన సెట్ మీద, నటీ నటులందరికీ అవసరమైతే ఆయా సందర్భాలలో నటించి చూపెడతాడు. సంభాషణలు ఉచ్చరించి చెప్తాడు. ఇది ఈనాడు చాదస్తంగా కనిపించవచ్చు—ఆ నేర్పూ ఓర్పూ లేని వారికి. ఎవరేమనుకొన్నా అంతా ఆయనను మనసా గౌరవిస్తారు. తెలుగు చిత్రసీమలో ఏ దర్శకుడికీ జరగని సత్కారం— ఆయన శిష్యులు పెద్దవాళ్లు అయి ఆ గురువుకు సన్మానం చేసి గురుదక్షిణ ఇవ్వడం—ఆయనకు మూడేళ్ల క్రితం ఒక ఉగాదినాడు జరిగింది.... నవ్విన ఊరే పట్నమయింది.

అతరవాత ఆయన కట్టెలమ్మినచోట పూలమ్మబోయాడు. ఒకనాడు ఏకాకిగా, కాకిలా వీధుల వెంట తిరిగి కష్టపడిన బొంబాయిలో రెండు హిందీ చిత్రాలు తీసి తొలి ప్రయత్నంతోనే ఘన విజయం సాధించారు అనాడూ ఆయన హంగూ ఆర్భాటం లేకుండానే వెళ్ళి గెలుపు సాధించారు. ★

హరివంశము

పోలిత శివశర్మ

వ్రజనివాస పర్వము—3

హేతిః పక్షిణీ న దభ్నాత్యస్మానాష్ట్రీం
పదం కృణుతే అగ్నిధానే।
శన్నో గోభ్యశ్చ పురుషేభ్యశ్చాస్తు
మా నో హింసీదిహ దేవాః కపోతః॥

గోపాలి లేని అవస్థ ఇప్పుడు యశోదకు అనుభవం అవుతున్నది. ఇంట్లో పనులతో, పిల్లవానిని పద్దుకొనుటతో అలిసి ఇప్పుడు తను తమైపోతోంది. గోపాలి వుండివుంటే, అది పిల్లవానిని ఎత్తుకునేది; నీళ్లు తెచ్చిపెట్టేది; ఇంటిలో చాలా పనులు చేసేది. ఇప్పుడు అదిలేని సలితి బాగా కన్పిస్తున్నది. ఇప్పుడు కృష్ణుడు బోసినవ్వులు బాగా నవ్వుతున్నాడు. ఎవరు దగ్గర లేకపోతే ఏడుస్తున్నాడు. ఆ ఏడుపులుకూడా మధురంగా వుంటున్నాయి యశోదకు, నందగోపుడికి. వారిలా ఎవరువుంటే వారు పిల్లవాణ్ణి ఎత్తుకుంటారు. ఆడిస్తారు. శ్రీకృష్ణుని శిశులీలలు అతి మధురంగా వుంటున్నాయి. ఒకప్పుడు ఆ పిల్లవాడు బోర్లకిలపడతాడు. ప్రక్కగుడ్డలు తలకుచుట్టుకుని ఉక్కిరిబిక్కిరౌతాడు. ఏడుస్తాడు. యశోదవచ్చి సరిచేస్తుంది. ఒకప్పుడు కాలుకొట్టి తండా చేసి, తొట్టిలో లేస్తాడు. ఏవో తెలియని బావలు కొట్టివేస్తాడు. యశోద వచ్చి చూస్తుంది. పిల్లవాణ్ణి సరిగ్గా పడుకోబెడుతుంది. ఎవరైనా గోపికలు వస్తే, ఎత్తుకుంటారు. ముద్దు పెట్టుకుంటారు. ఇట్లా కాలం జరిగిపోతున్నది.

ఒకరోజు, అర్ధరాత్రి. యశోద పిల్లవాణ్ణి పెట్టుకొని, బండిక్రింద మంచంవేసుకొని పడుకొనివుంది. ఇంట్లో సేగాక, వ్రజంలోకూడా అంతా గాఢనిద్రలోమునిగివున్నారు. గాలి తగలకుండా, ఏర్పాటుచేసి యశోద బండి దగ్గరగా, పిల్లవానికి కన్పించేటట్లు దీపంకూడా పెట్టింది. తాను ఆపిల్లవాణ్ణి ఆడిస్తూ, పిల్లవాడితో ఆడుకుంటూ, పిల్లవాడి తొక్కుమాటలు వింటూ, బోసినవ్వు కంటూ, రాత్రిప్రొద్దుపోయేదాకా మేలుకొనే వుంది. అంతలోలు అవిశ్రమాగన్ను పెట్టింది.

ఏం చూచుకునే ప్రయాగన్ను పెట్టింది కాని ముందుజరుగనున్న వైపరీత్యం తనకు ఎట్లా తెలుస్తుందిక్? ఆ వైపరీత్యం తెలియకుండా వచ్చింది. అర్ధరాత్రి వేళ వచ్చింది.

కంసుని అనుచరులలో బకాసురుడు ఒకడు. వాడికి శకుని అని సోదరి ఒక్కర్తె వుంది. దాన్ని అంతా పూతన అంటారు. అది కంసునికి ధాత్రి. ఇప్పుడు కంసుని ఆజ్ఞతో గర్భవిపాతము, శిశుహననము, పనులుగా మధురా రాజ్యం అంతటా తిరుమ్ముతోంది. అదిగాక, ఈ రెండుపనులు చెయ్యడానికి కంసుడు నియోగించిన రాక్షసులకు ఇది అగ్రణి. అసలు ఆకారం కొంగల కారమే అయినా, కామరూపిణీ అవటం చేత మనుష్య వేషం ధరించి తిరుమ్మరటం పెట్టుకుంది. అది ఇప్పుడు వ్రేపల్లెకు వచ్చింది.

అది వస్తూవుంటే కొన్నివేల పక్షులు రెక్కలు విదిల్చి గాలులు పుట్టించినట్లు వుంది. దాని ఆకారం ఘోరమై ప్రాణభయంకరంగా వుంది. క్రోధంతో చేతులు కదులుస్తూ వుంటే కత్తులు ఝళిపిస్తున్నట్లు వుంది. దానిచేతులే పోతిల్లాగా వుంటాయి. దానిగాలిసోకగానే, పిల్లలకు, కత్తులు పెట్టి పొట్ట కోలుకుతున్నట్లుగా, జఠరాగ్ని పుట్టుకువస్తుంది. అప్పుడు అదిపాలిస్తానంటూ, దక్కని రూపాన్ని ధరించి, దక్కొవస్తుంది. అంతే! ఆ పాలతో ఆ పిల్లలు హరహరా అయిపోతారు. ఇటువంటి పూతన ఆ అర్ధరాత్రి గోకులంలో విహరించడానికి వచ్చింది. వచ్చి నందగోపుని యింటివద్ద శకటంక్రింద తల్లి డొక్కలో ఉత్తానశాయియైవున్న శిశువును చూచింది. దగ్గర చేరడానికి అక్కే



★ హరివంశము ★

"ఈ మూర్తి, ఈ మహిమము, ఇట్టి తేజము వున్న పిల్లలను నేను ఇంతవరకు ఎక్కడా చూడలేదు. వీణ్ణి చూస్తుంటే నాకు భయమూ వేస్తోంది, వ్యామోహమూ కలుగుతోంది. వీడు అందరి పిల్లల వంటి పిల్లవాడు కాదు. కంసునికి కీడు కావించడం కోసం పుట్టిన వాడే అయివుంటాడు" అనుకున్నది. ఈ చివరి ఊహ రాగానే దానికి ఎక్కడలేని అలుకో పుట్టుకు వచ్చింది. అంతకుముందు ఆ బాల కృష్ణుని చూడగా కలిగిన మెత్తనితనం అంతా ఉత్తదై పోయింది. దానిలోని రాక్షసత్వం పైకి ఉబికింది. ఇప్పుడు పళ్ళు కొరకడము, హుమ్మనడము, మిడిగ్రుడ్లలోనుంచి నిప్పులు గ్రుమ్మరించడము, కణతలు అదిరేటట్లు ఆవేశం చెందడము, కనుబొమ్మలు కుంచించి, అసలే వికారంగా వున్న ముఖాన్ని మరింత వికృతం చేసుకోవడము, రాక్షసజాతికి వుండే సహజమైన భయం చేత వినిచేతిలో ఏమైపోతానో అనుకొని ఒడలు చెమటపట్టడము, అంతలో ఆ భయాన్ని అవతలకు త్రోసి కోరలు పేర్చి మంటలు వెదజల్లుతున్నట్లు నాసాగోళాలనుండి గాలులు వదలడము, మొదలైన రాక్షసజాతిలక్షణాలన్నీ పుట్టుకువచ్చాయి. అప్పుడు అది నోరు ఎత్తితే సింహం గర్జిస్తున్నట్లువుంది. గాలిని లోపలకు పీల్చి బయటికి వదులుతూ వుంటే, పెద్దపులి గ్రాండ్రిస్తున్నట్లువుంది. ఇటువంటి భయంకరరూపాలు, తల్లి పొదిగిటవున్న పిల్లవాణ్ణి చేతులోకి తీసుకొని, చంకలోకి ఎత్తుకొని, విషసముద్రాలయిన తన రొమ్ములను పైకిలాగి ఆ పాలను వానికి కుడువబెట్టింది. కృష్ణుని ముఖం పద్మంగనుక, దాని ఆ విషపయోధరాలు కొన్ని లక్షల తేనెటీగలు కలబారినట్లు కదిలి ఆ ముఖంమీద చేరలాడాయి. ఆ పిల్లవాడు మహా ఆర్తుడైనట్లు, ఎంతో ఆకలివేసి కొట్టుకుపోతున్నట్లు, కావుకావుమని యేడ్చాడు. ఆ హ్యాయంతో దానిదగ్గర పాలు త్రాగాడు.

ఆపాలు ఆపిల్లవాడు త్రాగడం దానికి ప్రాణాలు త్రాగివేస్తున్నట్లువుంది. దాని పయోధరాలను పుత్తుకదాకా పీల్చి ఆపసివాడు దాని పాలతోబాటు నెత్తురును సప్తధాతువులను ఆఖరికి ప్రాణాలనుకూడా త్రాగివేస్తున్నాడు. పిల్లవాడు ఒక్కొక్క గుటక వేస్తుంటే, వస, అసృక్కు, మాంసము, మేదస్సు, అస్థి, మజ్జ స్నాయువు ప్రాణము త్రాగివేస్తున్నట్లువుంది. ప్రాణాలను ఐదింటిని తనకన్నా రాక్షసియై ఆపుట్టువాడు పీల్చివేస్తున్నట్లు వుంది. దానికి తల తిరిగిపోయింది. త్రిక్క వచ్చింది. తర్వాత త్రుటిలో దాని ప్రాణంపోయింది. క్రౌర్యావేశంతో కృష్ణుడు దాని ప్రాణాలు పీల్చివేయగా అది విస్వరమైన ఆర్తనాదం చేస్తూ నేలకు ఒరిగింది. దాని స్తనాలు ఛిన్నాలయినాయి. పాదాలు విరియబడ్డాయి. ఒడళ్ళు పగిలాయి. ఎముకలు విరిగిపోయినాయి. చర్మం ప్రోవై పడింది. ప్రాణంపోతూవుండగా అది పెట్టిన కేకకు వ్రేపల్లెకు వ్రేపల్లె దద్దరిల్లి లేచింది. ఆకేక అంత ఆర్తంగాను అంత భయకరంగాను వుంది. అంతా ఆకేక విన్పించినవైపుకు పరుగుపెట్టుకు వచ్చారు. ఈలోగా యశోద ప్రక్కలో పిల్లవాడు లేడేమా! అనుకొని, పిల్లవాడు ఏమ్యాగాలిని, ఎక్కడవున్నదీ కన్పించక, కంగారుపడి, నందగోపుణ్ణి లేపింది. అప్పటికే వూరువూరంతా అక్కడకు ఒరిగిపోయింది. అక్కడ కన్పించిన భీభత్సదృశ్యాన్ని చూచి భయంచెందింది. దిగ్భ్రాంతి పొందింది. అందరికీ కృష్ణుని యేడ్పు విన్పిస్తోందిగాని కృష్ణుడు కన్పించడు. ఆ రాక్షసి చచ్చి ఒకపర్వతం మేటుపడ్డట్లు వుంది. ఆ మేటిలో పిల్లవాడు ఎక్కడవున్నాడా అని వెదికారు. వెదకగా దానిఒడిలో కందిరీగలాగా మోతచేసుకుంటూ కృష్ణుడు కన్పించాడు. యశోద పిల్లవాణ్ణి గభుక్కున చేతుల్లోకి తీసుకుంది.

"అయ్యో! నాన్నా! అయ్యో! కుమార! నేనెంత పాపిష్ఠిదాన్నిరా!" అంటూ యశోద విలపించింది. నందుడు నిలువునా నీరై గొల్లున గోలపెట్టాడు. రోహిణి వారిని ఓదార్చింది. పిల్లవాడికి దిష్టి తీసి పోసింది.

అప్పటికిగాని జనం తిరిగి మనుష్యజగత్తులోకి రాలేదు. అందరికి ఆ రాక్షసి, దాని చావు, అది అట్లా పడివుండటం, ఆ బాలుడు —పరమ ఆశ్చర్యమైపోయింది. నందుడు తెప్పరిల్లి యశోదను "ఇది ఏమిటి? ఈ రాక్షసి యెక్కడినుంచి వచ్చిపడింది? పిల్లవాణ్ణి అది అట్లా చేస్తుంటే నువ్వు ఎట్లా వూరుకున్నావు? పిల్లవాని విషయంలో ఏమరుపాటు పనికిరాదని చెప్పానా, లేదా?" అని మందలించాడు.

యశోద అసలే పరమదుఃఖితురాలై వుంది. ఇప్పుడు ఈమాటలు ఆవిడను కత్తిపుచ్చుకొని కొట్టినట్లువున్నాయి. ఆవిడ వలవలా ఏడ్చింది. "నన్నేమి చేయమంటారు? ఈ పాపజాతి రక్కసి ఇక్కడికి వస్తుందని నేను కలగన్నానా? కడుపునిండా పిల్లవాడికి చన్నిచ్చి నిద్రపుచ్చాను. దీపం వెల్గించి అట్టేపెట్టాను. ప్రొద్దుపోయే దాకా మేలుకనేవున్నాను. అంతలో నాపాపం పండింది. నాకు నిద్రవచ్చినట్లువుంది. క్రూమాగన్ను పెట్టాను. ఇట్లా అయింది" అంది.

రోహిణి అప్పుడు కల్పించుకుంది. "నంద! లేక లేక పుట్టిన ఈ బిడ్డ రాక్షసిపాల చిక్కకూడా కీడుపొందకుండా మనకు దక్కాడు. ఇది నీవు యశోదా మాత్రమే గాక మేమంతా చేసుకున్న తపంయొక్క పేర్మి. ఇక వీడికి భయంలేదు. వీడు ఇక దీర్ఘాయుష్మంతుడౌతాడు. నీకు ఎటువంటి భయం అక్కరలేదు" అన్నది.

నందునికి ఆ మాటలు చాలా సంతోషాన్ని కల్గించాయి. ఆ అపాయం తప్పినందుకు గోపకులు, గోపికలు నందుణ్ణి వేన వేల భంగుల కొనియాడారు. ఆ ఢాకినీ కళేబరాన్ని తీసుకుపోయి వూరికి అవతల ఎక్కడో అడవులలో పారవేసి వచ్చారు. నందుడు అప్పుడు పొందిన సంతోషానికి మేరలేదు. అతడు పిల్లవాణ్ణి యశోద దగ్గరనుంచి తీసుకున్నాడు. ఎత్తుకున్నాడు గోకరీష మిశ్రితమైన భూరజాన్ని పిల్లవాడికి రక్షాతిలకంగా ముఖాన్ని పెట్టాడు. బాలరక్షార్థంగా పూర్వమునికల్పితాలైన మంత్రాలు జపించాడు.

* శ్రీనాయకుండు రక్షించు నీముందర
[illegible]ంచు నీవెనుక దిక్కు
వరుసనీ దక్షిణ వామభాగంబులు
రక్షింతు రవ్యయాపాంశుగుహులు
నీమీదు దిగువయు నీరజాహితుడునా
శుకియు రక్షింతురు ప్రకటకరుణ
దిక్కులు గాడ్పునీ తక్కిన చోటులు
రక్షింతురెప్పుడు సతతముగ
స్వస్తి కావించునీకు వృషధ్వజుండు
నా మహైశ్వర్యశాలి పినాక పాణి
నిత్య శివులగు గోవులు నియతపుణ్యు
లైన భూమిసురయు నిను నెల్లయెడల బ్రోచు.

అంటూ సకల దేవతలను తన పసివానికి రక్షగా దిద్దుకున్నాడు నందుడు. ★

---

* ఎఱ్ఱన హరివంశము.

కదం తొక్కి పదం పాడగా
కళ్లు జిగేల్ మనే కథక్ నాట్యం

శ్యామ్ సుందర్ చౌధురి

భారతీయ నాట్య కళామతల్లికి ఉత్తర భారతదేశం సమర్పించిన విశిష్ట నాట్య కళారీతి — కథక్. అసలు 'కథక్' అంటే కథకుడు. పౌరాణిక గాథలు చెప్పేవాడు.

కేవలం మాటలతో కథ చెప్పుకుపోవడం వల్ల కథనం రక్తికట్టదు. కథాశిల్పం కన్నుల కట్టదు. అందులోగల అంతరార్థాలు, విషయ ప్రాగల్భ్యం స్ఫుటంగా తెలియవు. అందుచేత చేతికి సొగసైన ముద్రలతో, అభినయంతో కథ చెప్పడం అవసరమయింది. కథక్ నాట్యం అవతరించింది.

ఇందులో అంతర్వాహినిగా శ్రీకృష్ణుని లీలలు ఉండడంతో ఈ నాట్యానికి ఒక ధార్మిక పరిమళం కూడా వచ్చింది. ఆ గోపాలుని కథలూ, గాథలూ, గతిభావ అభినయాలలో ప్రదర్శిస్తారు. లయ, తాళగతులతో పరిపూర్ణంగా ప్రదర్శించే 'రాధా-కృష్ణ' నాట్యం గొప్ప తత్వాభినివేశంగల రసఘట్టం. లయ, తాళం వీటితో సమంగా అంగచాలనం వుండి, రాగానికి మేళవించినప్పుడు ఆటపాట, ఇటు ఆటకూడ ఎంతో రక్తికడతాయి.

ఈ నాట్యకళలో మరో ముఖ్యవిశేషం వుంది అది భావ సంకేత ప్రదర్శన. గాలివాన, వాన, నిరీక్షణ, సమాగమం, దాంపత్య మూర్తులు, అపార్థాలు, వైముఖ్యం, పశ్చాత్తాపం, ఊహామాత్ర సంయోగం ఇటువంటి భావాలు స్ఫురింపచేయడం కుదురవలసిన సంకేతాలు కొల్లలుగా ఈ నాట్యంలో వున్నాయి.

"తుకారా", "పారన్" వంటి నృత్యాలు చేసేటప్పుడు పాదాభినయ విన్యాసం చాలా ముచ్చటగొల్పేదిగా వుంటుంది. పాదాలపైచేసే శిష్టమైన నాట్యాలనే "తుకారా", "పారన్" అంటారు. మృదంగవాద్యంతో పాటు లయాన్వితంగా అడుగులువడుతూ ఈ నృత్యం కడురమ్యంగా వుంటుంది.

'పారన్' నృత్యంలో నర్తకి నృత్యం చేస్తూ ఉచ్చరించే పౌరాణిక పదజాలంతో పాటు మృదంగ మంద్రస్వరాలు పలికించి లయ చిత్రంగా తీర్చిదిద్దుతాడు. ఇది తుకారాలో లేదు.

ఈ నాట్యరీతులకు 'లయ' ప్రాణం. తుకారా, పారన్ అభినయించేటప్పుడు 'లయ'పైన చాలా శ్రద్ధవహించాలి. ప్రేక్షకులకు ఈ రెండూ ఒకదాని తర్వాత ఒకటి అభినయిస్తున్నప్పుడు ఆనందం, ఆశ్చర్యం కూడా కలిగి 'అద్భుతం' అనుకుంటారు, అంటారు.

కథక్ నర్తకిగాని, నర్తకుడుగాని తనకాలి చీలమండలకు రెండు వందల చిన్న గంటలుగల గజ్జెలు కట్టుకుంటారు. కదం తొక్కుతూ నృత్యం ప్రారంభించగానే ఈ గజ్జెల సంగీతం అతిలోకంగా వినవస్తుంది. భావానుగుణంగా సాగే నృత్యాన్నిబట్టి సాంద్ర సంద్రతరంగ ఘోషలాగా, సెలయేటి అలకోక అలలచిందుల సందడిలా ఈ గజ్జెలు సవ్వడిస్తాయి. పాదాభినయంలో నర్తకునికిగల ప్రతిభ అధికారం, శిక్షణ — వీటినిబట్టి ఈ అందాల సందడి ఉంటుంది.



జయపురి శైలి కథక్ నృత్యభంగిమలో కుమారి సవితా గణేశ్
శ్రీ శ్యామ్‌సుందర్ చౌధురి శిష్యురాలు.

ఇక సంగీతం! అంటే రాగమన్న మాట. ఆలాపనలో అలంకారరీతిగా రాగభావనా సమాశ్రయమైన పల్లవిని సారంగి, హార్మోనియంలపై మాటిమాటికీ సంగీత దర్శకులు పలికిస్తారు. దీనిని 'లెహరా' (లహరులు) అంటారు. లయ, తాళం, ఈ రాగంతో మేళవించి నాట్యం రక్తికడుతుంది. నర్తకుడు సులువుగా లయ, తాళం నిలుపుకోగలుగుతాడు.

కథక్ నాట్యంలో రెండు ముఖ్యరీతులున్నాయి- ఒకటి జయపురి నాట్యరీతి, రెండవది 'లక్నో'యీ రీతి — పాదాభినయంలో లయనుబట్టి మృదంగ ధ్వనులమీద జయపురి రీతి ఆధారపడి ఉంటుంది. ఇందులో శరీరమంతా తాళయుక్తంగా వంపుసొంపులతో కదలిపోయి, హావ

(54-వ పేజీ చూడండి)

రాధహృదయం

వేల్చూరు వేణుగోపాల్



సాయంకాలం ఏడుగంటలు దాటివుంటుందేమో! బహుళ ద్వితీయ నాటి చంద్రుడు చెట్లకు మత్తెక్కిస్తున్నాడు. సముద్రము మీదినుంచి చల్లని పిల్లగాలులు వీస్తున్నయ్. ఆకాశంలో అక్కడక్కడ నక్షత్రాలు మెరుస్తున్నయ్. వాతావరణమంతా ఉల్లాసంగా వుంది. నేను సముద్రతీరము నుండి క్రొత్తగా పెళ్ళాడినవాడు భార్యను విడువలేక, విడువలేక బయలుదేరినట్లు బయలేరాను. నా కారుతలుపు తెరుస్తున్నంతలో "రఘుగారూ" అన్న మృదువైన కంఠం నావెనుక పలికింది. ఇంతటిమహాపట్నంలో నన్ను మా యింట్లో పిలిచే పేరుకు 'గారూ' కలిపి పిలిచేవా రెవరా అని ఆశ్చర్యపడి వెనక్కి తిరిగి చూశాను.

ఎవరో అమ్మాయి. కొంచెం ఎర్రగా వుంటుంది. ఏమంత పొడగరి కాదు. మొత్తం మీద నాజూకు అందకత్తెల్లోకి జమే. ఆమె నీలం పట్టుచీర, దానికి తగిన బ్లౌజు ఆమెకు మరింత అందాన్ని చేకూర్చాయనిపిస్తుంది. ఆమె యూనివర్శిటీలో బి. యస్‌సి. స్టూడెంటు. స్టూడెంటు నన్ను పేరుపెట్టి పిలిచిందా అని కాసేపు తికమకపడ్డాను. ఆమెఅందాన్ని నేనాస్వాదిస్తున్నానేమో— ఆమెకు సిగ్గేసినట్టుంది. మొహం క్రిందకు దించేసి "నేనే పిలిచానండీ మేష్టారూ!" అంది పరిగెత్తిన విద్యార్థినిలాగ! రెండు మూడు నిమిషాలలాగే గడిచాయి. ఇక నా [illegible] "ఏమండీ" [illegible] ప్రశ్నించాను. ఆమె 'ఏమీ లేదండీ' అని నవ్వుకోజూసింది. కాని 'రండి నా కార్లో కూర్చుందాం' అంటూ తలుపు తెరిచాను. ఆమె 'థేంక్సు' అంటూ వచ్చి ముందు సీటులో కూర్చుంది. నేను స్టీరింగుముందు కూచుంటూ "మీ రెక్కడకు వెళతారండీ" అన్నాను. 'టీ నగరం'డి అన్నదామె తన ముంగురులమీద పడుతూన్న వెంట్రుకలను సవరించుకుంటూ.

ఇంకా నా చేతి వేళ్ళు స్టీరింగుమీద పడలేదు. ఆమె ఉన్నట్టుంది— "మీరు నన్ను ఇంకా గుర్తుపట్టలేదండీ! నేను కృష్ణగిరి వాస్తవ్యురాలినండి! మనం మా మామయ్యగారి కూతురు రంజనిపెళ్ళిలో కలుసుకున్నాం. జ్ఞాపకంలేదా మేష్టారూ!" అంది.

అంతే! నా బుర్ర కలకత్తా మెయిల్ లాగ ఆరేళ్లు వెనక్కు పరుగులెత్తింది. ఆ సంవత్సరము నేను ఇంటర్ పూర్తిచేసి ఎం.బి.బి.ఎస్ కి అప్లయ్ చేశాను. ఆ సంవత్సరము సీటు రాలేదు. కాబట్టి ఇంట్లోనే మకాం వేశాను. నవంబరు నెలలో ననుకుంటాను మా అక్కయ్య కూతురు రంజని పెళ్లికి పిలుపువచ్చింది. నేను పెళ్ళిరోజునవే తిరుపతికి వెళ్లాను. ప్రథమదర్శనం మా చిన్నన్నయ్యదే! కాసేపు కాలక్షేపం కోసం దేవాలయంవైపు వెళ్లాము. అక్కడ నీలంపటు జరీలంగా, బ్లౌజు, నైలాన్ పరికిణీతో కనిపించిందీఅమ్మాయి. నా కన్నులూ అమ్మాయి కన్నులతో ఏమి మాట్లాడినాయో గానీ అడిగినా కూడా చెప్పనన్నాయి. మనస్సు మాత్రం 'ఎవరో' అనుకున్నది.

తర్వాత పెళ్లి సమయంలో మనవాళ్లెవరు వచ్చారో లెక్క వేద్దామని పందిరి అంతా కలయజూస్తున్నా. గుడిలో కనిపించిన అమ్మాయి మా పెద్దక్కయ్యగారికుమార్తెతో మాట్లాడుతోంది. అయితే 'అంతా మనవాళ్లే' ననుకున్నా! అప్పట్నుంచీ ఆఅమ్మాయి మరుసటిరోజు హృదయం వరకూ అప్పుడప్పుడూ తటస్థపడుతూనే ఉండేంది. ఆ అమ్మాయి కావాలనే నాకు తటస్థపడుతూందేమో అనుకున్నాను నేను. మా అక్కగారి (పెత్తల్లి కుమార్తె) భర్త మా నాన్నతరపున బంధుత్వంలో నాకు అన్నగారవుతారు. అందుకని మా రంజనికూడా నన్ను మామయ్య అని, అన్నయ్యఅని రెండువిధాలుగా పిలిచేది. నేను తమాషాగా మా రంజని నన్ను పిలిస్తే మామా, అన్నాముందు చెప్పు చూద్దాం అంటూ ఉడికించేవాడిని. వీళ్లంతా మామాటలకు ముసిముసినవ్వులు నవ్వేవారు. ఆ గ్రూపులో యీ అమ్మాయి కూడా కొంచెం కొంచెం పాల్గొనేది.

మా అక్కగారి పెద్దల్లుడు కృష్ణగారు, నేను, మా చిన్నన్న మేము ముగ్గురం కలిసి

★ రాధహృదయం ★

తెల్పుర్లకొచ్చేవాళ్ళం. కృష్ణగారు చాల తమాషాగా మాట్లాడుతారు. మేం తోటళ్ళన్నీ ఒక్కొక్కటిగా గంటకోసారి తనిఖీ చేస్తుండేవాళ్ళం. కృష్ణగారు కూడా మా అక్కయ్యకు తెల్లుడు కావడంమూలాన బంధువు లందరూ ఆయన్నెక్కువగా పలకరించేవాళ్లు. మేం మాట్లాడేమాటల కందరూ విరగబడి నవ్వుతూండేవారు.

మర్నాటి ఉదయం ఆ అమ్మాయి వాళ్ళ పినతల్లితో కలసి మదరాసు వెళ్ళుతూంది— ఎనిమిదిగంటల ప్రాంతాల్లో! ఆ సమయానికి మేం ముగ్గురం తోటలు ఒకటి అర్జంటుగా తనిఖీ చేయవలసివచ్చి సత్రంలో నుండి బయటకు వస్తున్నాం. కొత్తల్లుడైన కృష్ణగారు మాతో ఉండడంమూలాన వాళ్లు మమ్మల్ని ద్వారందగ్గర నిలిపి కృష్ణగారిని త్వరలో తమయింటికోసారి రావలసిందిగా ఆహ్వానిస్తూ ఒక్కొక్కరే వీడ్కోలు తీసుకొంటున్నారు. ఆఅమ్మాయి కూడా ఫలానా ఊరికి ఫలానా వారింటికోసారి వచ్చిపొండి! అన్నది నన్ను ఓరకంటితో చూస్తూ! నేనప్పుడనుకొన్నా! ఆ అమ్మాయి నన్ను పిలిచిందా, కృష్ణగారి నాహ్వానించిందా? అని. అరోజే నేనుకూడా మాఊరికి బయలుదేరి వచ్చేశాను.

ఆ సంవత్సరమంతా యింట్లోనే గడిపేశాను. తర్వాత మార్చిలో నేను మా అన్నయ్యగారింటికి హైదరాబాదు వెళ్లిపోయినాను. జూన్‌లో విశాఖపట్నం చేరుకున్నాను. తర్వాత ఐదేండ్లు సాఫీగా గడిచిపోయింది కాలేజి జీవితం బాగా రుచి చూశాను. ఎమ్. ఎస్. సి. (ఆనర్సు) పూర్తయింది. ఆ సంవత్సరమే మద్రాసులో లెక్చరరుగాచేరడం పి. హెచ్ డి సంపాయించడం జరిగింది. మరలా యిన్నాళ్ళకిక్కడ మేమిద్దరం కలిసికొన్నాం.

ఈ ఆలోచనలతో దాదాపు పదినిమిషాలు గడిచాయేమో — "ఏమండీ చాల దీర్ఘంగా ఆలోచిస్తున్నారు. అన్నదామె. "అబ్బే యేమీ లేదం"టూన్నాను నేనింకా నా ఆలోచనల్నుంచి బయటపడకుండానే. అప్రయత్నంగా నా చేతి వేళ్ళు స్టీరింగును నొక్కాయి. కారు ముందుకు దూసుకుపోతోంది. మెర్క్యురీ లైట్లొక్కొక్కటిగా వెనక్కు మరుగవుతున్నాయ్.

"ఏమండీ మీ పేరు తెలుసుకోవచ్చునా?" అన్నాను నేను అప్రయత్నంగా.

"రాధ" అన్నదామె ముక్తసరిగా.

"నా పేరు మీకెలా తెలుసండీ" సంభాషణ పొడిగించాలని అడిగా, మొదట్లో నా పేరు పెట్టి పిలిచింది కాబట్టి.

"ఆనాడు పెళ్లిలో మీ అన్నగారు మిమ్మల్ని పిలుస్తుంటేగా తెలుసుకొన్నా" అన్నదామె.

"ఇంకా జ్ఞాపకముందా?" అన్నాను నేనాశ్చర్యంగా.

"ఎందుకుండదండీ!" అన్నదామె ద్వంద్వసమాసాన్ని ప్రవేశపెడుతూ!

ఇంతలో 'టి' నగర్ వచ్చింది. ఆమె దిగింది "థేంక్సండీ" అంటూ. నేను "నో మెన్షనండీ" అని ఆక్సిలేటరు తొక్కబోతున్నా—ఆమె "మీ యిల్లెక్కడండీ" అన్నది. "అడయార్‌లో ఉత్తరపు చివర వీధి" జవాబిచ్చాను. "అయితే మీకూ, మీ కారుకూ చాల శ్రమ యిచ్చానండీ"అంది. నేను—"మీ రిక్కడే వుంటున్నారా?" అన్నాను.

"లేదండి. ఇక్కడ కాస్త పనుండి దిగాను. నేను ట్రిప్లికేనులో మా పెదనాన్నగారింటిలో ఉంటున్నానండీ" అన్నది ఆమె.

"రేపు ఆదివారం మా యింటికి రావాలండీ" అన్నాను నేను.

"అబ్బో చాల దూరమండీ మీ యిల్లు. అయినా తప్పనిసరిగా వస్తానండీ"అని "మరి వెళ్ళొస్తానండీ" అంటూ బయలుదేరింది. బైబై చెప్పి నా కారును ముందుకు దూకించాను. ఆ రాత్రి రాధ కలలాంటి కలలొచ్చాయో నేనడగలేదు కాని నాకు మాత్రం మధురమైన కలలొచ్చాయి.

* * *

మరునాటి ఆదివారం. అక్టోబరు నెల కావడంమూలాన వాతావరణం ఉదయం ఎనిమిదిగంటలకు చల్లగానున్నది. తోటలో ఇంటిపర్యమా అని పడే నీడలో సోఫాలో పడుకొని యేదో ఆలోచిస్తున్నాను — కళ్ళు మూసుకొని. తోటలో రకరకాలపూలవాసన భ్రమరాలను మత్తెక్కిస్తోంది. రాధ వినకాత

వచ్చి "మీస్టారూ! నిద్ర పోతున్నారా!" అంది.

"లేదండీ ఏదో విషయంగూర్చి ఆలోచిస్తూ కళ్ళు మూశా"అని "రండి లోపలికి వెళ్ళుదాం"అని లోపలికి దారితీశాను.

"నేను రాకపోతే మరచిపోస్తారండీ, యీ యింట్లోకి"అంటూ స్వతంత్రంగా యింట్లోకి వచ్చింది. కాసేపు యిల్లంతా చుట్టూ కలయజూచివచ్చి సోఫాలో నాకెదురుగా కూర్చుంది. ట్రేలో రకరకాల బిస్కట్లుంచి ఫ్లాస్కులో కాఫీ కప్పుల్లోకి వంచబోయాను. ఆమె నా చెయ్యి పట్టుకొని వారిస్తూ ఫ్లాస్కు తన చేతిలోకి తీసుకొని "యిది నేను చేయవలసినపనండీ మాస్టారూ" అంటూ కాఫీ కప్పుల్లోకి పోసింది. ఆమె స్వతంత్రానికి నే నాశ్చర్యపోయినా అభినందించలేకపోయాను. తొమ్మిది గంటల ప్రాంతంలో మా కాఫీ సేవ పూర్తయింది.

తరువాత మేము చాలసేపటివరకు మాటలాడుకుంటూ కూర్చున్నాం. మా చర్చలు కళాశాల పాఠాలు, రాజకీయాలనుండి సినిమా ప్రేమకథలవరకు జరిగాయి. పదకొండుగంటల ప్రాంతంలో "నే వెళ్ళొస్తానండీ" అంటూ లేచింది రాధ.

"అప్పుడే! వీలు కాదు. మనం మనం బంధువులం. మీ రీరోజు మాయింట్లో నాతో భోజనం చేయకుండా మిమ్మల్ని పంపేది లేదు" అన్నాను నేను.

"మీరే వంట చేస్తారా!" అంటూ చిరునవ్వు నవ్విందీ రాధ.

"వంటలక్కుండోయ్,"అన్నాను నేను.

"అరె! వంటలక్కఉంటే చాయలేకప్పించడంలేదే"అంది రాధ ఆశ్చర్యంతో.

"కిచన్ చాల లోపల ఉందండీ"అన్నా నేను.

"ఏమండీ నన్ను 'అండీ' అని గౌరవించకండి. మీరు 'అండీ'అంటే నాకేదోయిదిగా వుంది. రాధ అని పిలవండి. నేను మీ శిష్యురాలనుకదూ!" అంది రాధ చనువుగా.

"సరేనండీ" అనబోయి నాలిక్కరచుకొని "అలాగే రాధా! కూర్చొని మాట్లాడు" అన్నాను నేనుకూడా కూచుంటూ.

అనుకొన్న ప్రకారం భోజనంచేసి చాల సేపటివరకూ తీరిగ్గా వివిధ విషయాల మీద మాట్లాడుకుంటూ కూర్చున్నాం. రాధ కూడా యింట్లో చెప్పివచ్చినట్లుంది. వెళ్ళాలని తొందరచేయలేదు. సాయంకాలం కార్లో రాధను ట్రిప్లికేన్‌లో వదలి తిరిగి యింటికి వచ్చేశాను.

ఇలా చాలరోజులు గడిచాయి. మేమిద్దరం బంధువులమని కళాశాలలో కూడా అందరికీ తెలిసిందికాబోలు. కార్లో ఒకటిగా వెళ్ళినా కూడా మా గురించి అంతగా ఆలోచించినవాళ్ళుండరని నా అభిప్రాయం. లేకపోతే యీపాటికి నీలాకాశంలో తెల్లని చుక్కలాగా కాలేజీ తెల్లని గోడలపైన నల్లని అక్షరాలు కనిపించేవేమో. మేము కూడా కలిసి షికార్లు, సినిమాలు, ఎక్సిబిషన్లు చూస్తుండేవాళ్ళం. ఎంత మంది మమ్మల్ని దంపతులనుకున్నారో మరి!

ఆరు మాసాలు గడిచాయి. రాధకు ఫైనల్ పరీక్షలొచ్చాయి. నాతో తిరుగుతూ కూడా రాధ బాగా చదువుతుండేది. వేసవి సెలవులు కూడా రాబోతాయ్. ఒక నాడు మా అన్నయ్యకో ఉత్తరం వ్రాశాను. "ఫలానా వాళ్ళ రాధ మనకు దూరపుబంధువు. మంచి అమ్మాయి. తెలివైనది. బి. యస్. సి. చదువుతోంది. నాకు నచ్చింది. వీలైతే సంబంధం స్థిరపరచేది" అని.

గురువారంలో నే మా అన్నగారి దగ్గరనుండి జవాబు వచ్చింది ఇన్నాళ్ళకు నాకు పెళ్ళి ఊహ కలిగినందుకు సంతోషమని. సంబంధం స్థిరపరచడానికి ప్రయత్నిస్తున్నానని వ్రాశారు. రాధ కూడా వాళ్ళింటికి ఉత్తరం వ్రాసిందేమో సంబంధం శీఘ్రంగా స్థిరపడింది. మే నెలలో వివాహం స్థిరమైంది.

రాధ వాళ్ళ తల్లితండ్రుల కొక్కతే కుమార్తె కావడం మూలాన పెళ్ళి ఆడంబరముగనే జరిపించారు. జూన్‌లో పరీక్షా ఫలితాలొచ్చాయి. రాధ సెకండ్ క్లాసులో పాసయింది.


ఆగసు నెలలో రాధ కాపురానికొచ్చింది. రాధ వచ్చాక యిల్లు కళకళలాడింది. మొదటి రోజు రాధ అంది — "ఏమండీ! నేను ఏనాడో మీ భార్యనైపోయాను. కాని యిన్నాళ్ళకు మన పెళ్ళి జరిగింది" అని.

"నీ మాటలు నాకు సరిగా అర్థంకావడంలేదు రాధా"! అన్నాను రాధతో.

రాధ మళ్ళా అందుకొంది—"మన రంజని పెళ్ళిరోజునే నేను మిమ్మల్ని నా భర్తగా స్వీకరించాను. ఆ పెళ్ళికి నేను, మీరు మాట్లాడుకొని వచ్చినట్లున్నాం. రంజని మన యింటి ఆడపడుచు. మన జీవితాలను కలిపిన అయస్కాంతము. రంజని లేకపోతే మనమిలా కలుసుకొనే వాళ్ళమా?" అంది.

నేనలాగే రాధ ముఖంలోకి చూస్తూ "పదేళ్ళుగా మేము భార్యాభర్తల మన్నమాట" అనుకుంటూ "రాధా! మన పెళ్ళయి ఏడేళ్ళయిందిగా! నాకో ఆపిల్ పండివ్వరాదూ!" అన్నాను.

"మరో రెండేళ్ళు నిదానించండి" సిగ్గుతో తలవంచుకొని నా తలవెంట్రుకల సద్దుతూ అంది రాధ. మూరాక పోలమందనుకొన్నాను నేను మనస్సులో!



మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మొన్న 20వ తేదీన తెనాలి వచ్చినప్పుడు సప్తాశ్వములు పూన్చిన రథంపై నాయకులిరువురిని పురవీధులగుండా ఊరేగించారు. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఆలపాటి వెంకటరామయ్య రథసారథ్యం వహించారు.

(గతవారం తరువాయి)

నాటకం

తృతీయాంకం.

7 వ రంగం.

కమ: (నిరాశా దుఃఖాలతో ప్రవేశం)

పాట:

ఇంతేనా! ఆడదాని బ్రతుకింతేనా!!
చింతలతో శోచితకై పోవుటకు
చేసెన బ్రహ్మ వనితా జాతిని ॥ఇంతే॥

ప్రభా: (కమల గొంతు విని ఆతురతతో పరుగెత్తుతూ పిచ్చిగా) అమ్మా!...అమ్మా!..

కమ: (పిలుపువిని ఆగి వెనక్కు తిరుగును)

ప్రభా: అమ్మా! (ప్రవేశించి మీద పడి ఏడ్చును) అమ్మా! నీవు నన్ను వదిలి ఎక్కడికి వెళ్తున్నావు?

కమల: చెప్పడం కష్టం. దారంలేని గాలిపటానికి గతి నిర్ణయంలేదు.

ప్రభా: అమ్మా! నేను బ్రతికున్నంత వరకూ నిన్ను నిరాధారను చేయను. పవిత్ర సమున్నతమైన మీ హృదయాన్ని బాధించిన నిమిత్తమైనా బ్రతుకనీ నీ పక్కడికి వెళ్లి వదు_వారక్తం ధారపోసి నిన్ను సాగుకుంటాను.

కమ: రామ రామ! ఇంక మనమిద్దరం ఒక్కచోట జీవించటమా? అసాధ్యము. ఆకలిగొన్న లోకము నన్ను, నిన్ను నిలువునా మ్రింగి నీళ్లు తాగుతుంది.

ప్రభా: అమ్మా! మన మీ లోకానికి వెరచి దూరమవటం ధర్మంకాదు. సమాజంలోని మూఢనమ్మకాలను, అనుమానపు చర్యలను నిర్మూలం చేయడంకోసం మనం మానవత పునాదిపై మందిరం నిర్మిద్దాం. నిర్మలమైన ప్రేమతత్వాన్ని లోకానికి చాటుదాం.

కమ: నాయనా! ఇదంతా ఎవరర్థం చేసుకొంటారు? ఈ నిర్దయ లోకానికి కళ్లు లేవు, హృదయంలేదు. పడగలెత్తి బుసలు కొట్టే, కాలసర్పాల విషదంష్ట్రల మధ్య ఇరుక్కుపోతావ్!

ప్రభా: ఆకాశం విరిగి మీదపడ్డా భయంలేదు. నాపై ప్రేమచే నీవు నీ జీవితాన్ని నాశనం చేసుకున్నావు. నేను నీకొరకై ప్రాణాలర్పిస్తానమ్మా!

కమ: వద్దు వద్దు. ఉన్న వెలుగు కాస్తా చీకట్లో కలిసిపోయి నా జీవితంలో ఇంకా అశాంతి ఎక్కువౌతుంది. నాయనా! ప్రభాకర్! నన్ను మరచిపో!



త్యాగం

పి. దేవయ్య

(అని వెళ్ళిపోతుంది. ప్రభాకర్ 'అమ్మా' అని పిలుస్తూ అనుసరిస్తాడు. ఇంతలో కమల మళ్ళీ ప్రవేశించి ఆయాసంతో పడిపోతుంది. జగ్గయ్య, రంగడు ప్రవేశించి పడి వున్న కమలను చూస్తారు).

రంగ: అరెరె! ఇదేంటండీ! ఇట్టా పడిపోయింది?

జగ్గ: ఆఁ! ఏమీ లేదు. మనల్ని చూచి టక్కరి చేస్తోంది.

రంగ: టక్కరి గిక్కరి కాదండీ! చక్కర తిర్గి కిందపడ్డది. ఇక్కడే వుండండి. నీళ్ళు తెస్తాను. అని వెళ్తాడు)

జగ్గ: కమలా! (కమలను తట్టి పిల్చును)

కమ: (లేస్తూ కోపభయాలతో) ఆఁ! మళ్ళీ వచ్చావా? (దూరంగా జరుగుతూ) ఎందుకొచ్చావ్?

జగ్గ: (నవ్వి) ఎందుకొచ్చానా? చేతికందిన పండు అనుభవిద్దామని. మాటాడ్తావా నా మాట వినవందుకు నీగతి ఏమైందో? ఇప్పటికైనా మించిపోలేదు. రా! నా ఇంటికి పోదాం. రాత్రికావచ్చింది. (పట్టుకో బోవును)

కమ: (కోపంతో) ఆగు ద్రోహీ! ఆడదంటే నీకింత అలుసా? భారత నారీమణులు ప్రాణాలైనా అర్పిస్తారు గాని, పాతివ్రత్యాన్ని మాత్రం వదలరు. ఇది బాగా గుర్తించుకొని ఇక్కడనుండి వెళ్ళిపో!

జగ్గ: వెర్రిగా (నవ్వి) భారతనారీమణి యట! ప్రాణాలైనా అర్పిస్తుందట! పతివ్రతాధర్మాన్ని వదలదట! ఎలా వదలదో నేను చూస్తాను. (కమలను పట్టుకుంటాడు. తప్పించుకొని పారిపోవటానికి ప్రయత్నిస్తుంది) జగ్గయ్య గట్టిగా పట్టుకుంటాడు. ఏ దారీ తోచక చెయ్యి బలవంతంగా కొరికి పట్టువిడిపించుకొని పారిపోతోంది జగ్గయ్య చేతిపై కాట్లు చూచుకొంటూ ఆవేశంలో వుంటాడు. రంగడు ఒక ఆకు దొప్పతో నీళ్లు తీసుకొని వస్తాడు.)

రంగ: (అటు ఇటు చూస్తూ) అరె కమల ఎక్కడ? (జగ్గయ్య చేతిపై రక్తం చూచి ఆశ్చర్యంతో) ఆఁ! జగ్గయ్యగారు! అయ్యయ్యో! ఇదేంటండి జగ్గయ్యగోరూ! తమ చేతిపై రక్తం. (చేతిపై నీళ్లు చల్లుతూ) కమలేనండీ. "అయ్యగారిని చెయ్యబో తే కోతయినట్లు" కమలకు బదులు జగ్గయ్య గారికే దెబ్బ తగిలింది.

జగ్గ: అప్పుడు చెంపదెబ్బ—ఇప్పుడు చేతిపై కాట్లు—దీనికి ప్రతీకారం చేస్తాను. ఉండు. (అటు ఇటు చూడగా కమల కనబడదు) కమలా! తప్పించుకొన్నా నా? మంచిది. ఎక్కడికి వెళ్తావ్! చూస్తానుగా! ఆడదానవైన నీకే ఇంత సాహసంవుంటే, మీసం వున్న నాబోటి మగవీరుడికి ఎంత పౌరుషముండాలి? (మీసం దువ్వును)

రంగ: ఏంటుండీ జగ్గయ్య గోరూ! మీలో మీరే అనుకుంటుండారు. ఏం జరిగిందో చెప్పరాదుండీ?

జగ్గ: ఏం చెప్పేది నా పిండాకూడు జరుగవలసిందంతా జరిగిపోయింది. ఇక జరుగబోయే దంతో వుంది నాటకం. మొన్న చెప్పింది (చేతితో గొంతు కోయునట్లుగ సైగ చేస్తూ) జ్ఞాపకం వుందా?

రంగ: రంగడంటే తెలీదాంటా. అన్నీ మరుస్తాడు గాని అటుంటి మాటలు మాత్రం మరువడీ రంగడు! మరి మనకు ఇత్తా నన్ఫీజు (చెయ్యి జాపును)

జగ్గ: (జేబులోనుండి కొన్ని రూకలు తీసి లెక్కపెట్టి) ఇదిగో! ఇప్పటి మూడువందలు తీసుకో. కావలిస్తే ఇంకా ఇస్తాను. భయపడకు. (డబ్బు యిచ్చును)



★ త్యాగం ★

రంగ: బాసలూ గీసలూ రంగడికి పనికి రావండోయ్! మాట ఒకటి నిక్కచ్చిగా వుంటే చాలు. నా సామి రంగా పవ! కమలనే కాదు. కమల అమ్మను కూడా కాల్చేస్తాను.

(జగ్గయ్య – రంగడు ఇరువురు వెడతారు. వీరిని అనుసరిస్తూ చాటుగా ప్రకాశంకూడ వెడతాడు.)

కమ: (ప్రవేశించి, (దుఃఖంతో ఆకాశం వైపు చూచి) పరమాత్మా! దిక్కులేనివారికి దేవుడే దిక్కని పెద్దలు చెప్పినమాట అబద్ధమేనా? రాత్రిం బవళ్లు నీ ఆరాధన చేసిన నీ భక్తురాలికిదేనా ఫలం? తలి దండ్రులను దూరం చేశావు! పెంచి పెళ్లి చేసిన వారు కూడా దూరమయ్యారు. చేసుకున్న భర్త అపవాదులు మోపి వీధిపాలు చేశారు. ఇదేనా ప్రభూ! నీ ధర్మం! నీ న్యాయం!

(ముందు రంగడు, వెనుక జగ్గయ్య వస్తూ వుంటారు. వీరి వెనుక కనబడకుండా దాగి కమలను రక్షించడానికి ప్రకాశం పిస్తోలుతో సిద్ధంగా వుంటాడు)

జగ్గ: (కమలను చూచి పిస్తోలు తీసియిచ్చి, వేలితో చూపుతూ) రంగా! అదిగో కమల! ఒక్క దెబ్బతో ప్రాణం ఎగరగొట్టు. నే నీ ప్రక్క నుంటాను.

(ఒకవైపున దాగివుంటాడు. రంగడు గురి చూస్తూ మెల్లి మెల్లిగా ముందడుగు వేస్తూ కమల కగుపడకుండా ఒక వైపున కూర్చొండి ఇటు అటు చూచి కాల్చడానికి సిద్ధపడతాడు.

(ప్రకాశం రంగడు కాల్చే సమయం చూచి వెనుకవైపునుండి రంగని మీదికి పిస్తోలు కాలుస్తాడు. రంగని చేతిలోనిపిస్తోలు క్రిందపడి ప్రేలుతుంది. రంగడు క్రిందపడి ప్రాణాలు విడుస్తాడు. జగ్గయ్య తత్తరపడి పారిపోతాడు. ప్రకాశంకూడా వెళ్ళిపోతాడు.)

కమ: (అదిరిపడి అటూ ఇటూ చూచి) ఏమిటీధ్వని? (శవము దగ్గరకు వచ్చి) ఆఁ! ఎవరు? అమ్మయ్యో! రక్తం! (క్రింద పిస్తోలు తీసిచూస్తూ) హత్య! హత్య!... ఇంతదారుణ హత్యచేసిం దెవరు?

(అటూఇటూ చూచుచుండును.)

(జగ్గయ్య సబిన్స్పెక్టరును, పోలీసును తీసుకొని వస్తాడు.)

జగ్గ: అదుగో! ఆ అమ్మాయే! అన్యాయంగా రంగణ్ని హత్యచేసింది. (ఆదుర్దాగా) ముందు ఆ చేతులోది లాక్కోండి. లేకుంటే మనల్నికూడా చంపేస్తుంది.

(ఎస్. ఐ. వెనుక దాగును.)

కమ: (పోలీసులను చూచి భయపడుతుంది.)

ఎస్. ఐ: ఏయ్! అమ్మాయ్! ముందు ఆ పిస్తోలును క్రింద పడవెయ్!

కమ: (పిస్తోలును క్రింద పడవేసి నిర్ఘాంత పోతుంది.)

ఎస్. ఐ: ఏయ్! ఫోర్ ట్వంటీ! ఆ పిస్తోలు ఇటు తీసుకురా!

420: (సెల్యూట్ కొట్టుతూ) ఎస్ సార్! (తీసుకొస్తాడు)

ఎస్. ఐ: అమ్మాయ్! నీ పేరు? (కాగితం కలంతీసి చెప్పినదంతా వ్రాసుకుంటూ) నీవీహత్య ఎందుకు చేశావ్?

కమ: (అదిరిపడి) ఏమిటి? ఏమన్నారూ? ఈ హత్య నేను చేశానా? అబద్ధం. సర్వాబద్ధం. నేను చేయలేదు. నే నేమీ ఎరుగను.

జగ్గ: బాబూ! ఇన్స్పెక్టరుగారూ! దాని మాటలు నమ్మకండి. పచ్చి అబద్ధాలకోరు.

ఎస్. ఐ: (ఏదో వ్రాయుచుండును)

కమ: ఓరీ! కిరాతకుడా! తుదకు నాపై హత్యానేరం కూడా మోపుతున్నావా? సరే, కానీ! ఎన్నటికైనా నీపాపం బ్రద్దలై నిజం బయటపడకపోదు. అన్నీ ఆ భగవంతుడే పరిశీలిస్తాడు.

ఎస్. ఐ: (వ్రాత పూర్తిచేసి) ఫోర్ ట్వంటీ! త్రీనాట్ టూ! ఆ అమ్మాయిని అరెస్టు చేశాను, కస్టడీలోకి తీసుకోండి

420: ఎస్ సార్! (ఇద్దరు పోలీసులూ వెళ్లి కమలకు చెరొకవైపునిల్చి) దొరగారి వద్దకు పదమ్మాయి! (తీసుక వస్తుంటారు. ఇద్దరు రైతులు పగ్గాలు, ములుకర్రలు చేత పట్టుకొని పొలానికివెళ్తూ కనిపిస్తారు.)

ఎస్. ఐ: (రైతులను జూచి) ఏమండోయ్! దూరందూరంగా వెళ్తున్నారు. ఇటురండి. (వణుకుతూవచ్చి చేతులు జోడించి నిల్చుంటారు) మీ పేరేమిటి?

గంగ: నా పేరు గంగయ్య.

ఎస్. ఐ: తండ్రి పేరు?

గంగ: లింగయ్య.

ఎస్. ఐ.: ఏవూరు?

గంగ: రాంపురం, బాబయ్యా!

ఎస్. ఐ: నీ పేరు? (రెండవ వానితో)

మల్లి: మల్లిగాన్ని దొరా! (వణుకుతూ)

ఎస్. ఐ: తండ్రి పేరు?

మల్లి: ఎల్లిగాడయ్యా! బాంచను.

ఎస్. ఐ: ఏ వూరు?

మల్లి: నాదీ ఆవూరే దొరా!

ఎస్. ఐ: దీనిపై మీరిద్దరూ సంతకాలు చెయ్యండి.

గంగా : } (వణుకుతూ) ఎందుకు దొరా?
మల్లి : } నీ బాంచను

ఎస్. ఐ. ఈ అమ్మాయి పేరు కమల రంగ నేవాణ్ని (పిస్తోలు చూపుతూ) దీంతో కాల్చి చంపింది.

(వణుకుతూ) అందుకు మీరు సాక్ష్యం. ఇంక మీరెళ్ళవచ్చు. కానీ కోర్టువారు సమన్లు పంపినప్పుడు తప్పకుండా రావాలి.

గంగయ్య : } వేలమాతుంటే చెప్పండి
మల్లి : } దొరగోండ్లు (వెళ్లుతురు)

ఎస్. ఐ. : ఎయ్! ఫోర్ ట్వంటీ (తీసుకొని) మీరు శవాన్ని పోస్టుమార్టంకు తీసుకెళ్ళండి. నేను ముద్దాయిని తీసుకువెళ్తాను.

420 } ఎస్ సార్!
302 }

ఎస్. ఐ. ఎయ్! అమ్మాయ్! పద స్టేషనుకు

కమ : (తెల్లబోయి) అయ్యా! నే నే పాప మెరుగను. నన్ను విడిచిపెట్టండి. భగవంతుని సాక్షిగా చెప్తున్నాను.

ఎస్. ఐ. చూడమ్మా! న్యాయం అన్యాయం విచారించడానికి కోర్టు వుంది. అక్కడ చెప్పుకో. మా డ్యూటీ మేము నెరవేర్చుకున్నాం. పద (కమలను తీసుకొని వెళ్తాడు. 420, 302 ఇద్దరు పోలీసులూ శవాన్ని ఎత్తుకెళ్తారు.)

తెర

8 వ రంగం

(సమయం ఉదయం 9 గం॥)

పేపరువాడు: ఆంధ్రపత్రికా! ఆంధ్ర పత్రికా! కమల ఖూనీకేసు పునర్విచారణా వివరాలు. వెల ఒక అణా (అటు ఇటు తిరుగుతుంటాడు.)

ప్రభాకర్ : (ప్రవేశించి గంభీరుడై) ఎయ్ పేపర్‌బాయ్! పేపరు ఇయ్యి.

(తీసుకుని చదువుతాడు.)

"కమల ఖూనీకేసు పునర్విచారణ."

"కమల అనే ముద్దాయి రంగడు అనే వాణ్ని ఖూనీ చేసిందని సెషన్సుకోర్టువారు నమ్మి ఇచ్చిన ఉరిశిక్షను రద్దుచేస్తూ, హైకోర్టు వారు కేసులో సాక్ష్యం సరిగా లేదని కమల చేసుకున్న నర్మ అపీలునో నిర్ణయించి, మరల పునర్విచారణ జరుపవలసిందని రికార్డు సెషన్ కోర్టుకు వాపసు చేశారు. ఈ కేసు తిరిగి 22వ తేదీన విచారణకు వచ్చును."

ఆఁ! నా తల్లి హత్యచేసిందా? అబద్ధం! అబద్ధం! కరుణామయమైన సాత్విక హృదయం ఒకరిని హత్యచేయగలదు అమ్మా! నీవెక్కడ? నీకెన్ని కష్టాలు వచ్చాయి! (వేగంగా ముందుకు వెళ్ళిపోతాడు.)

పేపరువాడు ఆంధ్రపత్రిక! "కమలఖూనీ కేసు పునర్విచారణ."

పురుషోత్తం: (పిచ్చివానివలె ప్రవేశించి) ఏయ్! పేపర్! ఇలారా!

పేపరు. (దగ్గరకు వచ్చి) ఏం బాబూ! పిల్చారా?

పురు: ఏదీ! ఒక పేపరివ్వు. (పేపరు తీసికొని చదువుతుంటాడు.)

పేపరు: బాబూ! పైసలు (అని చేయి చాపును.)

పురు: ఊఁ! (అని జేబులోనుంచి తీసి ఇచ్చును.)

పేపరు: (వెళ్లిపోతాడు.)

పురు: (చదివి నిర్ఘాంతపోయి) ఆఁ! కమలా! హత్యకూడా చేశావా? ఎంత ఘోరం! కట్టుకున్న భర్తను నట్టేటిలో ముంచింది చాలక ఇష్టం వచ్చినట్లు హత్యలుకూడా చేస్తున్నావా? ఓహ్...ఆడదాన్ని నమ్మకండి నమ్మకండి! అది నరరూప రాక్షసి! మగవాడి నెత్తురు తాగి పీల్చి పిప్పిచేసే మహమ్మారి! అది ఎంతటికైనా సాహసిస్తుంది ప్రక్కలోని బల్లెములా కిక్కురుమనకుండా డొక్కలో పొడిచి ప్రాణాలు తీస్తుంది

(ప్రకాశం ప్రవేశం)

ప్రకా: ఎందుకు నాయనా! ఆడదాన్నలా ద్వేషిస్తున్నావ్? నీ తల్లి స్త్రీ అన్న విషయం మర్చిపోయావా?

పురు: ఎవరు మీరు?

ప్రకా: చెప్పుడు మాటలు విని తప్పుడు త్రోవలో నడిచి చెడిపోయేవారికి బుద్ధి చెప్పాలనీ. గొప్పవారు చేసే అన్యాయాలను రూపుమాపాలని కంకణం కట్టుకున్న సాధుని!

పురు: ప్రకాశం!

ప్రకా: నేను ప్రకాశాన్ని కాదు. ఫకీరుని!

పురు: ప్రకాశం! నీవు కూడా నాకు మోసం చేస్తున్నావా? నీకు నేనేం అపకారం చేశాను?

ప్రకా: నిన్ను మించిన మోసగాడు, నిన్ను మించిన హంతకుడు ప్రపంచంలో నే లేడు

పురు: ప్రకాశం! నే నెవరికి మోసం చేశాను? ఎవరిని హత్యచేశాను?

ప్రకా నిన్ను దైవంగా ఎంచిన కమలను, తండ్రికన్న ఎక్కువగా భావించిన ప్రభాకరుని! ఏమిటి ఇది నిజమేనంటావా?

పురు: అబద్ధమంటాను.

ప్రకా: (విరగబడి నవ్వుతాడు.)

పురు: ప్రకాశం! నీవు నన్ను ఎగతాళి చేస్తున్నావా?

ప్రకా: ఎగతాళి కాదు. నీ అమాయకత్వానికి, తెలివితక్కువతనానికి విచారిస్తున్నాను. ఆ జగాలు ముంచే జగ్గయ్య మాటలు నమ్మి నీవిలా మారిపోయావు. ఎలుకల చప్పుడుకు ఇల్లు తగలబెట్టుకున్నావు జగ్గయ్య కమలా-గోపాలములపై కట్టిగట్టిన సంగతి మర్చిపోయావు ఇనంతా ఎవరివల్ల జరుగుతుంది?

(45 వ పేజీచూడండి)

అన్వేషణ

పోతుకూచి సాంబశివరావు

(గతసంచిక తరువాయి)

మేడక్రింద తెల్లటిచారతో, తెల్లటి కాళ్ళతో బొద్దుగా ఎదిగిన నల్లపిల్లి మృదువుగా అందంగావుంది. శివరాం భోంచేస్తుంటే నాలికతో పెదాలు, మీసాలు తుడుచుకుంటూ "మ్యావ్"మంటూ ఎదురుగా కూర్చునేది. శివరాంకు దీనిమీద జాలి, అభిమానం, ఆదరణ కలిగేది. ఒకరోజు రాజవ్వ వండిన అన్నం అంతా గుమ్మరించి నల్లపిల్లిని మెల్లిగా పిలిచాడు. భయంతో అడుగులు వేసుకుంటూ, "మ్యావ్"మంటూ సన్నగా కూనిరాగంతీస్తూ, బెదురుకళ్ళతో ఇటూ అటూ పరిశీలిస్తూ శివరాం వైపు నిశితంగా చూస్తూ అన్నంపోసుముందుకు వచ్చింది. చేతిలో అన్నంవేసుకుని అందిచ్చాడు శివరాం. భయంతో వెనుకంజవేసింది నల్లపిల్లి. అన్నం క్రిందవేసి దూరంగా వెళ్ళాడు శివరామ్. నల్లపిల్లి అన్నం దగ్గరగా వచ్చింది. ఒక్కొక్క మెతుకు కతికింది. శివరాం ఒకమూలగా నిశ్శబ్దంగా కూర్చుని జాగ్రత్తగా నల్లపిల్లిని పరిశీలించసాగాడు. తన ఒంటరితనంవల్ల ఇంట్లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఎలుకలకు భయంగొలిపేలా ఈపిల్లి సహవాసం తనకు కొంచెం అండగా ఉంటుందనుకున్నాడు.

అన్నంపూర్తిగాతిన్న నల్లపిల్లి విశ్వాసంగా శివరాం వైపు చూస్తూ ఠీవిగా కూర్చుంది. శివరాం ముందు గదిలోకినడిచాడు. నల్లపిల్లి అతన్ని అనుసరించింది. శివరాం పక్కమీద ఒరిగాడు బద్ధకంగా. నల్లపిల్లి గదిలో ఒకమూల ముడుచుకుని పడుకుంది. అలమరు తలుపు గాలికి కిర్రుశబ్దంతో "ఏం చేస్తున్నావ్!"అంటూ శివరాంను పలకరించింది. తలుపులు విచ్చుకున్న అలమరులో గాలికి పుస్తకాల పేజీలు కదిలి "నన్ను చూడమన్నట్లు" రెపరెప ధ్వనులు చేస్తూ అలజడిచేశాయి. కిటికీలోంచి వచ్చే శీతగాలికి గోడకు తగిలించిన కేలండర్లు బాధపడుతూ దబదబ మొత్తుకుంటున్నాయి. గడియారం టిక్కుటిక్కు ధ్వనులతో, గదిలో ఎగిరే పిచ్చుకల "చుప్ చుప్" కూజితాలకు తాళం వేస్తోంది. నల్లపిల్లి ముడ్డకప్పుకుని విశ్రాంతి తీసుకుంటున్న రేడియోవైపు తల నిగిడ్చి త్రిప్పుకుంటూ వయ్యారంగా పరీక్షిస్తోంది. ఉపయోగం లేక శూన్యంగావున్న కుర్చీలు విశ్రాంతితీసుకుంటున్నాయి.

పుస్తకం చదువుదామని అలమరులోంచి ఒకటి తీశాడు. రెండు పేజీలు చదివినా ఏమీ అర్థంకాలేదు. మనస్సు మరో ఆలోచనలతో కదులుతోంది. మనస్సు ఆలోచనలతో ఎదురీత ఈదడం ఇష్టంలేక పుస్తకం మూసేశాడు శివరాం. బ్రతుకులో ఆనందం ఏవిధంగా సంపాదించుకోవాలో అర్థం కాలేదు శివరాంకు. జీవితంయొక్క పరిపూర్ణత్వం, కోరికపొందడం, కోరిక సిద్ధిని అందడంలోనే వుందనిపించింది. కోరికలు సిద్ధించనపుడు అసంతృప్తి నిండి బ్రతుకులో చీకాకు, ఆవేదన హెచ్చుతాయి. ఏ జీవికైనా అనురాగాన్ని అందుకుని, ప్రతివాదంగా అందిచ్చే మరోజీవి లభించినప్పుడే మనశ్శాంతి లభిస్తుందనిపించింది శివరాంకు. పిచికలు రెండు కిటికీలో నిలుచుని ముక్కుపుటాలతో ముద్దు పెట్టుకుంటూ, చలిగాలికి ఈకలశరీరం గుజ్జుగా విదుల్చుకుంటూ, "చుప్ చుప్" ధ్వనులతో ఏవో సరసాలాడుకుంటున్నాయి. ఆకర్షించి, అలరించి, అనురాగాన్ని రెచ్చగొట్టిన జీవియొక్క సాన్నిహిత్యం లభించనపుడు, అందుకు ప్రాతినిధ్యం వహించడానికి మరేజీవి పాటుపడినా వ్యర్థమనిపిస్తుంది. సాంఘిక కార్యక్రమాలలో ఎన్నోతరగతుల వ్యక్తులతో పరిచయం స్నేహం కలిగినా, హృదయం విప్పుకుని మనఃక్లేశం విపులంగా చెప్పుకోదగిన స్నేహితుడెవరూ శివరాంకు కనిపించలేదు. మనసిచ్చి మాట్లాడే స్నేహితుడు, హృదయమందిచ్చి ప్రేమించే యువతి మనిషికి లభ్యమవడం నిజంగా అదృష్టమనిపించింది శివరాంకు. ఆ అదృష్టం తనకు లేదనే వ్యథతో ఏడ్చాడు శివరాం.

తలుపు చప్పుడయింది. "పోస్టు మేన్" పలకరించాడు. మనియార్డరు అందిచ్చాడు పదిరూపాయిలకు. సంతకం పెట్టి సొమ్ము తీసుకున్నాడు శివరాం. వెన్నెల్లో ఉద్యానవనంలో రాతి తిన్నెపైకూర్చుని తెల్లని వస్త్రాలు ధరించి మల్లిపూవులా మెరుస్తున్న ఒక స్త్రీ విరహవేదనతో ప్రియుడికై నిరీక్షిస్తున్న దృశ్యం చిత్రించి పత్రికకు పంపాడు శివరాం. అచ్చయింది. పారితోషికం వచ్చింది. పత్రికలో యింకేమున్నది పరిశీలించి చదవలేదు. పది రూపాయినోటు మడతపెట్టి పర్సులో పెట్టేశాడు శివరాం. భారంగాఉన్న పర్సు జేబులో కుక్కేశాడు.

తెరిచి ఉన్న అలమరు తలుపు క్రింది అరలో చిందరవందరగా పడి ఉన్నాయి అనేక చిత్రాలు, అనేక భంగిమల్లో, ఆకారాలు వివిధవర్ణాలతో, చిత్రించిన రాణి చిత్రాలు ఆ గుట్టలో పడి ఉన్నాయి. రాణితో స్నేహం పొందకపూర్వం, పెళ్ళిపందిరిలో జనం హడావుడి, పూలదండలు వేసుకుని ప్రేమ దృష్టులతో సిగ్గుదొంతరలతో చూసుకునే భార్యాభర్తలు, పయగత్తే కుక్కపిల్ల, మాతృత్వం, వాత్సల్యం పొంగారు కన్నుల్లో తొణికిసలాడిస్తూ చీరచెరగు ముడతల్లో ముడతగా ముడుచుకున్న పాపకు స్తన్యమందిచ్చేతల్లి, రైలు వంతెన క్రింది చీకటిదారుల్లో రక్షణపొంది నీరసంగా శయనిస్తూ బాటసారుల దయకోసం తెరిచిన డబ్బా కలిగిన భిక్షుకుడు, ఉయ్యాల మంచంమీద దూమాలు కుడుతున్న శారద, వివిధ చిత్రాల్లో కనిపించారు. తన మనస్సు హరించిన ఆ రూపాలను, తాను హృదయంలో మనసార ఆరాధించే ఆ రూపాలను అగ్నిదేవుడికి ఆహుతిచేసి, మసిగామార్చి, శూన్యం చూడమంటే శివరాంకు దుఃఖం కలిగింది. అభిమానం, ప్రేమ చూరగొన్న వ్యక్తులు ఏ కారణంవల్లనైనా దూరమైపోయినా, వారి ప్రతిబింబాలుగా ఎదురుగా కనిపించే ఫోటోలు, దృశ్యాలు మనస్సుకు కొంత శాంతి ఆనందం కలిగించి ఆవేదన అణచగలవనుకున్నాడు. రాణికోసం తాను చిత్రించిన పెద్ద బొమ్మ రాణి తీసుకుపోలేదు. నాలు మేకులు తీసి, రాణిచిత్రం గోడకు కొట్టాడు. తన్ను తిరస్కరించిన రాణిముఖం ఎదురుగా కనిపించగానే హృదయంలో అణగి చిన్న అలలుగా కదులుతున్న ఆవేదన ఉబికి, కెరటాలు పెద్దవి చేసుకుని వరదల్లా పొంగింది. శివరాంకు చీకాకు కలిగి మేకులు పీకి రాణిచిత్రం అలమరులో యితర చిత్రాల మధ్య దూర్చి మూసేశాడు.

శివరాం వీధిలోకి చూశాడు. ఎదురుగా ఉన్న గుడిసెల మధ్య ఒక యిత్తడి బింద

కుంపటిమీద రగిలిస్తు, ప్రక్కనే బాల్చీలోని నీళ్ళల్లో డబ్బాలు కడుగుతూ, బీడీ కాలుస్తూ "ఛాయ్!" అని అరుస్తూన్నాడు ఒకడు. చుట్టూ మూగిన కూలీలు గుడిసెల్లో నివసించే నీచ జాతులు అర్ధణా యిచ్చి టీ త్రాగుతున్నారు. పెళ్ళాడే బొమ్మలా చీర కట్టుకుని, ముదురు ముఖంతో ఒక మరుగుజ్జు వనిత వీధిలో వారగా పెట్టిన చిన్న కిళ్ళీ కొట్టులో కూర్చుని బోనులో బంధించిన ఎలుకగొడ్డులా పొట్టి చేతులతో తమాషాగా తమలపాకులకు సున్నం రాస్తూ కిళ్ళీలు తయారుచేస్తోంది.

వివిధ వ్యక్తులు తమకు ఉచితమైన వ్యాపారాలలో నిమగ్నులై కాలం గడుపుతూంటే, సర్వకార్యాలు త్యజించి ఒక స్త్రీ గురించి మనో వ్యాకులతతో పోమరగా కాలం గడపడం బహుశా మూర్ఖత్వ మనిపించింది శివరాంకు. ఇంట్లోకిపోయి తలుపులు బిగించుకున్నాడు శివరాం. నల్లపిల్లి యథాస్థానంలో చలనం లేకుండా అర్ధనిమీలిత నేత్రాలతో విశ్రాంతి తీసుకుంటూ ఆవలించింది. ఇంట్లో కనిపించిన ఒక్క స్నేహితుడితోనైనా కాలం గడపడం మంచిదని పిల్లి దగ్గరజేరి ఒంటిమీద నిమిరాడు శివరాం. ఒళ్ళు విదిలించుకుని, కండరాలతో బొచ్చు శరీరన్ని మెలికలుగా త్రిప్పి "మ్యావ్" మంటూ లేచి నిలుచుంది పిల్లి యజమానికి గౌరవసూచకంగా. పిల్లి నెత్తుకుని ఒడిలోకి తీసుకున్నాడు శివరాం. పిల్లి గోళ్ళు పరిశీలించాడు. మెత్తటి పాదాల అడుగులు తడిమాడు. మీసాలు మెలివేశాడు. తోకను ఆడించాడు. నల్లపిల్ల నాజూకుగా నాగరికంగా శివరాం ఒడిలో ముడుచుకుని కదలలేదు. ప్రక్క మీద పడుకుని ప్రక్కను వదిలేదు పిల్లిని. కాళ్ళు ముడుచుకుని పిల్లి "మ్యావ్" మంటూ శివరాం శరీరం నాకింది. గూటిలోని బిస్కట్లు తీసి క్రింద పడేశాడు శివరాం. నల్లపిల్లి మంచం మీదనుంచి క్రిందకు దూకి బిస్కట్లు తినేసింది. మళ్ళీ ఆశగా శివరాం వైపు 'మ్యావ్' మంటూ చూసింది. బిస్కట్లు అయిపోయాయంటూ చెయ్యి త్రిప్పి సంజ్ఞ చేశాడు శివరాం. నల్లపిల్లి ఆ సంజ్ఞ అర్థం చేసుకుందో లేదో కాని మంచంమీద కూర్చున్న శివరాంబడిలోకి ఎగిరి దుముకింది. తండ్రి కెదురువచ్చి ఎత్తుకోమనే పాపమీద ఆప్యాయత పొంగ్పొయినట్లు, శివరాం నల్లపిల్లిని బాహువుల్లో మెత్తగా బంధించి ముద్దు పెట్టుకున్నాడు

తలుపు చప్పుడయింది. నున్నటిబట్టతల, పొడుగాటి బలిష్టమైన శరీరం. తెల్ల పంచె, చారల చొక్కాలో ఒక బుట్టపుచ్చుకుని మేడక్రింద లాండ్రీ యజమాని నిలుచున్నాడు. మేడక్రింది దుకాణదారులతో శివరాం యింతవరకూ పరిచయమే కలిగించుకోలేదు. తాతయ్య తల్లి ఉన్న రోజుల్లో పేరిశాస్త్రి చలువబసైవల్ల కుదిరిన చాకలే బట్టలుతుకుతున్నాడు శివరాంకు, ప్రథమంగా తన అవసరంపడి తలుపుతట్టిన ఆ బట్టతల లాండ్రీ యజమాని శివరాంకు కొంత ఆశ్చర్యం కలిగించాడు.

క్షమించండి సార్...మిమ్మలని పిలిచి నందుకు బొగ్గులు అయిపోయాయి... ఒక బుట్టెడు బొగ్గులు బదులు యిస్తే రేపు వాపసుచేసేస్తా...చేతిలో డబ్బులేక తప్పనిసరిగా మిమ్మలిని ఈ వేళ అర్థిస్తున్నాను... ఇస్త్రీ చెయ్యవలసినబట్టలు చాలా ఉన్నాయి. మరేలా అనుకోక...! దీనంగా నవ్వాడు లాండ్రీ యజమాని. ఆ నవ్వుతో పెదాల మధ్యనుంచి తొంగిచూస్తున్న ముందు పళ్ళ వరుసలో బంగారు రంగుదంతాలు రెండు మెరిసాయి. ఆ ముఖంలో నిశ్చింత, నిర్లక్ష్యం స్ఫుటంగా కనిపించినా, అవసరం తీర్చుకోవాలనే ప్రాపంచిక చింతతో కూడి నదైన్యం మాత్రం స్ఫుటంగా ప్రతిబింబించింది.

"మీ పేరు!"

'జనార్దనం!"

శివరాం; జనార్దనం చిన్న కోరిక కాదనలేకపోయాడు. వంటింట్లోకివచ్చి డ్రమ్ములో ఉన్న బొగ్గులు తీసుకోమన్నాడు. జనార్దనం బుట్టనిండా బొగ్గులు నింపుకున్నాడు. నల్లపిల్లి శివరాం వొళ్ళోపదిలంగా కూర్చుని చెవులు రిక్కించి జనార్దనంవైపు చూసింది పరీక్షగా. బంగారు రంగుదంతాలు మళ్లీ బయలుపరుస్తూ జనార్దనం కృతజ్ఞతతో నవ్వాడు. శివరాం ముభావంగా ఊరుకున్నాడు.

జనార్దనం జీవితం ఎటువంటిదో. మేడకు క్రింద ఎదురుగా గుడిసెల్లోనివసించే బీదవాళ్ల కష్టసుఖాలు ఏమిటో, అనే ఆలోచన శివరాంకు కలిగింది. పుష్కలంగా ధనం సంపాదించుకుంటూ సర్వసౌఖ్యాలు కల పెద్ద మేడలో నివసిస్తూ, ఒక స్త్రీ సౌఖ్యం లేదని వేదనపడే తనకూ మేడక్రింద అసహ్యాకరమైన అనారోగ్యవంతమైన వాతా వాహ్యాళికి పోవాలనిపించింది శివరాంకు. స్నానాలగది చేరి ముఖం రుద్దుకున్నాడు. వరండాలో పేర్చిన కుండీల్లో యీ మధ్య ఒక్క మొక్కా పుష్పించలేదు ఒకకుండీలో పాతిన తీగ వాడిపోయి ఎండిపోయింది. శివరాం ఆ లత పెరికిపారేశాడు. దాసీ రాజవ్వ తలుపుకొట్టింది. తలుపుతీయగానే పొరుగింటి గృహిణులు నిర్లక్ష్యంగాఎక్కువ వండి పారేసిన అన్నం, గిన్నెలో పదిలపరుచుకుని ప్రత్యక్షమయింది. యజమాని వీధిలోకి పోతూండడం గమనించి, అంట్లతోమాలని కంగారుగా లోనికి నడిచింది. "ఈ వేళ పని చెయ్యక్కర్లేదు... రేపు ప్రొద్దున్న రా!" ముభావంగా తలవంచుకుని అజ్ఞాపించాడు శివరాం.

సమాధానం చెప్పడానికి భయపడే ఆదాసీ వల్లవదనంలో ఆశ్చర్యం గోచరించి, కదలలేని పెదాలమధ్య బిగుసుకుపోయింది. గిన్నె చంకను బెట్టుకుని, కాలి మట్టెలు టకటక చప్పుడు చేసుకుంటూ మౌనంగా కదిలిపోయింది రాజవ్వ.

"మిస్టర్! శివరాం!"అంటూ రాజారావు అరుస్తూ నవ్వుతూ తుపానులా లోపలికి వచ్చాడు.

మెల్లిగా అంగలు వేసుకుంటూ, పొడుగాటి చేతులు ఆడిస్తూ, పకపక నవ్వుతూ "ఏం మిత్రమా,...ఏమిటి విశేషాలు......ఏమంటోంది ప్రపంచం... నిన్ను చూడగానే "దాసీ యజమాని సంవాదం" అనే గ్రంథం వ్రాయాలనిపిస్తోంది." పకపక నవ్వాడు చక్రవర్తి శివరాంయింట్లోంచి బయటికి వచ్చిన దాసీని గమనించి.

"ఈ వేళ ఆఫీసు మానేశావేం? రాజారావు ప్రశ్నించాడు.

శివరాం మౌనంగా నవ్వాడు.

"విరహ వేదనా?" ఛలోక్తి విసిరాడు రాజారావు మామూలుధోరణిలో. "ఒక్కొక్కసారి ఆ బాధలో ఏ పని చెయ్యబుద్ధిపుట్టక ఆఫీసుకు సెలవుపెట్టి యింట్లోఊరికె కూర్చోవాలనిపిస్తుంది." రాజారావు నవ్వాడు.

"మనవాడికి ఎటువంటి నౌకర్లను పెట్టుకోవాలో కూడా నేర్పాలి స్వామీ... పెద్ద మేడ, ఒంటరి బంగళా,...సర్వ సదుపాయాలు ... నేనైతే నా జీవితమే క్రొత్త రీతుల్లోనడిపేవాడిని......"పకపకనవ్వాడు చక్రవర్తి.

ఆఫీసుకాయలో బయలుదేరి యిలా వచ్చాం.... నువ్వు సెలవులోవున్నావని తెలిసి...నీకు సభలు-సమావేశాలు ఉన్నా...



చిత్రం : జె. రామమోహాన్, నర్సరావుపేట.

అన్వేషణ

ప్రయత్నలోపం చెయ్యకూడదని నీ యింటి ముందు దిగాం... ఈ వేళ నా జన్మదినం—!" రాజారావు నవ్వాడు కులాసాగా.

"ఈ జన్మదినాన్ని నీ సాంగత్యంలో పర్వదినంగా మార్చాలని బాబుగారి ఉద్దేశ్యం!" పకపక నవ్వాడు చక్రవర్తి.

మనోవ్యథలో కుమిలే తనకు అయాచితంగా వచ్చి ఆనందం కలిగిస్తామని అంటున్న స్నేహితులవైపు అభిమానంగా చూశాడు శివరాం...... నగరంలో అడుగు పెట్టాక వివిధ కార్యకలాపాల పేరుమీదుగా ఎటువంటి వ్యక్తులతో మసిలినా, మనశ్శాంతి, హృదయానందం ఇచ్చిన నిజమైన స్నేహితులు చక్రవర్తి, రాజారావే అనిమాత్రం గుర్తించాడు శివరాం. జీవిత ప్రవర్తనల్లో, మన స్తత్వాలలో విభిన్నత పొసగుతున్నా, ఒకవిధంగా అభిమానం, ఆప్యాయతే ఆధారంగా వారితో తన హృదయం సమన్వయం పొందిందని గ్రహించుకున్నాడు శివరాం. అందుకే ఎటువంటి కష్టంలో, బాధలో వున్నా, రాజారావు, చక్రవర్తి కనిపించగానే శివరాం కు మనస్సులో కొంత సేదదీరినట్లు అనిపిస్తోంది,

ముగ్గురినీ ఎక్కించుకుని కారు సికింద్రాబాదునగరమధ్యంలో విడిచి వెళ్ళిపోయింది. సరోజినీదేవిరోడ్డులో పెద్ద బంగళాలో ప్రవేశించారు. కాంపౌండులో పూలమొక్కలు వచ్చే అతిథులకు స్వాగతమిస్తున్నాయి. ఒక కర్రచెక్కల గదిలో చేరారు ముగ్గురూ. ఎర్రకాన్వాసుగుడ్డతో మెత్తటి నాల్గుకుర్చీలు ఒక అందమైన పలక టేబిలు చుట్టూ అమర్చబడాయి. టేబిలుమీద సిగరెట్టు నుసి రాల్చుకునే "యాష్ట్రే", ఉప్పు, మిరియప్పొడితో నిండిన చిన్న సీసాలు ఉంచబడాయి. ఆ గదికి యిరువైపులా కట్టిన పువ్వుల గుడ్డతెర ఎలక్ట్రిక్ ఫేను గాలిలో ఊ తొందిపోయింగా. రేడియో లలిత సంగీతం పాడుతోంది.

"ఈవేళ చేతిలో ఒక వందరూపాయల నోటు ఉంది...అది మీకు అంకితం ... ఏం కావాలి?..." రాజారావు నవ్వుతూ అడిగాడు.

"మిత్రమా !... యీ ప్రదేశంలో దిగులుగా కూర్చోవడానికి కాదు మనం వస్తా... సరదాగా గడపాలి...సరదాగా మాట్లాడాలి! నీ మనస్సులో దిగులంతా పోతుంది ఒక్క గుక్క నోట్లో పోసుకుంటే..." చక్రవర్తి శివరాం భుజం తట్టి కుదిపాడు.

నరాలబిగువు సడలించి. తెలియని భావనల్లో, ఒళ్ళుమరిచే తేలిక సుషుప్తిలో

మనస్సు గడిపితే కొంతశాంతి లభిస్తుం దనుకున్నాడు శివరాం.

"మారిపోయాను మిత్రమా ... మారి పోయాను ...ఈవేళ మీరేం చెయ్యమంటే అది చేస్తాను!" నవ్వాడు శివరాం.

"ఆc!" రాజారావు,చక్రవర్తి హాస్యంగా ఆశ్చర్యముతో నోరు ఆవలించారు.

"బోయ్!" అరిచాడు రాజారావు.

మూడుగ్లాసుల్లో బ్రాందిపోసి, సోడా తో ప్రత్యక్షమయ్యాడు సర్వర్. బలవం తంగా కార్కులు సోడాబుడ్లకు ఊడదీ శాడు. ఉప్పొంగే హృదయావేశంలా సోడా నీరు బుడ్డి మూతిలోంచి పొంగిపొర్లింది. గ్లాసుల్లో సోడా నింపాడు. లేతపసుపు పచ్చరంగులో బంగారుతీగలు కరగించిన ద్రావకంలా బ్రాంది కనిపించింది. భగ్నమైన కోరికలు ప్రతినిమిషం హృదయాన్ని వేధించి కలచివేస్తున్నట్లు బ్రాంది గ్లాసులో బుడగలు క్రిందికి పైకి ఎగురుతున్నాయి. కర్రలగది తెరమీది పువ్వులు విలాసవతియైన స్త్రీ చిలిపికన్నుల్లా మనస్సు గాదరగొడు తున్నాయి. కారంచల్లిన ఉడుకు ఆలు గడ్డలు, టమాటాముక్కలు, ఉల్లిపొరలు, సెనగవేడిపకోడీలు, కోడిగ్రుడ్డు అట్లు ప్లేట్లలో ఎర్రగా ఘుమ్మని వాసనకొడుతూ ఆకలి పొట్టల్లో జఠరరసాన్ని స్రవింపజేస్తు న్నాయి. రాజారావు తన బ్రాంది గ్లాసుతీసి తక్కిన గ్లాసులతో టిక్కుమనిపించాడు. చక్రవర్తినాలిక మెలికలు తిరుగుతోంది ఆకలితో. అతనిపొట్ట ముడుతలు సాగదీసు కుంటూ పెద్దది కావడానికి ప్రయత్నిస్తోంది.

"జీవితంలోని బాధలు మరిపించి, ఒక క్షణమైనా నిజమైన మనశ్శాంతి అందిచ్చే ద్రావకమా!...నీకు నమస్కారం!" చక్రవర్తి బ్రాందీగ్లాసు ఎత్తి విద్యుద్దీపంవైపు చూపి నటకుడిభంగిమలో నమస్కరించాడు,-కోమటి చీకటిపడగానే విద్యుద్దీపం వెలిగించి నమస్కరించినట్లు.

"ఆశించిన వస్తువు జీవితంలో లభించ నప్పుడు ఏదోవస్తువు దానిస్థానే తీసుకుని ఉపయోగించుకుని ఆనందించలేము. ఆశించిన వస్తువు దూరమైపోయి ఆనందాన్ని భగ్నం చేసినప్పుడు నిండు జీవితాలను భగ్న హృదయాలతో హత్యచేసుకోలేముకనుక, జీవితాన్ని నిర్లిప్తత్వంగా ఏదోవిధంగా గడిపేస్తాము...అటువంటప్పుడు సంకుచితదృష్టితో సంఘం, మనం జీవితం ఎలా గడుపుతున్నామని అనవసరమైన పరీక్షచేస్తూ వేధిస్తే, చివరకు సంఘాన్నే లెక్క చెయ్యం..." మత్తుద్రావకం కలిగించే తేలికమనస్సుతో ఉపన్యాసం సాగించాడు రాజారావు.

"ప్రతీ మనిషి జీవితం అతడి కర్మ ననుసరించి నడిచిపోతుంది...జీవితంలో అందరి వలెనే సర్వాంగసౌష్ఠవంలేదని కుమిలే అంగవిహీనుల వ్యధకు అంతేముంటుంది... ఉన్న పరిస్థితుల్లో కృత్రిమంగానైనా ఆనందం పొందడంలోనే జీవితవిశేషం యిమిడిఉంది!" చక్రవర్తి నీరసంగా నవ్వాడు.

వారిద్దరి పెదాల చిరునవ్వులమధ్య కృత్రిమంగా నీరసంగా వెలిగే నవ్వుల్లో కూడా అగాధమైన భగ్నగాథలు నిండిఉన్నాయని గుర్తించాడు శివరాం.

కొంత నిజం, కొంత కల్పనచేసి, ఒక స్త్రీ మీద తనకు ఏర్పడిన అనురాగం, రూపొందిన భగ్నపరిస్థితులు నివేదించాడు శివరాం స్నేహితులిద్దరికీ.

"నా భార్య ఉత్తమురాలు...చదువు లేదు...నన్ను అర్థంచేసుకొనే ప్రయత్నించదు...తిరిగి తిరిగి అలిసి యింటికి వెడితే ఎక్కడ తిరిగేరని ప్రశ్నిస్తుంది,... ఏ సమాధాన మిచ్చినా తృప్తిపడదు. ఆఫీసు వేళల్లో తప్ప తక్కిన సమయాల్లో తనవెంట ఉండమంటుంది?...లేకపోతే ఏడ్పులు, సాధింపులు.గయ్యాళితనం, కోపగింపులు... సంసారం రోత అనిపిస్తుంది ఒక్కొక్క సారి...ఒక క్షణం యింట్లో ఉండె బుద్ధి పుట్టదు...తప్పనిసరిగా ఒక భార్య ఉండాలని ఎవరైతేనేం అని ఒక పల్లెటూరి పిల్లను పెళ్ళిచేసుకున్నా...నా మొదటి భార్య ఎంతో అందగత్తె...దగ్గర సంబంధం... ఆమెను యిష్టంలేకుండా నాకు ముడి పెట్టారు...నాకు డబ్బుకు లోటులేదు... సర్వవిధాల సంతోషపెట్టాలని ప్రయత్నించాను...ఎప్పుడూ దిగులుగా దీనంగా కూర్చునేది...నన్ను చూసి అసహ్యంతో భయంతో దూరంగా పోయేది...ఆమె అంటే విపరీతమైన అభిమానం, ప్రేమ పెరిగిపోయింది... ఏదికావలసినా చేస్తానన్నాను...పుట్టింటి దగ్గర యున్నప్పుడు మరో మేనమామ కొడుకుతో సంబంధం ఏర్పరచుకుంది...ఆ మేనమామకొడుకు మా యింటవీధిలో తిరగడం ...ఆమె కిటికీలోంచి చూచి ఏడ్వడం... మా అమ్మ చాలాసార్లు చూసింది...కోడలును హింసించింది...నేను ఒకరోజు దీర్ఘంగా విశాలదృష్టితో నిర్మలంగా ఆలోచించాను. ఆమెను ప్రేమించిన మేనమామ కొడుకుయింటికి పంపేశాను ... దానితో నాకు మనస్సు వికలమైపోయింది...ఏదో ఆత్మసంబోధన కలిగింది...నాల్గు సంవత్సరాలు ఒక్క వస్త్రంతో దైవప్రసాద-భజనంతో తీర్థయాత్రలు చేశాను వైరాగ్యంతో...యింటికి వచ్చి మనస్సు కరడు చేసుకుని తిరిగి పెళ్ళిచేసుకున్నా...చితికిపోయిన హృదయం జీవితంలో తిరిగి అతుక్కోడం చాలా కష్టం!" రాజారావు నిట్టూర్పుతో పూర్తిగా కాలిపోయిన సిగరెట్టును "యాష్ట్రే" లో వేశాడు. గ్లాసులో మిగిలిన బ్రాందీ ఒక్క గుక్కలో త్రాగేసి పెదాలు చప్పరించాడు బాధగా తల వంచుకుని.

(ఇంకావుంది)

సావిత్రి గ్రహించని సత్యం -

వాసిరెడ్డి

బి.యే. ప్యాసయింది సావిత్రి. లెక్కలు బి.యేలో ఆపిల్లకి ఫస్టుక్లాసువచ్చింది. తండ్రి పరంధామయ్యకి ఇంతకంటే గర్వం కాని మరో వ్యాపకంగాని లేదు. తల్లి బంగారమ్మమాత్రం "ఎంతట ఓ అయ్యచేత దీన్ని పెడదామా" అని ఉవ్విళ్లూరేది. అందులోకి ఆ ఒకఆయన ఎవరో పరాయివాడు గాకుండా మేనలుడు సత్యమే అయితే ఎంతో బాగుంటుందని ఆవిడ అభిప్రాయం. కాని ఆమె నోరు మెదపలేదు. ఆయింట తల్లి ఒక్కర్తే ఒక్కపక్షం—తండ్రీ కూతుళ్లిద్దరూ ఒక పక్షం. బంగారమ్మ బి. ఎ. అవకపోవడం చేత; ఆవిడా; ఆవిడతోపాటు ఆవిడ పుట్టింటి వంశంఅంతా ఎడ్డిమనుష్యులని తీర్మానిస్తూ వుంటారు పరంధామయ్యగారు అవకాశం దొరికినప్పుడల్లా.

సావిత్రికి ఏంతోచేదికాదు. శెలవులు కావడం ఒకటి, రెండోది పూరికె విసుగు వచ్చిడం! ఎవర్నయినా ఉడికించడం— అందం చందం డాబూ దర్పం ప్రదర్శించి ఎవర్నైనా అల్లరిపెట్టడం గారాలపిల్ల సావిత్రికి యిష్టం! ఈ హాబీలు అంతగా తీరలేదు.

ఇంట్లో అమ్మమాత్రం లోకువ. తండ్రి సరేసరి. వూళ్ళో ఎవరెవరు గనుక!

పోనీ మావయ్యగారి వూరువెడదాం అనిపించింది. అది పుత్తపల్లెటూరు. మావయ్యా, అత్తయ్యా వాళ్ళకొడుకు సత్యం ఎడ్డిమనుషులు! ఇవి సావిత్రికి తండ్రి అవకాశం కలిగినప్పుడల్లా నూరిపోసిన విషయాలు. అందుచేతనే సావిత్రికి అవూరు వెళదామనిపించింది. 'కాకులమధ్యకి వెడితేనే హంసకి రాణింపు' అనుకుంది.

రైలు ఆగుతూవుండగానే బోర్డుకోసరం చూసింది సావిత్రి. అసలు స్టేషనే నిర్మానుష్యంగావుంది. సావిత్రి దిగిందో లేదో రైలు కూసింది. ఆమెకి ఎవరిమీదో తెలీకుండా కోపంవచ్చింది. తన హోల్డాలు తానేదింపుకోవడంకన్నా తలవొంపు యింకొకటి లేదు.

వెళ్ళిపోయిన రైలుకేసి కసిగాచూస్తున్న సావిత్రి, "కొంచెం ఆలస్యం అయ్యింది సావిత్రీ, పాడుయెద్దులు కొత్తజేసేయి!" ఆ మాటలు వినిపించి వెనుదిరిగింది. దాంతో ఆమెప్రాణం తెప్పరిల్లిందిగానీ, ఆ భావాన్ని దాచేసి, వచ్చినవ్యక్తిని కొత్త అటువాళ్ళకేసి చూసినట్టు చూసింది.

'మీరు' అందామా 'నువ్వు'అని పిలుద్దామా అని చూసి; పంచే బనీనులాంటి చొక్కా చూసి "నువ్వు మామయ్యగారి సత్యానివా" అని అడిగింది. "మరిచిపొయ్యేవన్నమాట!" అన్నాడు సత్యం నొచ్చుకుని, చిన్నబుచ్చుకుని.

సావిత్రిని సత్యం చాలా ఆప్యాయంగా చూసేడు. హోల్డాలు బండిలో పడేయబోతూ "ఎక్కగలవా జాగ్రత్త" అని అడిగి, కచ్చితంగా ఆపిల్లకి ఎడ్లబండీ ఎక్కడం రాదని గ్రహించి; హోల్డాలు క్రింద పడేసి 'దీనిమీద కాలేసి ఎక్కు" అని చెప్పేడు.

ఇంతలో స్టేషనుమాష్టరు సత్యాన్ని పలకరించేడు. "మా అత్తయ్య కూతురు సావిత్రి" అని, చెప్పి, మళ్ళీ చటుక్కున జ్ఞాపకం తెచ్చుకొని "బియ్యే ప్యాసయ్యిందండీ మాష్టారూ...అందుకే రెండెడ్ల బండీ ఎక్కడం రాదు!' అని నవ్వేడు సత్యం.

బదులుగా స్టేషనుమాష్టరూ కూడా వయసు మళ్ళిన నవ్వు ఒకటి నవ్వి తనపనిలోనిమగ్నుడయిపొయ్యేడు. సత్యం చిలిపితనం చమత్కారం సావిత్రి మెచ్చుకోలేదు. బి. ఎ. ఫేలయి వుడుక్కున్నాడనుకుంది.

"బండివాడివి నువ్వేనా, యింకా ఎంతదూరం వెళ్ళాలి?" - చాలా సిన్సియర్ గాఅడుగుదామనుకున్నా సావిత్రి, గొంతులోఎక్కసక్కెం ధ్వనించింది. "చిత్తం" అంటూ సత్యం ఛంగున బండిమీది కెగిరి ఎద్దుల్ని అదిలిస్తూ "ఎనిమిది మైళ్ళు వెళ్లాలి"అన్నాడు.

చనువుగా మధ్య మధ్య కుశల ప్రశ్నలు వేస్తూ హుషారుగా వున్నాడు సత్యం. బండిలో గడ్డిమీద, మళ్ళిమీద కూర్చునట్లు కూచున్నది సావిత్రి. "నేరకపోయి వచ్చేనురా!" అన్నట్లు మొహం పెట్టుకుంది.

మువ్వలు గలగలమని ఎద్దులు పరిగెడుతూ వుంటే-సత్యం ముంగురులు మొహాన పడి నృత్యం చేస్తూ వుంటే-నీరెండలో చుట్టూతా పచ్చని చెట్టూ చేలూ ఎంతో అందంగా వెలిగిపోతూ ఉంటే...అంత ఆహ్లాదకరమైన ప్రయాణం కూడా సావిత్రి దర్పాన్ని చెరపలేకపోయింది!...ఆ ప్రశాంతతా, పచ్చతోరణమూ, ఆమె వూహించుకున్నది గాక పోవడంచేత బలవంతంగా ఆనందం అణగ తొక్కేసింది.

మిసమిసలాడే యౌవనంలో వున్న సత్యం నిండు విగ్రహమూ, చెంపకు చారడేసి ఉన్న కళ్ళల్లో నైర్మల్యమూ, మాటలలోని నిరాడంబరమూ కూడా ఆమె అహంకారాన్ని తగ్గించ లేకపోయేయి. "పల్లెటూరి మొద్దు" అన్నమాటే బలవంతంగా మననం చేసుకుంటున్నట్లు ఆ పిల్ల అతనికేసి చూసింది.

"ఆ కోడుమీద [illegible]

తోలుకుపోటం అంటే నాకెంతో సరదా తెలుసా!" — సత్యం చెప్పేడు కాని, సావిత్రి వినలేదు. ఆమె ముభావం గ్రహించి "ఏం! సావిత్రీ! ఒంట్లో బాగా లేదా. ఇదో యిల్లు వచ్చేసిందిలే!" అని ఎద్దుల్ని అదలించాడు.

అలాగ అతడు అన్న అరగంటకి గాని ఇల్లు రాలేదు. మావయ్య యింట్లో లేడు. అత్తయ్య సుందరమ్మ ఎదురువచ్చి "ఎన్నాళ్ళకెన్నాళ్ళకమ్మా! రా! రా! ఎన్నితరవడి మేం అడగడమే గానీ నువ్వు రానూ లేదు. మీవాళ్ళు పంపనూ లేదు." అని సాదరంగా యింట్లోకి తీసుకుని వెళ్లింది.

పెద్దదేవిడీ గడప, దాటుతున్నప్పుడు సావిత్రి బొటనవేలికి తగిలింది. అంతలేసీ ద్వారబంధా లెందుకో అనుకుంది. ఇంటి ముంగిట ముగ్గులూ "ద్వార బంధం" గుమ్మాలకి రంగులూ నరీ కొట్ట వచ్చినట్లున్నాయి. ఇంట్లో ఏ ద్వార బంధమూ తలకి తగలదు. అన్నింటికీ పెద్దపెద్ద గాజు పూసల తెర్లు కట్టేరు.

సావిత్రి సుందరమ్మ వేసిన అన్ని కుశల ప్రశ్నలకీ తనకు తోచిన విధంగా జవా





పరీక్ష పేపరు కాదుకదా అనుకుంది. ఆక్కడితనికి మార్కులు రిమార్కులు యివ్వగల "మొనగాళ్లు" లేరని ఆమె ధైర్యం!

పెద్ద పెరట్లో సాయంత్రం సుందరమ్మ తులసిపూజ చేస్తున్నప్పుడు సావిత్రికి సత్యం చెల్లెలు ఒక పనిమీదెళ్ళింది. వసంత ఒక ముక్కాలిపీట తెచ్చి వేసి "కూచో వొదినా" అంది. సావిత్రి కూచుంది.

"ఆకాశంనిండా పేదరాశి పెద్దమ్మ కుంకమూ పసుపూ ఎంతేసుకుంది వొదినా! చూస్తు"— వసంత ఏదో కొత్తవింత చెపుతున్నట్లు వేలె త్రిమాపించింది సావిత్రికి.

"ఎవరు చెప్పారు నీకు. నే చెబుతా విను. తెలుగే అలాగ "స్కేటర్" అయ్యింది"— సావిత్రి గర్వంగా చెప్పి విపులంగా చెప్పేదనుకుంది. "నువ్వేం మాటాడుతున్నావో ఆ భాష నాకు తెలీద"న్నట్లు కళ్లింత చేసుకుని వసంత కిమ్మనకుండా అక్కడ

పెరడంతా పాదులూ మొక్కలూ ఎక్కువగా వున్నాయి. చిక్కచిక్కగా పసిపిల్లాడి వ్రేళ్ళలాగ ఒకదానిమీద ఒకటి, అల్లుకుని పోయాయి. గడ్డి సైతం మొలిచింది. రకరకాల పూలూ తీగలూ ఉన్నాయి. వాటిలో చాలాభాగం సావిత్రి ఎరుగనివి.

ఒకప్రక్క ఆవుల పాకలో రెండు దూడలూ, రెండు ఆవులూ వున్నాయి.

అక్కడ ఏ మొక్కా పోతూ లేవు? ఆవులలో కపిల గోవు సావిత్రికి నచ్చింది. రెండు కొబ్బరిచెట్లు, ఒక కరివేపాకు చెట్టు వరుసగా వున్నాయి. పెద్ద బాదం చెట్టు కూడా వుంది. కొబ్బరి చెట్టుమీదినించి గబగబ ఒక ఉడుత దిగివచ్చి తులసి కోటదగ్గి వినకొళ్ళిమీద నుంచుంది. అది ముందు రెండు చేతులతోనూ ఏదో తింట వుంటే వెక్కిరించినట్టుంది సావిత్రికి. ని

★ సావిత్రి గ్రహించిన సత్యం ★

కుంది ముగ్ధపడిపోతూ తనలో తనే.

పాలు తియ్యడానికి దూడని వదుల్తూ సత్యం పాలచెంబుతో అక్కడికి వచ్చి "ఏం వసంతా లూ! మీ వొదిన నవ్వుతున్నదే. మన అదృష్టం పండిందన్నమాటే!" అని గబగబా పాలలోకి వెళిపోయేడు.

సావిత్రికి చప్పున ఏ జవాబూ స్ఫురించలేదు. సత్యాన్ని మాటల్లో చిత్తు చెయ్యడానికి ఉదయం వచ్చిన దగ్గర్నుంచి తన విజ్ఞానం అంతా తిరగేసి సావిత్రి చేసిన ప్రయత్నం ఫలించింది కాదు. ఆమె ఏమీ అనకండా పౌరుషంగా వచ్చి, సత్యం పాలు పితుకుతూ వుంటే తదేకంగా అటు చూస్తూ నించుంది.

సత్యం వేగంగా పాలు రెండుచేతులతో పిండుతూనే సావిత్రికేసి తిరిగి "మా వూరు బావుందిగదూ!" అన్నాడు.

"ఏడ్చినట్లుంది" అని తపీమని జవాబిచ్చింది సావిత్రి. "అమ్మయ్య యిప్పటికి దెబ్బతీసేను" అని నిట్టూర్చింది.

సత్యం కొంచెం నొచ్చుకున్నవాడల్లా తమాయించుకొని "సరే లే! మొదట్లో అలాగే అన్నా...తర్వాత వదిలి వెళ్ళలేనంటావ్ తెలుసా?" అని పాలు తీయడం ముగించి, "వసంతా! ఇది అమ్మకివ్వమ్మా!" అని చెంబు అక్కడ వుంచి నూతి దగ్గరకి వెళ్ళిపోయాడు,

చీకట్లు ముసిరి ఆకాశంమీద మిలామిలా నక్షత్రాలు నిలిచేవరకూ పక్షులు ఒకటే గోల పెట్టేసేయి. సావిత్రి ఇన్ని రకాల పిట్టలూ యింత అల్లరి చెయ్యడం ఎన్నడూ చూడలేదు. వాళ్ళ పెరట్లో దేశవాళీ విదేశీ మొక్కలు రకరకాల పూలవి కొల్లలు వున్నాయి గాని యీ అల్లిబిల్లి మొక్కలే ఆమెను ముగ్ధురాల్ని చేసేయి.

అది వరకే తనకి వున్న ఎన్నో దురభిప్రాయాల్ని మార్చుకుందికి సావిత్రి అభిమానం వొప్పుకోలేదు కానీ, లేకపోతే యీ పాటికే ఆ పిల్ల వెర్రి ఆనందంతో తువ్వాయితో ఆడీ, వసంతతో పాడి, పూలు కోసుకొని గంతులు వేసేదే!...

దీపాలు పెట్టిన కొంచెం సేపటికి రామచంద్రం గారు యింటికి వచ్చేరు.

కాళ్లు కడుక్కుంటూనే "అమ్మాయ్! సావిత్రీ" అని కేకేసి సావిత్రి ప్రాణం విసిగే వరకూ కుశల ప్రశ్నలు వేసేరు. ఆఖరికి "మీ ఇంట్లో నేను పోయిన సారి వచ్చేసరికి మల్లి అంటు ఒకటి వేసేంగదా! అది పూసిందా?" అని కూడా అడిగేరు. "మీ వంట పుట్టి ఇదివరకావిడేనా? ఆవిడ కొంచెం చెయ్యి విసురు జాపతుటగదా; మీ నాన్న తీసేస్తానన్నాడులే" అని భోగట్టా చేసేరు. "ఓ ఆవిడా! నేను యింటర్మీడియెట్ ఫస్టియర్ కదూ అప్పుడూ" అన్నది సావిత్రి.

సావిత్రికి మేనమామంటే సహజంగా కొంత భయమూ, గౌరవమూ వున్నాయి. అది తప్పించుకోలేనిది. అతగాడింక కుశల ప్రశ్నలు మానేసి "భోజనాలు చెయ్యండమ్మాయ్!" అని వీధి సావిట్లోకి వెళ్ళిపోయేనాకా అక్కడే నిలబడింది ఓపికగా.

వసంత పచ్చగా బంగారం ఛాయలో ముద్దు వస్తూ వుంటుంది. ఉడతపిల్లలాగ చురుగ్గా వుంటుంది. కాని కొంచెం గడుసరి. పల్లెటూరిదేమో మరి. ఈ పిల్ల ప్రశ్నలకే సావిత్రి తికమక అయ్యేది.

భోజనాలదగ్గర సావిత్రి తిండివాలకం చూసి 'అయ్యో! తల్లీ మరీ తూచి తూచి తింటూన్నావేమిటి? అందుకే తోటకూర కాడలాగ యిలా అయిపోతున్నావ్ !" అని ఆప్యాయంగా దెబ్బలాడింది సుందరమ్మ.

"నాకింతే అలవాటత్తయ్. అదీగాక అన్నం పుత్తె "స్టార్చ్". అది తింటే బలం ఏమీ రాదు! అవన్నీ మీ చాదస్తాలు!" సావిత్రి పెరుగులో చెయ్యిపెటి అన్నం కెలుకుతూ డిఫెండ్ చేసుకోజూసింది.

"అది కాదమ్మా! లావెక్కిపోతామేమో నని బెంగ!...సావిత్రి ననే దేముందిలే, యీ కాలం కాలేజీ అమ్మాయిలందరికీ యిదే భయం!" కొంటెతనంగా అంటున్నాడు సంభాషణ సత్యం.

టిక్కెట్టు లేకుండా రైలు ఎక్కినవాడిని చూసినట్టు చూసి "నువ్వు కాలేజీ కెన్నీ తిరిగి స్టడీ చేసేవు కాబోలు!' అని దెప్పి పొడిచింది సావిత్రి.

సత్యం ఆమె వెటకారం పట్టించుకోకండా ముంతలో పెరుగు కుమ్మరించుకుని, రెండు అంటిపళ్లు అందులో వేసుకుని జుర్రడం మొదలెట్టాడు. సావిత్రి ఆశ్చర్యంగా అటు చూడడం గమనించి వసంత "వదినా! నేర్చుకుంటున్నావా?"అని నవ్వేసింది. "ఇదం బ్రహ్మవిద్యా...అల్ప్రా... నేర్చుకుందికి. బండ మోటతిళ్లు నాకు అసహ్యం!" అని సావిత్రి చెయ్యి కడిగేసుకుంది. సుందరమ్మ నొచ్చుకుందిగాని నోరు మెదపలేదు. భర్తదగ్గర ఆవిడకి చాలా భయం.

సత్యం, వసంతా యిద్దరూ నేరస్థుల్లాగ మూతులు కడుక్కొని అవతలికి పోయేరు.

సావిత్రికి ఇంటిదగ్గర అలారం పెట్టుకున్నా తెలివి వచ్చేది కాదు. కాని అక్కడ కోడి కూతలు "లేస్తే కాని వదలవురా" అనిపించి—సూర్యోదయం అయ్యేసరికే లేచిపోయింది. వసంతకూడా గబుక్కున లేచి వచ్చి "వదినా వొదినా! నీ ముహం జూసేనమ్మా! ఏం జరిగినా నీదేనమ్మ అది" అని సావిత్రిని పెరట్లోకి రెక్క పుచ్చుకుని తీసికెళింది.

సత్యం చెట్టెక్కి వేప్పుల్ల విరుచుకుని పళ్లుతోముకుంటున్నాడు. సావిత్రిగర్వంగా టూత్ పేస్టూ, బ్రష్షూ పెట్టి పళ్లు తోముకుంది. వసంతకూడా పేస్టు పుచ్చుకుని "తియ్యగావుందె తల్లీ!" అనుకుంటూ కొంత తినేసింది.

సావిత్రి ఒక్కరికీ కాఫీ కలిపి ఇచ్చింది

సుందరమ్మ. వసంతా, సత్యం యిద్దరూ "దద్ధ్యోదనం" తిన్నారు. అంతలో రామచంద్రం గారు యింట్లోకి వచ్చి "అమ్మాయి సావిత్రీ! ఇదో యిడ్లెను. అయ్యగారు వేడి వేడివాయి తీసి ఇచ్చేరు. మీకు మీ యింట్లో టిఫిన్లా యిరి—నాకొ యిక్కడ దేవతార్చనాయిరి—" అని అరడజను యిడ్లెన్న పొట్లం ఆమె చేతులో పెట్టి, స్నానానికి వెళిపోయేరు.

'ఐతే యీ గ్రామంలో అయ్యగారి హోటేలూ గాంధిపార్కూ కూడా వున్నాయన్నమాట!" అని వెటకారం చేసింది సావిత్రి సత్యాన్ని. సత్యం నవ్వుతూ "మీ వొదిన ఏమిటో అంటున్నది విను వసంతాలూ!" అన్నాడు చెల్లాయి నుద్దేశించి.

"అంతే కాదు వొదినా మా వూళ్ళో సంత కూడా అవుతుంది ఎల్లుండి!" అమాయకంగా వసంత చెప్పింది.

"ఓహో! అలాగా!" అని కళ్ళు చక్రల్లాగ తిప్పింది సావిత్రి. "మీ అన్నయ్య అక్కడ ఏమిటి అమ్ముతా డేమిటి?" అని. యిడ్లెను రెండు తిని, తక్కినవి అవతలికి నెడుతూ అడిగింది.

"ఛీ! మేం కొనుక్కుంటాం" అని విసుక్కుంది వసంత.


సత్యం కేసి 'మాసుకో నాదర్జా' అన్నట్లు మాసి ప్లేటులో నే చెయ్యి కడుక్కుంది సావిత్రి.

సత్యం పనివున్న వాడిలాగ వెళిపోయేరు. రామచంద్రం గారు దేవతార్చనకి వెళిపోయేరు వసంత బొమ్మలన్నీ పట్టుకుని పొరుగింటికి కాబోలు "తుర్రు" మన్నది.

సావిత్రికి ఆ యింటి వ్యవహారమంతా ఆశ్చర్యంగా అనిపించింది. కుతూహలం కలిగింది. ఈ సత్యం తను అనుకున్నంత 'సంబన్న' కాడు. ఆతిథ్యం ఆచారం శుచీ శుభ్రం, కలుపుగోలుతనం అవీ సావిత్రికి విస్మయపాటు కలిగించాయి. వసంత మొదలు మామయ్యవరకూ ఆమె నింత పిసరయినా కొత్తగానూ, ఎరుసుగానూ చూసేరు

సత్యం అందగాడని ఒప్పుకుంది సావిత్రి హృదయం. కాని తండ్రి చెప్పిన "ఎడ్డరిక్కం" యింకా అతనిలో వెతుకుతూనే వుంది ఆ పిల్ల మనసు. తను ఫస్టుక్లాసులో ప్యాసవుతే సత్యం ఫెయిల్యేరు. అందులో కి తను చదివింది మద్రాసులో. సత్యం చిన్న వూళ్ళో. తనో లెక్కలు. సత్యం లిటరేచరు. సత్యానికి లెక్కలురావని సావిత్రి నమ్మకం పోతే తనకి యింగ్లీషు లిటరేచరు తెగ వచ్చును అనికూడా ఆ పిల్ల ధైర్యం!

సావిత్రి కల్పించుకున్న అసహ్యం... ప్రత్యక్షంగా కనిపిస్తున్న స్వర్గం... రెండింటి మధ్యా కెరటంమీద కెరటం లాగ ఆలోచనలు తెరుగుతూ వుండే నాతాళయై వీధి గుమ్మంలోకి వెళ్ళి నిల్చుంది.



చిత్రం: ఎస్. వెంకటేశ్వర శాస్త్రి, కాకినాడ.

వీధి కొసదనుక అటూ యిటూ మెడసారించి చూసింది. మట్టిరోడ్డయినా చాలా మేరకు అలికి ముగ్గులున్నాయి. మధ్య మధ్య పాకలున్నా చాలావరకూ పెంకుటిళ్ళే పట్నంలోలాగ ముమ్మరంగా పంగులూ "హ్యా" లో వచ్చి, చెవులు చిల్లులు పడేలాగ అరిచే మెషీన్లూ లేరు!...

ఒకరూ అర మనుషులుమాత్రం అక్కడ సందడి. కొందరు కన్నె పడుచులు పాదాలకు పసుపు రాసుకుని తెడిజుట్లు ముడివేసుకుని చెరువునించి కాబోలు నీళ్లు తెచ్చుకుంటున్నారు.

అ పెరమ్మంత బిందెలను మోసుకొస్తున్నా ఎక్కడా అలసటగానీ, గాభరాగాని లేకండా ఒయ్యారంగా నీళ్లు తెచ్చుకుంటున్న ఒకరిద్దరు తనతోటి పిల్లల్ని చూసి, సావిత్రి యీసుపడింది. వాళ్ళేం తింటారు చెపుమా? నాజూగ్గా కలువ కాడల్లాగ వున్నారు అనుకుంది.

ఇంతలో తన యీడుదే ఓ పద్దెనిమిదేళ్ళ కన్నెపిల్ల సావిత్రిని పరీక్షగా చూస్తూ పుస్తకాలు పట్టుకుని ఆ యింట్లోకి వచ్చింది. ముందుగదిలోకి తొంగిచూసి ఎవరూ లేకపోవడం గమనించి వెనుదిరిగి సావిత్రి నే అడిగింది. "ఏవండీ! సత్యంగారు లేరా?" అని నాగుపాములాగ అంతిబారుపున్న ఆ పిల్ల జెడ కేసి చూస్తూవున్న సావిత్రి తెలిసి తెచ్చుకుని 'లేరు"—అంది, "ఎంగావాలి" అని అప్రయత్నంగా అడిగింది.

పట్నంలో ప్రబలుతూ కాలేజీలో అంత చదువుకొన్న సావిత్రి సంస్కారమూ, నాగరికతా అన్నీ కలిపి అనుకున్న గమిటీ అంటే ఆపిల్ల నిసురించి సత్యంగురించీ అదోలాగ అనుకోవడం

"పాఠం చెప్పుకుందికి వచ్చేనండీ"... "పిని గారు లేరల్లేవుంది" అని ఆపిల్ల గదిలోకి వెళ్ళబోయి ఆగి, "మీరెవరండీ" అని అడిగింది.

సావిత్రికి జవాబు వెంటనే స్ఫురించలేదు. "మిస్ సావిత్రి బి. ఎ" అంబోయి "నేను... నేను... ఇది మా మామయ్య ఇల్లు" అంది తడబడుతూ.

ఆపిల్ల అంతలో గనువుగా నవ్వేసి "అదా అలా చెప్పు మీరు సావిత్రి వొదినన్నమాట" అని అడిగింది తనకేదో పెద్దరహస్యం తెలిసినట్లు.

ఈపరిచయం గమ్మత్తుగావుంది సావిత్రికి. 'నమస్కారం' అనడం—పొడి పొడిగా ఏవేవో మాటలనడం—మనిషి దుస్తులూ అవీ విల్వకడుతున్నట్లు చూసి "ఈ బ్లౌజు ఎక్కడ తీసేరు", "మీ రెపౌడరు వాడుతారు" లాంటి ప్రశ్నలు అడగడం—ఏమీ లేదు ఇక్కడ.

ఈ ఇద్దరమ్మాయిలూ ఇంకా ఒకరినొకరు అర్థంచేసుకున్నారో లేదో వసంత రివ్వున వచ్చి బొమ్మల బుట్ట అవతలపడేసి 'అన్నయ్య పళ్ళగంప పట్టించుకొస్తున్నాడో!' అని 'అనౌన్సు' చేసింది రొప్పుతూ.

సత్యాన్ని, పళ్ళగంపని ఎదురొక్కని "అన్నోయ్! ఇవన్నీ వొదినకే" అన్నది కొత్తపిల నిర్మలంగా మొహం అంతజేసుకొని చూస్తూ. సత్యం నవ్వుతూ "నమస్కారం... కమలం! ఆగదిలో కూచో" అని లోపలికి వెళ్ళిపోయేరు.

సావిత్రి సత్యం పట్టుకొచ్చిన పళ్ళగంప కేసి చూసింది "అబ్బ! ఎవరు తిననుబాబూ ఇన్ని పళ్ళు!" అనుకుంది. "అందులో కి 'సీత'పలవు పళ్ళు' కూడాను... వెక్కిరించి


"GOKUL"
SANTOL
TOILET POWDER
T.S.R'S
GOKUL
SANDAL
WOOD
TOILET POWDER
ముస్తాబు ద్రవ్యముల చరిత్రలో ఇంతవరకు తయారుకాని కొంగ్రొత్త ఫేస్ పౌడర్లు!
గోకుల్ శాంటోల్ టాయిలెట్ పౌడరు:
శుద్ధమైన చందనపు చెక్క పొడరుతో (మైక్రోనైజ్డు) చాల ఇంపైన టాల్కం చేర్చబడి, తయారుకాబడిన పౌడరు. మీ ముఖ కాంతితో మెరుగు చూపుట, చెమటను అపుట, చాలకాలము వాసన యుండుట దీని ముఖ్య విశేషములు. చెమట పొక్కులను అపుచేయును.
గోకుల్ శాండల్‌వుడ్ టాయిలెట్ పౌడరు:
శుద్ధమైన చందనపు చెక్కలనుండి తయారుకాబడిన పౌడరు. ఫేస్ పౌడరులకు వలయునంత సన్నితము చేయబడినది.
గోకుల్ బ్యూటీ పౌడరు
పరిశుద్ధమైన పసుపుకొమ్ముల నుండి తయారుకాబడిన పౌడరు, వివిధ ఛాయలలో గలదు. మీ ముఖవర్చస్సును పెంపొందించునట్టియు, క్రిమి సంహారక సంబంధమగు నట్టియు గుణములు గలది. దీని సువాసన గంటలతరబడి నిలచియుండును.
టి.యస్.ఆర్ & కో, కుంబకోణమ్
C.L. Mani



ముస్తాబు ద్రవ్యముల చరిత్రలో ఇంతవరకు తయారుకాని కొంగ్రొత్త ఫేస్ పౌడర్లు!

గోకుల్ శాంటోల్ టాయ్‌లెట్ పౌడరు:

శుద్ధమైన చందనపు చెక్కల పొడరుతో (మైక్రోనైజ్డ్) చాల ఇంపైన టాల్కం చేర్చబడి, తయారుకాబడిన పౌడరు. మీ ముఖ కాంతిలో మెరుగు చూపుట, చెమటను అపుట, చాలకాలము వాసన యుండుట దీని ముఖ్య విశేషములు. చెమట పొక్కులను ఆపుచేయును.

గోకుల్ శాండల్‌వుడ్ టాయ్‌లెట్ పౌడరు:

శుద్ధమైన చందనపు చెక్కలనుండి తయారుకాబడిన పౌడరు. ఫేస్ పౌడరులకు వలయునంత సున్నితము చేయబడినది.

గోకుల్ బ్యూటీ పౌడరు:

పరిశుభ్రమైన పసుపుకొమ్ముల నుండి తయారుకాబడిన పౌడరు. వివిధ ఛాయలలో గలవు. మీ ముఖవర్చస్సును పెంపొందింపనట్టియు, క్రిమి సంహారక సంబంధమగు పట్టియు గుణములు గలది. దీని సువాసన గంటలతరబడి నిలచియుండును.

టి.యస్.ఆర్ & కో., కుంబకోణమ్

C. L. Mani

Regd. No. M. 4479 Andhra Patrika Illustrated Weekly.

★ సావిత్రి గ్రహించిన సత్యం ★

నట్లు"—పైకి ఏమీ అనలేదు.

కమలం సత్యంగదిలోకి వెడుతూ "ఒదినా అన్నయ్యగది చూద్దువుగాని రా!" అని పిలిచింది. సావిత్రి రాతిబొమ్మలాగ నడిచి వెళ్ళింది.

"నువ్వేం చదువుతున్నావ్" అని గోడని అడిగినట్లు అడిగింది. కమలం చెప్పింది. "హిందీ విశారదకి వెళుతున్నాను."

సావిత్రి "గతుక్కు"మంది. వసంతంగా కూడా తను నేర్చిన రుద్దిన హిందీలో అంతంత ప్రావీణ్యమే సంపాయించింది. అయితే సత్యం అంతవరకూ పాఠాలే చెపుతాడన్న మాట.

కమలం సావిత్రిని పరిశీలనగా చూస్తున్నది. వోదులుగా జెడ అల్లుకుని మొహాన చిన్న కుంకుమ బొట్టు పెట్టుకుని వోదులుగా కుర్చీలో కూర్చొన్న సావిత్రి 'మగవాళ్ళ లాగ కూర్చున్నట్లు'ని పించింది కమలానికి. "వర్జా" కాబోలు అనుకుంది. సావిత్రికి ఇకెంపట లేదు. కొంపదీసి తనని పాఠం చెప్పమనదుకదా అని బెంగగా కూర్చుని చటుక్కున లేచి గది పరిశీలనగా చూడటం మొదలెట్టింది.

ఒక వేపు చిన్న బల్లా, కుర్చీ అమర్చి వున్నాయి. కుర్చీలో పులిచర్మం, బల్లమీద చేనేత టేబిల్ క్లాత్ వేసివున్నాయి.

పెద్ద రాక్ నిండా పుస్తకాలున్నాయి. చాలామట్టుకి తెలుగు, కొన్ని హిందీ తతిమ్మావి ఇంగ్లీషు. అవన్నీ అపామాషీగా తీగేసి మళ్ళీ అందులోనే పెట్టేసింది సావిత్రి. ఇన్ని చదివిన సత్యం బియ్యే ఫేలవడాన్ని సమన్వయించలేక పోయింది సావిత్రి.

రాత్రింబగళ్ళు లెక్కలే ప్రాణం! లెక్కలే పారాయణం. పది సంవత్సరాల యూనివర్సిటీ పేపర్లు తెప్పించి, అన్నరు చేసి నూరుకు తొంభైనీసి, ఫస్టుక్లాసు తెచ్చుకున్న సావిత్రికి తనకేమీ రాదు కాబోలు" అని, తుఫానుముందు కలిగే శూన్యమంత వెలితి కలిగింది.

కమలం కన్నార్పకుండా తనకేసి ఏ సరస్వతీదేవి లాగో మాస్తూవుంటే సావిత్రి కొంత తృప్తిపడి "ఇవేం కొత్తవిగావు. అన్నీ నాకు కంఠతా యేలే" అన్నట్లు పుస్తకాలు వొదిలి తిరిగివచ్చి కూర్చొంది.

"వొదినోయ్! దానిమ్మపండు" అంటూ వసంత వచ్చింది. సావిత్రి వసంతని చూసి "సత్యం పళ్లు తినడమేనా. వచ్చి 'యీ అమ్మాయికి ఏమయిన పాఠం చెప్పడం వుందా" అని అడిగింది. కమలం ఈ పొడి మాటల కూర్పుకి నొచ్చుకుంది. మొహం కళా విహీనం చేసుకుంది. పట్నంలోని నాగరికులకు మల్లే గోడలు కట్టుకుని, మడిగా బతకడం తెలీని పిల్ల కమలం. 'ఒదినా' అని తను పిల్చిన సావిత్రి, తనని "ఈ అమ్మాయి" అని పుల్లవిరుపుగా అనడం సహించలేక పోయింది.

"అక్కయ్యా! నాకు అంబర్ చరఖా నేర్పవే" అన్నది వసంతం కమలం. వొళ్లో దబాయించి మరీ కూర్చొని.

"వొదిన్నడుగు" అన్నది కమలం. సావిత్రి గుండెల్లో రాయిపడింది. అదేమిటో ఎరుగదు సావిత్రి.

"నీకు బాగా వచ్చునా?" అని అడిగింది సావిత్రి సమయోచితంగా కమలాన్ని. అందుకు వసంత "అయ్యో తల్లీ! పరీక్ష పాసయిందే" అంది చేతులు తిప్పుతూ.

'ఇవ్ వూరుకో అన్నయ్యా" అన్నది కమలం తలుపుకేసి చూచి.

సావిత్రి లేచి గిరుక్కున అక్కడనించి వెళ్ళిపోయింది. కూడా వసంత వెంటబడి "ఎచ్చవ గాయలాడతావా వొదినా" అని పట్టుకుంది. సావిత్రికి అదీ రాదు.

తనకి వున్న దురభిప్రాయాలూ అపోహలూ చెరుపుకుని, నాలుగు గోజులయ్యేసరికల్లా సావిత్రి చాలా సర్దుకుంది. నూతిలో గిలకమీంచి తాడువేసి నీళ్లుకూడా రెండు మూడుసార్లు తోడుకుంది. నూతిలో మొహం చూసుకుని మురిసిపోయింది.

వసంతమీద వాత్సల్యం, సత్యంమీద గౌరవం కొంచెం కొంచెంగా ఆమెకే తెలియకుండానే ఆమెలో వృద్ధిపొందడం మొదలెట్టేయి.

పట్నంలో ఎంతసేపూ సూటూ బూటూ వేసుకున్న మగవాళ్లనే చూడ్డంచేత సత్యం మొరటు తనం అనిపించేదు గానీ, సత్యానికి ఏ గుణులయినా అతికిన ట్లుంటాయని అతని కాలేజీ ఫొటోలు చూసి అనుకుంది సావిత్రి.

"ఏం సావిత్రీదేవీ! ఏమిటి ఆలోచిస్తున్నావు!" అని సత్యం నూతిదగ్గరకు వచ్చేడు. సత్యాన్ని చూసి ఉలిక్కిపడింది.

"హావోయ్! నీ వూసు గాదు" అంటూ నూతిగట్టు కటువైపు తిరిగి వెళ్ళిపోయింది సావిత్రి. 'సావిత్రి హావోయి' అన్నప్పుడు నిశ్చబ్దాంతర్లపడింది. ఒయ్యారం! కలిపితనం చిందులు వేశాయి. కంఠంలో కంచుగంట లాంటి కంపితధ్వని వచ్చింది. సత్యం పులకించి ముగ్ధుడయ్యేడు నూతిలో తన మొహం చూసుకుని మురిసిపోయేడు.

సావిత్రి చాలా మారిపోయింది. ఆమెలో వసంతం వచ్చింది. సత్యంతో సరదాగా వళ్ళి అంబర్ చరఖా మానింది. రామచంద్రంగా తోటల్లో, పొలాల్లో పసిపిల్లలాగ మైమరచి ఆడుకుంది.

ఒక చెరనించి, స్వేచ్ఛనిండిన మరొక లోకంలోకి రెక్కలు విప్పుకుని ఎగిరివచ్చిన పిట్టలాగునవుంది సావిత్రి హృదయం.

"సత్యం!" అన్నది సావిత్రి తూరుపు తెలవారుతూండగా. మువ్వలుతాడుతో పేని గుచ్చి, తువ్వాయిమెళ్ళో కడుతూ

"ఊఁ" అన్నాడు సత్యం గోముగా. సావిత్రి అక్కణ్ణించి వెళ్ళిపోయింది.

ఒక సాయంత్రం సావిత్రి అత్తయ్య "తులసీ జలజనాభకృప"పాట శ్రద్ధగా విన్నది. రాత్రి వెన్నెల పుచ్చపువ్వులా కాస్తుండగా "వెన్నెల ఎంతో బాగుంది" అనుకుంది సత్యాన్ని దగ్గరలోనే చూసి.

"మావూళ్ళో వెన్నెల సంగతే జ్ఞాపకం రాదుసుమా!" అనుకుంది గట్టిగా అతనికి వినపడేలాగు.

"అంగుకే మా వూళ్ళోనే వుండిపోగూడదూ హాయిగా!" అన్నాడు సత్యం సావిత్రి వెనకనే వచ్చి నించొని ఆమెకళ్లోజాలిగా చూస్తూ.

మూరొక్కని.

"నాకు సంగీతంరాదు సత్యం—వీణ వాయించలేను—అంబర్ చరఖావొడకలేను— ఆఖరికి వంటకూడ రాదు సత్యం" అని బేల పడిపోయింది సావిత్రి.

"అవన్నీ ఎందుకూ. ఎం ఏ డిగ్రీ వస్తుంది కదా"— ఓదార్పుగా అన్నాడు సత్యం.

"ఉం..."—అయితే ఎం ఏ వచ్చేకా?" అని అడిగింది కోపంగా.

"తర్వాత పి. హెచ్ డీ"—

"తర్వాత?"

సత్యం జవాబు చెప్పలేదు. నిజానికి అతగాడికి స్ఫురించలేదు.

సావిత్రి బరువుగా చెప్పింది "లేదు సత్యం. నాకు ఎం.ఏ వద్దు. జీవితం కావాలి. ఆనందం కావాలి. యూనివర్సిటీలో చదువుకొని నేను సార్థకంచెసుకొనేది ఏమీ లేదు"—

అక్కణ్ణించి నెమ్మదిగా వెళిపోయింది సావిత్రి.

సత్యం దిగ్భ్రాంతుడై అక్కడే గుంజ కానుకుని వుండిపోయేడు. అతనిలో ఆనందం కట్టలు తెంచుకుని పరవళ్లుతొక్కింది!...

పరవశుడయిన సత్యం "ఎక్కడోయ్ బావగారూ! అత్తయ్య భోజనానికి రమ్మంటున్నది....ఏలోకంలో వున్నారు" అన్న సావిత్రి మాటలకి ఉలిక్కిపడి,

"స్వర్గంలో" అన్నాడు. ★

రాశిఫలాలు

దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

6-1-1960 బుధవారం మొదలు

12-1-1960 మంగళవారం వరకు.

మేషం.

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

ప్రస్తుతం మీ మనస్సుకు అన్నివిధాలా నెమ్మది కనుపిస్తుంది. మీరు తలపెట్టిన పనులనుగురించి మీకుగల సందేహాలు, ఆదుర్దా క్రమంగా తొలగిపోయి నిశ్చితాభిప్రాయం కలుగుతుంది. మిత్రులద్వారా కార్యసిద్ధి పొందగలుగుతారు. ఆదాయం గతవారంకన్నా బాగుంటుంది. మీ దేహారోగ్యం సంతృప్తికరంగా ఉండదు. ఇంతకుముందు ఇతరులకు చెప్పిన మాటను నిలబెట్టుకోగలుగుతారు. సంఘంలో మీ పేరుప్రతిష్ఠలు బాగుంటవి. బంధువులవద్దనుంచి మనస్సుకు ఉద్రేకపూరితమైన వార్తలు వస్తవి. ఖర్చులు విశేషంగా పెరుగుతవి. అందువల్ల మీ పనులు నిరాటంకంగా జరుగుతవి. కుటుంబంలోని వారితో తాత్కాలికంగా అభిప్రాయభేదాలు రాగల సూచనలున్నవి. కోర్టుకచేరిలలో కొంతవరకు అనుకూల పరిస్థితులు కనుపిస్తవి. 9, 10 తేదులలో శుభవార్తలు, అకస్మాత్తుగా ధనాదాయం, విలువగల వస్తువులు కొంటారు.

* * *

వృషభం:

(కృత్తిక 2, 3, 4, పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

మీరు అనుకొనే ప్రతి పని నిజంగా జరుగుతున్నట్లే కనిపిస్తుంది. అంతమాత్రంచేత కార్యరంగంలో ప్రవేశించవలసిన సమయం కాదు. మీ వృత్తి ఉద్యోగాలలో దేహశ్రమ ఉంటుంది. కాని మానసికంగా ఉత్సాహకరంగా ఉంటుంది. గౌరవం పెరుగుతుంది. కుటుంబంలో అశాంతి చెలరేగగల అవకాశాలున్నవి. మొదట్లో ఆలోచించకుండా తొందరపడి చేసిన పనులవల్ల ధనవ్యయం శ్రమ భరించవలసి వస్తుంది. రాజకీయాలలో అనుకూల వాతావరణం కనుపిస్తుంది. విలాస సుఖాలకై ధనవ్యయం చేస్తారు. బంధువులరాకపోకలు అధికం. ఈ వారం రెండవభాగంనుంచీ క్రమక్రమంగా అనుకూలత కనుపిస్తుంది. దేహసౌఖ్యం బాగుంటుంది. మిమ్ములనుగురించి ఇతరులకు ఉంటున్న సందేహాలు తొలగిపోయి మీతో నిష్కపటంగా ప్రవర్తించగలుగుతారు. ఇతరులవద్దనుంచి రావలసిన ధనం సకాలంలో లభిస్తుంది. 6 7 లలో త్రిప్పట, కార్యభంగ సూచనలు.

* * *

మిధునం:

(మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఈ సమయంలో అందరూ మిమ్ములను స్తోత్రం చేసి ఉబ్బించేవారే. అయితే సమయం వస్తే మిమ్ములను చిక్కులలో ఇరికించటానికి, నిర్మొహమాటంగా ప్రవర్తించటానికికూడా ప్రయత్నిస్తుంటారు. బహు జాగ్రత్తగా ఉండవలసిన సమయం. ఇతరులతో కలిసి చేయుపనులు అసంతృప్తికరంగా జరుగుతూవుంటవి. కుటుంబంలోని వారికి అనారోగ్యంచేసి వెంటనే నెమ్మదిస్తుంది. ప్రయాణాలు చేయవలసి వస్తుంది వృత్తిలో అభివృద్ధి కనుపిస్తూవుంటుంది. అయితే మనస్సుకు ఉత్సాహంమాత్రం కనుపించదు. సాధ్యమైనంతవరకు బాహ్య ఆడంబరాలు తగ్గించుకుని ప్రశాంతంగా వుండటానికి ప్రయత్నించండి. ఆదిత్యహృదయం, విష్ణుసహస్రనామస్తోత్రం పఠించుకొనడంవల్ల మనశ్శాంతి లభిస్తుంది. విఘ్నాలు తొలగిపోతవి. అధికారులవల్ల జరుగవలసిన పనులు ఈ వారాంతంలో అనుకూలించగలవు. 10, 11 లో గౌరవప్రాప్తి, పొరపాటువల్ల వస్తునష్టం.

గ్రహస్థితి

కన్యలో రాహువు, వృశ్చికంలో గురుశుక్రులు, ధనుస్సులో సూర్య కుజ బుధ శనులు, మీనంలో కేతువు, మీన మేష వృషభ మిధునాలలో చంద్రుడు.

* * *

కర్కాటకం.

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

స్వశక్తితో చిక్కులను ఎదుర్కొంటూ అభివృద్ధిని సాధించుకోగల సమయం. ధన సంబంధమైన చిక్కులు తొలగిపోతవి. మీ మిత్రవర్గంలోనివారు మిమ్ములను భయపెట్టటానికి చూస్తారు. అయితే అందువల్ల వివిధమైన చిక్కులు రావు వ్యవహారవిజయం లభిస్తుంది వృత్తి వ్యాపారాలలో మీ శ్రమ చాలావరకు ఫలిస్తుంది. మీరు చెప్పిన మాట ప్రకారం జరుపుకోగలుగుతారు. కొంతవరకు బంధుమిత్రుల కార్యభారం పైన వేసుకోవలసివస్తుంది. కుటుంబంలో శుభకార్య ప్రయత్నాలు సాగుతవి. వారం ఆరంభంలో మీ ఆరోగ్యం అసంతృప్తికరంగా కనుపిస్తుంది కాని వెంటనే తొలగిపోతుంది. ఈ వారంలో తలవని తలంపుగా ధనాదాయం పెరిగే అవకాశాలున్నవి. వ్యవహారంపరిష్కారాలకు, ఇండ్లు, భూములు మొదలయినవి కొనే ప్రయత్నాలకు అనుకూలమైనకాలం. 8, 9, 10 తేదులలో సంఘకార్యాలు గౌరవప్రాప్తి, అధికారుల ప్రాపకం.

* * *

సింహం:

(మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం.)

ఒకప్రక్క మనస్సుకు ఆందోళన కలుగుతూ ఉంటుంది. మరొకప్రక్క జరుగవలసిన కార్యక్రమాలు జరుగుతూ ఉంటవి. అయితే ముందు ముందు ఫలితం బాగుంటుంది. క్రమక్రమంగా ధైర్యస్థైర్యాలు లభించి అన్నివిధాలా ఉన్నతస్థితికి రాగలుగుతారు. మీ కార్యక్రమాలను సాధ్యమైనంతవరకు నిరాడంబరంగా జరుపుకొని పోతూ ఉండటం మంచిది. అనేకమంది అనేకరకాల సలహాలు చెబుతూ ఉంటారు. ఈ సమయంలో మీ బుద్ధిబలాన్ని వినియోగించుకుని ఉపయోగకరమైన మార్గాన్ని అనుసరించటం అవసరం. మీ ఆరోగ్యం కుటుంబంలోనివారి ఆరోగ్యం బాగుంటుంది. విలువగలవస్తువులు కొంటారు. వారాంతంలో నీచులతో కలహాలు, మీ ప్రయత్నాలకు ఆటంకాలు రాగల అవకాశాలున్నవి. ఈ సమయంలో మీ బుద్ధిబలంతో విజయం సాధించగలుగుతారు 6, 7 లలో పెద్దవారితో పరిచయం, దైవకార్యాలు.

* * *

కన్య:

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

బండెడు భారంతో నడుపుకుని పోవలసిన సమయం ఈశ్వరానుగ్రహంవల్ల ఓర్పుతో మీ ధర్మాన్ని నెరవేర్చుకోగలుగుతారు. జనమందిలో పేరుప్రతిష్ఠలు నిలుపుకోగలుగుతారు. డబ్బు విషయంలో కలహాలు, బంధువులవల్ల వృధాశ్రమ కనుపించగలవు. కాని మొత్తంమీద నేర్పుతో బయటపడటం జరుగుతుంది. దూరమందున్నటువంటి మిత్రులవద్దనుంచి లాభకరమైన వార్తలు తెలుస్తవి. కాని ప్రత్యక్షమైన ప్రయోజనం

తప్పవు. మీ వృత్తి వ్యాపారాలు మామూలుగా జరుగుతూ ఉంటవి. మీ ఆరోగ్యాన్ని గురించి జాగ్రత్తగా ఉండటం అవసరం. శుభ పుణ్యకార్యాలు నిరాటంకంగా జరుగగలవు. వారం రెండవభాగంలో నూతన కార్యక్రమాలు ఆరంభించగలుగుతారు, మిత్రలాభం. బంధుమిత్రుల మనస్సంతృప్తి కోసం ధనవ్యయం చేయవలసివస్తుంది. 7, 8 లలో మానసికంగా ఆందోళన, చోరభయం, శ్రమవల్ల కార్యసిద్ధి.

*　　*　　*

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ)
1, 2, 3 పాదాలు)

ఈ వారంలో చాలావరకు అనుకూల వాతావరణం కనుపిస్తుంది. చాలా రోజులకు ముందు ఆరంభించి జరుగకుండా నిలిచిపోయిన పనులు తిరిగి ఈ సమయంలో ఆరంభిస్తారు వృత్తి ఉద్యోగాలలో అభివృద్ధికరమైన సమయం. ప్రయాణాలు సుఖప్రదంగా జరుగుతవి. ఖర్చులు అధికంగా కనిపిస్తున్నా ఆదాయం కూడా సంతృప్తికరంగా ఉంటుంది. బంధువులవల్ల అనుకూలత, ధనలాభం కనుపిస్తవి. కొన్ని సమయాలలో శ్రమ వృథా అవుతున్నదనే భావం తోస్తుంది. కాని చివరకు ఆలోచించుకుంటే ఫలితం సంతృప్తికరంగా కనుపిస్తుంది శుభ పుణ్యకార్యములు జరుగుతవి. వారాంతంలో పిల్లల ఆరోగ్యం బాగుండక మనస్సుకు కొంత ఆందోళన కలుగుతుంది. వస్త్రాభరణాలు మొదలయినవి కొనే ప్రయత్నాలు సాగుతవి. 9, 10 తేదులలో మనస్సులో ఆందోళన, అసంతృప్తి, ధనలాభం, గౌరవప్రాప్తి.

*　　*　　*

వృశ్చికం:

(విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ).

గౌరవానికి, ఆడంబరానికి లోటువుండదు. వాటివల్ల ప్రయోజనం మాత్రం విశేషంగా కనుపించకపోవచ్చు ఖర్చులువిశేషంగా పెరిగే అవకాశాలున్నవి. మీ శక్తిసామర్థ్యాలవల్ల పైవారివల్ల మాటరాకుండా కాపాడుకోగల్గుతారు. సాధ్యమైనంతవరకు అప్పులు ఇవ్వటం, పుచ్చుకొనటంవంటిపనులలో జాగ్రత్తగాను, నిర్మొహమాటంగాను ఉండటం అవసరం. ఇంతకుముందు పైనవేసుకొన్నటువంటి బాధ్యతలను శ్రమపడి మొత్తంమీద సకాలంలో మాటదక్కించుకోగలుగుతారు. ఉత్సాహశక్తి బాగుంటుంది. ఈ సమయంలో పైకిమాత్రం మిమ్మల్ని గౌరవిస్తున్నట్లు నటిస్తూ అతివినయంతో ప్రవర్తించే మనుష్యులవిషయంలో జాగ్రత్తగావుండటం అవసరం. సేవకులను నమ్మి మీ కార్యక్రమాలతో నిర్లక్ష్యంగా వుండటంవల్ల చిక్కులలోపడే అవకాశాలున్నవి. 11, 12 లలో కార్యభంగం, అధికారులవల్ల మాటవచ్చే సూచనలు.

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

ఈ సమయంలో ముఖ్యంగా సమయానుకూలత అవసరం. మీ పద్ధతులు, మీ మాటలు న్యాయసమ్మతంగానే ఉన్నా ప్రస్తుతం అంతగా ఉపయోగించవు. బంధుమిత్రులతో విరోధాలు రాగల అవకాశాలున్నవి. పాటివారివల సహాయం లభించినా మొదట్లో శ్రమపడవలసి ఉంటుంది. కుటుంబంలోనివారి అనారోగ్యకారణాలవల్ల నిరుత్సాహం కలుగుతుంది. ధన విషయంలో మాత్రం ఇంతకుముందు ఉంటున్న ఇబ్బందులు క్రమక్రమంగా తొలగిపోగలవు. వాహనాలు ఎక్కటం ఆయుధాలు ఉపయోగించు సందర్భాలలో జాగ్రత్తగా ఉండటం అవసరం. వారాంతంలో ఉష్ణ సంబంధమైన అనారోగ్యం చేస్తుంది. వృత్తివ్యాపారాలలో అనుకూల పరిస్థితులు ఏర్పడగలవు. ఖర్చులు విశేషంగా పెరగవచ్చు. డబ్బుకు సంబంధించినలెక్కలు పొరపాట్లు రాగల అవకాశాలున్నవి. 6, 7, 8 తేదులలో వృత్తిలో అనుకూలత సంఘ కార్యాలు, ధనలాభం.

*　　*　　*

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా,
(శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

మొత్తంమీద ప్రతిపనీ ఇతరుల ప్రోత్సాహంతో జరుగవలసివస్తుంది. కార్యభారం విశేషంగా కనుపిస్తుంది. సాధారణంగా సులభంగా జరుగవలసిన పనులుకూడా ఈ సమయంలో శ్రమకరంగాను, నిదానంగాను జరుగుతూ ఉంటవి. మీ మిత్రులుకూడా మీకు దూరంగా తొలగిపోతూ ఉండటంవల్ల మానసికంగా బాధకలుగుతుంది. ఆదాయము, ఖర్చులూ సమానంగానే కనుపిస్తవి. కాని మధ్యమధ్య ధనవిషయంలో కొద్దిగా శ్రమ కనుపిస్తుంది. దూరబంధువుల వద్దనుంచి ప్రోత్సాహకరమైన వార్తలు తెలియగలవు. అధికారులవల్ల కార్యసిద్ధి ఉంటుంది. పిల్లలకు అనారోగ్యసూచనలు కనుపించి వెంటనే అనుకూలత కలుగుతుంది. కోర్టుకచేరీలలో ధనవ్యయం కనుపించినా వ్యవహార విజయము, పేరుప్రతిష్ఠలు బాగుంటవి. నూతన కార్యక్రమాలకు సంబంధించిన ఆలోచనలు కొనసాగుతవి. 9.10,11 లలో పెద్దవారివల్ల సహాయం లభిస్తుంది. వృత్తిలో అదృష్ట సూచనలు.

*　　*　　*

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా శతభిషం,
పూ. భాద్ర 1, 2, 3 పా)

అన్ని విధాలా జయప్రదమైన కాలం. అనేక సందర్భాలలో మీ మనస్సులో ఒక ఆలోచన కలుగుతూ ఉన్న సమయంలోనే ఆ పని జరుగుతూ ఉంటుంది. ముఖ్యంగా మీ సలహా సహాయము అనేకమందికి సకాలంలో చక్కగా ఉపయోగిస్తవి. సభాగౌరవం లభిస్తుంది. శుభ కార్య ప్రయత్నాలు అనుకూలించగలవు. ధనాదాయం విపరీతంగా పెరిగినట్లు కనుపించకపోయినా ప్రస్తుతం మీ ఆడంబరాలకూ, మీ కార్యక్రమాలకూ అంతరాయం ఉండదు. వృత్తి వ్యాపారాలకు సంబంధించిన కార్యభారం క్రమక్రమంగా తగ్గుతుంది. పిల్లలమూలంగా ఆనందము సౌఖ్యము లభిస్తవి. ఈ వారంలో స్నేహితులు మీ సహాయాన్ని కోరటంవల్ల శ్రమ, ఖర్చులు పెరుగుతవి. పుణ్యకథా ప్రసంగాలు దైవకార్యాలు సంతృప్తికరంగా జరుగుతవి. వ్యవహార విషయాలలో పట్టుదలలు తగ్గించుకొనటం మంచిది. వారాంతంలో మీ రహస్యాలు బయటపడటంవల్ల కార్యభంగం కలిగే సూచన లున్నవి. 11, 12 లలో వ్యవహార పరిష్కారాలు, ధర్మకార్యాలు, చోరబాధ.

*　　*　　*

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

ఈ వారం ముఖ్యంగా మీ వృత్తిలో ఆందోళనకరమైన పరిస్థితులు కనుపించే అవకాశాలున్నవి. ప్రయోజనం లేదని తెలిసికూడా కొన్ని పనులలో ప్రవేశించవలసివస్తుంది. అందువల్ల కష్టనష్టాలు రావుగాని, శ్రమ మాత్రం తప్పదు. కుటుంబ విషయాలలో అనుకూలమైన కాలం, సుఖసౌఖ్యాలు లభిస్తవి. విలువగల వస్త్రాభరణాలు కొనే సూచనలున్నవి. బంధుల రాకపోకలవల్ల ఖర్చులు అధికం. పిల్లలమూలంగా ఆనందం లభిస్తుంది. వ్యవహార కార్యకలాపాలు ఒక నిర్ణయానికి వచ్చే అవకాశాలు లేవు. క్రొత్త మార్గాలలో ధనం సంపాదించే ప్రయత్నాలు కొంతవరకు ఫలిస్తవి. వారం రెండవ భాగంలో మీ ఆరోగ్యం సరిగా ఉండదు. త్రిప్పట అధికంగా ఉంటుంది. విద్యావంతులు, గౌరవనీయులు అయినవారితో పరిచయం లభిస్తుంది. 6, 7, 8 తేదులలో ధనలాభం, కలహసూచనలు, శుభవార్తలు, బుద్ధిబలంతో కార్యసిద్ధి. ★

"అంతా మనమంచికే"

అనగనగా ఓ చిన్న రాజ్యం. ఆ చిన్న రాజ్యానికి ఓ బుల్లిరాజు. ఆ బుల్లిరాజుకో పెద్ద మంత్రి.

రాజు పడుచువాడు. కొత్తగా రాజ్యానికి వచ్చినవాడు. అనుభవం తక్కువ. అంచేత ప్రతిపనికీ మంత్రితో ఆలోచించి ఆయన ఎలా చెపితే అలా చేసేవాడు.


మంత్రి ముసలివాడు. గొప్పఅనుభవం కలవాడు. ఆ రాజుగారి తండ్రిగారి కాలంనుంచీ ఆయనే ఆ రాజ్యానికి మంత్రి. బాగా ఆలోచించి చక్కటి సలహా లిస్తాడు. విశేషించి దైవభక్తి కలవాడు. ఆ భగవంతుడు ఏపని చేసినా మన మేలుకోరే చేస్తాడని ఆయన సిద్ధాంతం. అదే అందరితోటీ అంటూవుండేవాడు. మిక్కిలి ఆశావాది. ఎప్పుడూ విచారించడు. నిరుత్సాహపడడు.

"మన సేనాధిపతికి జ్వరం వచ్చిందిటండి" అని రాజుగారు అంటే, "అంతా మన మంచికే నాయనా! ఊరుకో!" అంటాడు మంత్రి.

"మొన్న జరిగిన యుద్ధంలో మన సైనికులు వెయ్యిమందికి పైగా చనిపోయారండి" అని సేనాధిపతి చెపితే, "అంతా మన మంచికే జరిగింది" అంటాడు మంత్రి.

అందరూ ఆయనమీద గౌరవం కొద్దీ, ఆయన ఏమన్నా నరే వూరుకునేవారు. రాజుగారికి ఈ మాట వినివిని విసుగెత్తిపోయింది. అయినా వరకే ఆయన్ని ఏమీ అనలేకపోయేవాడు. తనకంటూ పెద్దవాడు. తన తండ్రి కాలంనుంచీ తమ బాగోగులు చూస్తున్నవాడు. అనుభవజ్ఞుడు. దైవభక్తితత్పరుడు. అటువంటి ఆయన్ని ఏం అనగలం?

ఓరోజు పొద్దున్నే రాజుగారు వ్యాయామమందిరంలో కత్తిసాము చేస్తున్నారు. కొంచెం అజాగ్రత్తగా చెయ్యడంవల్ల, కుడిచేత్తో కత్తితిప్పుతూంటే, అది వెళ్ళి ఎడంచేతికి తగిలి



ఎడంచేతి బొటనవ్రేలు కసుక్కున తెగి క్రింద పడింది. లబోదిబో మంటూ పరిచారికలు పరుగులు పెట్టారు. రాజవైద్యులొచ్చి కట్లు కట్టారు. మంత్రిగారికి కబురుచేశారు. ఆయనకూడా వచ్చారు. రాజు బాధతో మొహం చిట్లిస్తే, మంత్రి ఆనందంగా చిరునవ్వునవ్వుతూ "నాయనా! ఎలావుంది?" అని అడిగాడు.

"చాలా బాధగావుందండి. రోజూ సాము చేస్తున్నవాణ్ణే. ఎప్పుడూ ఇలా జరగలేదు. ఈవేళ ఏమిటో... ఖర్మ!" అన్నాడు రాజుగారు.

"ఖర్మ కాదు నాయనా! అంతా మన మంచికే!" అన్నాడు చటుక్కున మంత్రి.

అంతా ఆందోళన పడ్డారు. "ఇదేమిటిరా! ఈ ముసలిపీనుగ రాజుగారిని కూడా ఇలా అంటున్నాడు" అని ఆశ్చర్యపడ్డారు.

రాజుగారికి ఛ్రురున కోపం వచ్చింది. "ఏమిటయ్యా! నువ్వనేది? చెయ్యి తెగి నే నేడుస్తూంటే, అది నా మంచికా! నీ కేమైనా మతి వుందా?"

వృద్ధమంత్రి చిరునవ్వు నవ్వుతూ "కోప్పడకు నాయనా! ఆ పరమేశ్వరుడు ఏం చేసినా మన మంచికే చేస్తాడు" అన్నాడు.

ఈ సమాధానంతో రాజుగారికి మరీ తిక్కెత్తిపోయింది. అరికాలిమంట నెత్తికెక్కింది. మంత్రి తనని అవమానించినట్టుగా బాధపడ్డాడు. సైనికుల్ని పిలిచి, మంత్రిని బంధించి జైల్లో పడేయించాడు. "ఇటువంటి అవాకులూ, చెవాకులూ ఎప్పుడూ వాగవద్ద"ని హెచ్చరించాడు. వృద్ధమంత్రి మళ్లీ ఓ చిరునవ్వు నవ్వి "అంతా మన మంచికే" అంటూ జైల్లోకెళ్లి చతికిలబడి భగవధ్ధ్యానం చేసుకోడం మొదలుపెట్టాడు. "పిచ్చిపీనుగ!" అనుకుంటూ రాజుగారూ వెళ్లిపోయారు.

రెండు మూడు నెలలు గడిచిపోయాయి. రాజుగారు ఓ రోజున వేటకి వెళ్లారు. ఓ పెద్దపులి ఆయన్ని మహా తిప్పిందాలు పెట్టేసింది. భటులందరూ ఓ చోట వుండిపోయారు. రాజుగారు ఒక్కరూ పులిని తరుముకుంటూ కీకారణ్యంలోకి చొచ్చుకుపోయి, ఒక్కదెబ్బతో దాన్ని చంపి

పారేశాడు. బాగా అలిసిపోవటంవల్ల ఓ చెట్టుకింద పడుకుని చిన్న కునుకు తీయసాగాడు.

ఆ ప్రదేశానికి కొంచెం దూరంలో ఓ కాళికాదేవి ఆలయం వుంది. ఆటవికులు కొందరు ఆమెకు నరబలి ఇద్దామని మనిషికోసం వెతుకుతున్నారు. చెట్టుకింద పడుకున్న రాజుగారినిచూసి "మనిషి మహాచక్కగా వున్నాడ"ని దగ్గర కొచ్చారు. రాజుగారు మెళుకువగానే వున్నారు. అయినా వాళ్లేం చేస్తారో చూద్దామని నిద్రపోతున్నట్లు నటించారు. వాళ్లందరూ రాజుగారిని పరిశీలనగా చూశారు. "అంతా బాగానే వున్నాడు కాని, బొటనవ్రేలు మాత్రం లేదురా! పనికిరాడు" అన్నాడు వాళ్లల్లో ఒకడు. దేవికి బలి ఇచ్చే మనిషి సర్వాంగసుందరుడుగా వుండాలి. ఏ అవయవం లోపించినా బలికి పనికిరాడు. ఆ అడివి మనుషులందరూ నిరాశతో వెళ్లిపోయారు.

"హరి భగవంతుడా! ఎంత గండం తప్పింది!" అనుకుంటూ లేచి కూచున్నాడు రాజుగారు. ఆరోజున ముసలిమంత్రి చెప్పినమాట జ్ఞాపకం వచ్చింది. 'అంతా మనమంచికే.' తన వేలు తెగిపోవడంకూడా తన మంచికే జరిగింది. ముసలిమంత్రి చాలా అనుభవంతో చెపుతాడనీ, అతని మాట కొట్టిపారెయ్యడానికి వీల్లేదనీ తెలుసుకున్నాడు. పాపం, అతన్ని అనవసరంగా జైల్లోపెట్టానే అని బాధ పడ్డాడు.

ఇంతలో రాజుగారికోసం వెతుక్కుంటూ భటులు అక్కడికి వచ్చారు. జరిగిన సంగతంతా చెప్పారు రాజుగారు. నరబలులిచ్చే ఆటవికులందరిని పట్టుకు చావగొట్ట

అవ్వ కోరిక

అనగనగా ఒకఊళ్ళో
ఎవరులేని ఓ అవ్వ—
రెక్కాడితేగాని
డొక్కాడదు అవ్వకు—

నడుము వంగిపోయింది
జుట్టు నెరిసిపోయింది
చూపు తగ్గిపోయింది
వణుకుకూడ పట్టుకొంది.

ఇంటిపనులు చూచుకొంటు
పొట్టకొరకు వెతుక్కుంటు
ముసలి బ్రతుకు యీడ్చుకొంటు
విసుక్కునే దవ్వపుడు.

ఎప్పటివలె, అడవిలోకి
చేతికర్ర సాయంతో
ఎల్లాగో నడచివెళ్ళి
ఎండుపుల్ల లేరుకొంది—

పుల్లలన్ని చేర్చికట్టి
దారిని పోయేవాళ్ళను దయ
పుట్టేలా బ్రతిమిలాడి—
దయకలిగిన వాళ్ళెవరో

మోపునెత్తి కెత్తగానె—
కర్రపోటు వేసుకొంటు
ఊరు దారిపట్టింది—

గబగబ చీకటిపడగా
బరువుకు తొందరతోడై
అవ్వకు అడుగులు తడబడి,
ఆయాసం అనిపించెను.

నెత్తిమోపు దింపుకొని
క్షణంసేపు కూర్చుంది—
మరల మోపు ఎత్తడాని

కెవరైనా కనిపిస్తా
రన్న ధైర్యమూ అవ్వకు!
ఆయాసం తీరింది
అటూ యిటూ చూచింది
అమావాస్య చీకటేమొ
అంతలోనె అలముకొంది!

"మోపునెత్తి కెత్తడాని
కెవరూ కనపడరాయెను
ఏమిచేతు" ననుకొంటూ
నిరాశతో బిగ్గరగా—

"మృత్యుదేవుడా! తండ్రీ!
నీవైనా కరుణించవ?"
అని ఏడ్చెను వెక్కి-వెక్కి.

మృత్యుదేవు డాలకించి
వచ్చె వాడ వుడిగ—
బ్రతుకుమీద విసిగి అవ్వ
కోరెను మరణము ననుకొని,
వచ్చి, అవ్వతో "అవ్వా!
మృత్యుదేవుడను నేనే!

నీ ప్రార్థన విన్నాను
నీ కోరిక తీర్చెద"నని.
అవ్వ నవ్వుతో "స్వామీ!
కట్టెమోపు నెత్తికెత్తు!

ఇప్పటికే చీకటిపడె,
ఇల్లు చాలదూరముంది—
ఇదిమాత్రమె నా కోరిక"
అనెను భక్తి ఉట్టిపడగ!

తెల్లబోయి మృత్యుదేవు
డవ్వ నెత్తికెత్తెమోపు;
అవ్వ యింటివేపునకు
అడుగులు గబగబవేసెను!!

పెన్సిలు కథ

'అరుణ'

రవికీ, వాసుకీ వాళ్ల నాన్నగారు ఇద్దరికీ చెరొక అందమైన పెన్సిల్ కొని ఇచ్చారు. ఇద్దరూ నా పెన్సిలు బాగుంది అంటే నా పెన్సిలు బాగుందని ఎగిరారు. రవి పెన్సిలుతో వ్రాయడము మొదలుపెట్టాడు. మెత్తగా నల్లగా అందంగా వ్రాస్తోంది. వాసు ఎన్నిసార్లు ముల్లు చెక్కి వ్రాద్దామని ప్రయత్నించినా ముల్లు విరిగిపోతోంది. వాడికి విసుగొచ్చి "నాన్నగారు అన్నయ్యకి మంచి పెన్సిలు తెచ్చారు. నాదవిరిగిపోతోంది" అని అమ్మతో ఫిర్యాదు చేశాడు. అమ్మకూడ చెక్కడానికి ప్రయత్నించింది కాని విఫలమైంది. ముల్లు అస్తమానూ విరిగిపోయేది. "పోనీలే రేపు ఇంకొకటి తెప్పించి ఇస్తాను" అని అమ్మ చెప్పింది. రవి "నాన్నగారు నీకేం మంచిపెన్సిలు తేలేదులే" అని వాసుని ఏడిపిస్తున్నాడు. వాసుకి ఉక్రోషం వస్తోంది. వాడు చిన్నపిల్లాడేగా మరి. అట్లా అంటే ఎవరికి మాత్రం కోపం రాదేమిటి?

"ఏమిటోయ్ ఆముదం తాగిన మొహం పెట్టావు" అన్నాడు బాబయ్య వస్తూనే. ఇక వాసుకి ఒక్కసారి ఏడుపు ముంచుకొచ్చింది. "ఎందుకు ఏడుస్తున్నాడురా" అని బాబయ్య అడిగితే తన పెన్సిలు వ్రాయటము, వాసు పెన్సిలు వ్రాయకపోవటము, అన్నీ చెప్పాడు రవి. "నేను మంచిపెన్సిలు కొనిస్తాలేరా" అని సముదాయించబోయాడు వాసుని బాబయ్య. "అమ్మ కొనిస్తానన్నదనీ, రవి తనకే వుందని ఎగుస్తోంటే తనకు వుడుకుమోత్తనం వచ్చిందనీ" వాసు చెప్పాడు. "ఇంత చిన్నదానికి ఆడపిల్లలా ఏడుస్తారా" అని బాబయ్య పకపకా నవ్వేసరికి వాసుకి మళ్లా కోపము వచ్చింది. ఆడుకొనేందుకు రమ్మని పిల్చుకెళ్ళడానికని మురళి వచ్చాడు. వాసు ఎందుకలా వున్నాడో రవి చెప్పేటప్పటికి మురళికి సందేహమొచ్చింది. బాబయ్య ఎదురుగుండ నేవున్నాడుగా. "కొన్ని పెన్సిల్‌లు మెత్తగా ఎందుకు వ్రాస్తాయి— కొన్ని ఎందుకు విరిగిపోతాయి." అని వెంటనే అడిగాడు బాబయ్యని.

"చాల పెద్ద ప్రశ్న వేశావురా" అని బాబయ్య తల గోక్కుంటూ "నరే చెపుతా రండి" అన్నాడు. తనకి ఈ ఆలోచన రానందుకు సిగ్గుపడ్డాడు వాసు.

బాబయ్య పెన్సిలు కథ చెపుతాడంటూ పిల్లలు చుట్టూ చేరారు. 'గ్రాఫైట్ అంటే తెలుసా' అన్నాడు బాబయ్య వాళ్లెప్పుడూ ఆ పేరైనా వినలేదు. ఒకళ్ల మొహాలలోనికి ఒకళ్ళు చూసుకొన్నారు. "గ్రాఫైట్ అంటే ఏం లేదు. బొగ్గుయొక్క ఒక రూపము. నేలలో చాల లోతులో మిగిలిన ఖనిజాలకుమల్లే దొరుకుతుంది. ఈ గ్రాఫైటు చాల పెళుసుగ వుంటుంది. గాలి తగిలితే చాలు విరిగిపోతుంది. ఈ గ్రాఫైటునే కడ్డీలుగ చేసి పెన్సిలు ములుకులుగ వాడుతారు." అన్నాడు బాబయ్య.

"అంత బిరుసుగావుండే గ్రాఫైటు కడ్డీలుగ పొయ్యడాని కెట్లా సాధ్యపడుతుంది" అని అడిగింది అక్కయ్య. "ఆవిషయానికే వస్తుంట మరి" అన్నాడు బాబయ్య. ఈ గ్రాఫైటును మెత్తటి మన్నుతో కలుపుతారు. మట్టిపాలు ఎక్కువైనకొద్దీ పెన్సిలు ముల్లు దృఢంగా వుంటుంది. మట్టి కలపడంవల్ల గ్రాఫైటు పెళుసు

చప్పున చెప్పుకోండి

(1) బౌద్ధులకు భగవద్గీతవంటి గ్రంథం.
(2) భూగోళం చుట్టివచ్చిన మొట్టమొదటి నావికుడు.
(3) శతవర్ష సంగ్రామం (హండ్రెడ్ ఇయర్స్ వార్)లో ఆరితేరిన వీరనారి.
(4) 'రాధికాసాంత్వనము' రచించిన కవయిత్రి.
(5) త్రివర్ణ పతాకకు రూపురేఖలు దిద్దిన శిల్పి.
(6) 1861 లో పుట్టిన మహాకవి.

(జవాబులు 55-వ పేజీలో)

తనము కొంత వరకు తగ్గుతుంది. మట్టిపాలు తక్కువయితే ముల్లు త్వరగా విరిగిపోతుంది" అన్నాడు బాబయ్య. ఊపిరి పీల్చుకోటానికా అన్నట్లు ఒక్క నిమిషం ఆగాడు బాబయ్య.

కొన్ని పెన్సిళ్ళ ముల్లులు యెందుకు త్వరగ విరిగిపోతాయో పిల్లలకిప్పుడు అర్థమయింది. మీ కర్థమయిందా మరి.

మట్టిపాలు ఎక్కువగ వుండడంవల్లే కొన్ని పెన్సిళ్ళతో వ్రాస్తే మెత్తగా వుంటుంది. కొన్ని అంత మెత్తగా వుండవు" అన్నాడు బాబయ్య.

"H B అన్న గుర్తున్న పెన్సిళ్ళు మెత్తగాను, నల్లగాను వ్రాస్తాయి. H అన్న గుర్తున్న పెన్సిళ్ళు గట్టిగా వ్రాస్తాయి" అన్నాడు వాసు. తను కూడ వింటున్నట్టు అందరికీ తెలియాలని.

"గ్రాఫైటు, మెత్తటి మన్ను కలిపితే పెన్సిలు ములికి తయారవ్వదు. ఇంకా కొన్ని వస్తువు లవసరము. గ్రాఫైటుకణాలు ఒకదానితో ఒకటి అంటిపెట్టుకొని వుండడానికి జిగురు అవసరము. గ్రాఫైటుకణాలు ములికి చివరనుండి సులభముగా కాగితము మీద పడడానికి 'గ్రీజు' అవసరము. ఈ తయారైన గ్రాఫైటు కడ్డీలను మాయడానికి దేవదారు పలకలు ఉపయోగిస్తారు" అన్నాడు బాబయ్య.

"దేవదారుపలకే ఎందుకు ఉపయోగిస్తారు" అని వాసు అడిగితే "అది మెత్తగా వుంటుంది. కనుక" అన్నాడు మురళి. "చెక్కడానికే గాక కొరికేందకుకూడ వీలుగా వుంటుందేం" అన్నాడు బాబయ్య. మురళి తలకాయ వంచుకొన్నాడు. లెక్క ఏదన్నా రాకపోతే పెన్సిలు నోట్లో పెట్టుకు కొరికేస్తూవుంటాడు తనకి తెలియకుండనే మురళి.

"సరే అసలు కథలోకి వద్దాం. ఎక్కడ వదిలిపెట్టాం" అని ప్రశ్నించాడు బాబయ్య. "ములికి తయారు చెయ్యడానికి జిగురు, గ్రీసు అవసరమనుకున్నాము కదూ. ఎల్లా ఉపయోగిస్తారో చూద్దాము. మట్టితో కలిపిన గ్రాఫైటు జిగురుతో కలిసి ముద్దగా తయారవుతుంది. ఈ ముద్ద నుంచే గ్రాఫైటు కడ్డీలు తయారవుతాయి. కడ్డీలు తయారు చేసేముందు, ముద్దలో ఏర్పడ్డ గాలి బుడగల్ని తొలగించాలి. అందుకని గ్రాఫైటు ముద్దను సన్నరంధ్రములుగల పెద్ద జల్లెడద్వారా వత్తిడిని ఉపయోగించి వడబోస్తారు. అట్లా వడపోసేటప్పుడు దుమ్ముకణా లేమైనావుంటే జల్లెడమీద వుండిపోతాయి. జల్లెడ రంధ్రాలద్వారా సన్నటి కడ్డీలు ఏర్పడుతాయి. గాలిబుడగలు లేక

(55 వ పేజీ చూడుడు)

కథలాంటి కథ

మా తమ్ముడు ఎలక్ట్రికల్ ఇంజనీరుగా పని చేస్తున్నాడు. వానికి పైచదువులు ఇంకా చదవాలని అభిలాషవుండేది. విదేశాలకు గవర్నమెంటు వారి ద్వారాకానీ, లేకుంటే తన స్వంతానైనా సరేవెళ్ళి చదువుకోవాలనిఅనుకుంటూండేవాడు. విదేశాలకు వెళ్ళేందుకు పాస్ పోర్టుకూడా సంపాదించి రెడీగా వుంచాడు.

రోజూ స్నానంచేసి జపం చేసుకొని ఆఫీసుకి వెళ్ళేవాడు. ఇదంతా ఎనిమిది గంటల్లో జరిగేది. వాడొచ్చేసరికి దేవుడి దగ్గర అన్నీ సిద్ధంగా వుంచాలి.

ఒకరోజు మాయింటికిచుట్టాలొచ్చి హడావిడిగా వున్నాము. ఉదయం ఏడున్నరయింది. మా అమ్మాయి హడావిడిగా వచ్చి, "అమ్మా, అమ్మా, మామ జపాన్ కెళ్తాడే, అన్నీ సిద్ధం చెయ్యనే" అని తొందర చేసింది. రోజూ జపంచేసే వేళ అయింది.

పూజాద్రవ్యాలు యింకా సిద్ధంచెయ్యలేదే అని నేను దేవుని దగ్గరకు తొందరగా వెళ్ళాను.

ఇంతలోకే మాతమ్ముడొచ్చి "అదేమిటే, అక్కాయ్ యింకా దేవుడిదగ్గరే కూర్చున్నావే! ఇవాళ జపం చేసేందుకు టైం లేదు. నేను చదువునిమిత్తం జపానుకు వెళ్ళేందుకు ఆర్డరొచ్చింది. అర్జెంటుగా మద్రాసెళ్ళి మా పై అధికారులను కలుసుకోవాలి, కాస్త కాఫీ యిచ్చి బెడ్డింగు సర్దు" అన్నాడు.

అపుడు నాకు భలేనవ్వు వచ్చింది. మా అమ్మాయి జపానికెళ్తాడే అంటే రోజూచేసే జపం అనుకొన్నా. కానీ, మా తమ్ముడు జపానుకు వెళ్తాడని తెలియంగానే ఒక్కుమ్మడిగా సంతోషాశ్చర్యాలు కలిగినవి.

నిత్యజీవితంలో మనకు తెలీకుండనే అనుకక్కుయిలాంటి తమాషాలు ఎన్నో జరుగుతూంటాయికదూ!

కె. ఇందిర

కాల్గేట్‌తో దంతక్షయం కాకుండా కాపాడుకోండి

రోజంతా నోటినించి దుర్వాసన రాకుండాకూడా చేసుకోండి!



ఎందుచేతననగా; ఒకసారి తోముకుంటేనే

కాల్గేట్ డెంటల్ క్రీమ్ నూటికి 85 వంతుల వరకు దంతక్షయము లేకుండా చేసి, దుర్వాసన పోగొడుతుంది.

భోజనం చెయ్యగానే కాల్గేటును ఉపయోగించి బ్రష్‌తో పళ్ళు తోముకొన్నట్లయితే అనేకమందికి దంతక్షయం కావడం ఆగిపోతుందనీ, దంత వ్యాధుల చరిత్రలో ఇది అపూర్వ విషయమనీ, శాస్త్రీయ పరిశోధన వల్ల ఋజువైంది. అంతేకాదు. నోటినుంచి దుర్వాసన వచ్చేవారు దీనిని వాడినట్లయితే 10 మందిలో 7 మందికైనా వెంటనే గుణమిస్తుందనికూడా ఋజువైంది. ఒక్క కాల్గేట్ విషయంలోనే ఇవి ఋజువైనవి.


కాల్గేట్‌నుంచి నురనురగమంటూ వచ్చేనురగ పళ్ళ సందుల్లోకి లోపలికంటా చొచ్చుకుపోయి, అక్కడ కుళ్ళి పోయి ఉండే ఆహార పదార్థాల పలుకులను బయటికి గిలా వేస్తుంది. పళ్ళు చాలా చెడిపోడానికి, దుర్వాసన రావడానికి కారణం ఆ పలుకులే.

కాల్గేట్‌తో పళ్ళు తోముకోవడమంటే పిల్లలకు చాలా సరదా; ఎందుకంటే దానినుంచి వచ్చి చాలా సేపు ఉండే పిప్పరమెంటు వాసనంటే వారు చెవి కోసుకుంటారు.

మీకు పళ్ళపొడి అలవాటైతే, కాల్గేట్ పళ్ళపొడివల్లకూడా ఇన్ని లాభాలూ ఉన్నాయి ....ఒక డబ్బా కొన్ని నెలలు వస్తుంది:

కాల్గేట్‌తో నిత్యమూ పళ్ళు తోముకొంటే.

- ✓ దంతక్షయం కాదు
- ✓ దుర్వాసన ఉండదు
- ✓ దంతాలు మల్లె పువ్వుల్లాగ ఉంటాయి



తెల్లని పళ్ళకోసం, నోటి శుభ్రత కోసం.....ప్రపంచంలో మరే టూత్ పేస్టుకంటె కాల్గేట్‌నే హెచ్చుమంది కొంటారు.

DCG. 29OT T

త్యాగం

(27-వ పేజీ తరువాయి)

ఎందుకు జరుగుతుంది అన్న విషయం తెలిసి కూడా పొరబడుతున్నావు.

పురు: అయితే జగ్గయ్య అబద్ధాలు చెప్ప వచ్చు. కాని నేను నాకండ్లతో చూచింది?

ప్రకా: నీవు నీకండ్లతో ఏం చూశావ్?

పురు: కమలా - ప్రభాకర్ల ప్రేమ కలాపాలూ, కేళీ విలాసాలు! ఒక్కటేమిటి - చెప్పాలంటే చాలా వున్నవి. ఛీ! ఛీ! కులానికి కళంకం తెచ్చిన కులటల విషయం నా ముందెత్తకు.

ప్రకా: అందుకే నీకు హృదయ నేత్రం లేదన్నాను. పవిత్రమైన ప్రేమతత్వాన్ని అర్థంచేసుకోలేక తుచ్ఛమైన కామవాంఛనే ప్రేమగా భావించడం ఖచ్చితంగా మూర్ఖత్వం. అందుకే పెద్దలు "ఆత్మవిమర్శ లేనివారు ఔన్నత్యం పొందలే"రన్నారు. పురుషోత్తం! నేను ప్రశ్నించిన ప్రశ్నకు సరియైన సమాధానమివ్వు. నీవు నీ తల్లిని ఎలా చూచేవాడివి?

పురు: మాతృ దేవతగా!

ప్రకా: నిన్ను మీ తల్లి ఎలా చూచేది?

పురు: ప్రాణంకంటే ఎక్కువగా!

ప్రకా: అలా చూడడానికి కారణం? (పురుషోత్తం మాట్లాడడు.) ప్రేమ! అంతేనా? ప్రేమచేతనే ప్రపంచం సృష్టింపబడింది. ప్రేమయే సర్వలోక రక్షణ. పూవులలో మకరందం వుంటేనేగాని తుమ్మెదలు వాటిని చేరవు. అట్లాగే ఒక ఆశ. ఒక ప్రేమించే వ్యక్తి, ప్రతిమానవునికి వుంటేనే గాని, జీవితాశ, జీవిత మాధుర్యం లేదు. అలాంటి మాతృప్రేమ కమల - ప్రభాకర్ల ప్రేమ. పద. కోర్టు టైం అయింది. అక్కడ కమలచేసిన త్యాగం. ఆమె నిర్మల ప్రేమ, పవిత్రహృదయం అర్థంకాగలదు.

పురు: (విచారిస్తూ ప్రకాశాన్ని ఆలింగనం చేసుకొని గుద్గదంతో) ప్రకాశం! అజ్ఞానాంధకారంలో మునిగివున్న నాకు విజ్ఞానభిక్షపెట్టి నా కళ్ళు తెరిపించావు. (చెయిపట్టుకొని) మీలాంటి త్యాగమూర్తులు విశాలహృదయులు వుంటే దేశం ఎంతో బాగుపడుతుంది. పద! నా ప్రాణాలైనా అర్పించి నా కమలను కాపాడుకుంటాను.

ప్రకా: (సంతోషంతో) నిజంగానా? నీవెంత మంచివాడవు పురుషోత్తం! (ఆలింగనం చేసుకొని) పద త్వరగా, గోవిందం గారిని తక్షణమే కోర్టుకు రమ్మని కబురు పంపాలి.

పురు: ప్రభాకర్ని కూడా అర్జంటుగా



చిత్రకారుడు: ఎగ్గోని శ్యామసుందర్, గుత్తి.

రమ్మని టెలిగ్రాం ఇవ్వాలి.

((ఇద్దరు వెళ్తారు)

తెర

9 వ రంగం

(అనంతపురంలో సెషన్సు కోర్టు. సమయం: ఉ॥ 10 గం. కోర్టు అలంకరించి యుండును. వకీలు సూర్యకాంతం మరియు ప్రాసిక్యూటరు, పురుషోత్తం, మారువేషంలో ప్రకాశం తదితరులు కూర్చుని వుంటారు.)

సున్న: (ప్రవేశిస్తూ) హుషార్! అయ్యగారు దయచేస్తున్నారు. (ప్రక్కకు జరుగును).

జడ్జి: (ప్రవేశం కోర్టులోని వారంతా లేచి నమస్కరిస్తారు. జడ్జి అందరికీ నమస్కరించి కూర్చుంటాడు. అందరు కూర్చుంటారు ప్యూనుతో) ముద్దాయిని హాజరు పెట్టమను.

ప్యూను: జమేదారుగారూ! ముద్దాయి కమలను హాజరు పర్చండి.

(కమలను తీసుకొనివచ్చి బోనులో ప్రవేశపెడతారు.)

ప్రాసి: ప్యూన్! జగ్గయ్యను పిలూ!

ప్యూను: (ముందుకు వెళ్లి) జగ్గయ్యగారు! జగ్గయ్యగారు! జగ్గయ్యగారు!

జగ్గ: వస్తున్నాను బాబూ! వస్తున్నాను. (జగ్గయ్య వచ్చి బోనువద్ద నిలుచుండి జడ్జీగారికి నమస్కరించును.)

జడ్జి: ప్రాసిక్యూటరు గారూ! జగ్గయ్య వాజ్మూలం విన్నంతవరకు చాలు. ఇక ఆర్గ్యుమెంట్సు కానివ్వండి. కేసు త్వరగా తీర్మానం కావాలి.

ప్రాసి: చిత్తం! చిత్తం! (లేచి కోటూ, పై వస్త్రాలు సర్దుకుంటాడు. జగ్గయ్య ప్రక్కకెళ్లి కూర్చుంటాడు.) (గొంతు సవరించుకొని) యువరానర్! ఇదివరకు ముద్దాయిపై సాక్షులు చెప్పిన స్టేటుమెంట్సు కోర్టువారికి తెలిసిన విషయమే. కమల వ్యభిచారిణి అనీ, ప్రభాకర్ని ప్రేమించిందని, ఈ సంగతి ఆమె భర్తకు తెలియగా ఆమెను ఇంటినుండి వెళ్లగొట్టాడనీ, అప్పుడు కమల తన ప్రియుడైన ప్రభాకర్ వూళ్లో లేనందున తన రెండవ ప్రియుడైన రంగడివద్ద కెళ్లి తన్ను చేపట్టుమని కోరగా రంగడు నిరాకరించాడనీ, అంతలో కమల రంగణ్ని పిస్తోలుతో కాల్చి చంపిందని జగ్గయ్య చెప్పిన సాక్ష్యం వల్ల ఋజువయింది. ఒకటి భర్త త్యజించడం, రెండవది రంగడు నిరాకరించడం ఈ రెండు సమస్యలమధ్య ఆమె కేమార్గం కానరాకపోవటంవల్ల కోపొద్రిక్తురాలై కమల రంగణ్ని చంపిందనటానికి ఏట్టి సందేహము లేదు.

సూర్య: (బల్ల గుద్దుతూ లేచి) యువరానర్! ప్రాసిక్యూటరు గారు ఇందాక చెప్పిందంతా సర్వాబద్ధం! రంగడు రౌడీ అని. పట్టి త్రాగుబోతనీ స్వయంగా సాక్షులే చెప్పారు. అట్టి వాణ్ని (బల్ల గుద్దుతూ) కమల ఎట్లు ప్రేమిస్తుంది? ఒకవేళ ప్రేమించినా వారి ప్రేమలు అన్యోన్యంగానే వుంటాయని కోర్టువారికి తెలియక పోలేదు. ప్రేయసి ప్రియుణ్ని పిస్తోలుతో కాల్చి చంపినట్లు నేనిదివరకెన్నడూ వినియుండలేదు. కమల నిజంగా దురభిప్రాయం గలదే అయితే ముందు తనభర్తను చంపేది. కాబట్టి ఇదంతా జగ్గారావు, కమల జీవితాన్ని నాశనం చేయాలని పన్నిన పన్నాగం. ఈ విషయం పోలీసువారు కనిపెట్టకుండా కమలపై ఈ కేసు మోపడం అన్యాయం.

ప్రాసి: (బల్ల గుద్దుతూ) యువరానర్! వకీలుగారు వాదించిన దానిలో పాయింటు సున్నండి. పోలీసువారు ఎంతమాత్రం పొరపడలేదు. ఎస్. ఐ. గారు హత్యగావించిన స్థలానికి వెళ్ళేసరికి శవంవద్ద కమల పిస్తోలుపట్టుకొని నిల్చుని వుందని చెప్పినారు. రెండవ - మూడవ సాక్షులు చెప్పిన వాజ్మూలం ప్రకారం రంగణ్ని కమలయే చంపినట్లు ఋజువైంది. ఎగ్జామిన్ చేసిన డాక్టరుగారు సర్టిఫై చేసి వున్నారు. పోస్టుమార్టం చేయగా శవంలో దొరికిన గోలీగుండు మరియు కమలవద్ద పట్టుబడ్డ రివాల్వరు కోర్టులో దాఖలు చేయబడి వున్నాయి. భర్తను విడిచి బజారులో తిరిగే స్త్రీ హత్యచేయుటకు వెరుస్తుందా? కాబట్టి కోర్టువారు సాక్షులు చెప్పిన వాజ్మూలం నమ్మి "త్రి-నాట్-టూ" (302) సెక్షన్ ప్రకారం ఇంతకుముందు ముద్దాయి కమలకు ఇవ్వబడ్డ ఉరిశిక్ష మరల విధించవలెనని నేను కోర్టు

★ త్యాగం ★

వాణ్ని ప్రార్థించుకుంటున్నాను. (కూర్చుంటాడు)

జడ్జీ: సూర్యకాంత్ గారూ! ఇంకా మీరేమైనా ఆర్గ్యుమెంటు చేస్తారా?

సూర్య: ఎస్ సార్! (లేచి) యువరానర్! ఈ కేసులో సాక్షులు చెప్పిన సాక్ష్యాలాని కొంత విలువ ఇవ్వాలో కోరువారికి విశదమయ్యే వుంటుంది. సాక్షుల స్టేటుమెంటుకున్నా, కేసుకిన్నీ సంబంధమే లేదు. ఎస్. ఐ. గారి సాక్ష్యం మరీ హీనంగా వుంది. ఆయన కేవలం జగ్గారావుగారి స్టేటుమెంటు మరియూ 162 స్టేటుమెంటు ఆధారంతో కమలను అరెస్టు చేశామంటారు. కానీ కమల భర్తను, లేక ఆమె గ్రామ పెద్దల్ని విచారించి కమల వ్యభిచారిణా కాదా? ఆమె రంగణ్ని ప్రేమించిందా లేదా? అన్న విషయం తెలుసుకున్నట్లు ఆతడు ప్రవేశపెట్టిన రిపోర్టులో ఎక్కడా లేదు. ఉన్న నిజం బయటపడుతుందేమో అని పాపం ఎస్. ఐ. గారలా చేయలేదు. ఇది క్రిమినల్ ప్రొసీజరుకు కేవలం విరుద్ధం. ఈ ఒక్క పాయింటుమీదనే ఈ కేసు త్రోసివేయవలసివుంటుంది. సుమారు పదిగజాల దూరంలోవుండి పిస్తోలుతో కాల్చగా, అట్టి మంగుగుండు స్పీడువల్ల కలిగిన గాయమని డాక్టరుగారు చెప్పినారు. కమల రంగణ్ని పిస్తోలుతో కాల్చినప్పుడు వారిద్దరి మధ్య కేవలం రెండు గజాల స్థలం వుందని జగ్గారావు చెప్పినాడు. ఇద్దరి వాఙ్మూలం కలవక పోవటానికి కారణం? పది గజాల దూరంలో వున్న మరో వ్యక్తి ఈ హత్య చేసినట్లు వీరి స్టేటుమెంటు ద్వారా తేలిపోయింది. పోలీసువారు కమలవద్ద పట్టుకున్నామన్న పిస్తోలు ఆమెది అవటానికి తగిన ఆధారాలు పోలీసువారు ఏమీ చూపలేదు. ఒక పేదరాలికి పిస్తోలెలా చిక్కుతుందో అర్థంకాని విషయం! కాబట్టి కమల నిర్దోషి యవటానికి అభ్యంతరమే లేదు.

ప్రాసి: (బల్ల గుద్దుతూ లేచి) ఇంపాసిబుల్! ఇంపాసిబుల్! యువరానర్! కమల నిర్దోషి యని ఋజువు చేయనంతవరకూ ఇప్పుడు ప్లీడరుగారు చెప్పింది నమ్మడానికి వీలులేదు (ప్లీడరుతో) ఏమండీ! మీ దగ్గర తగిన ఋజువు వుందా?

ప్రకా: ఉంది! ఋజువు! (లేచి గడ్డం మీసం తీసివేసి) కమల నిర్దోషి. ఖూనీ చేసింది నేను. కావాలంటే ఈ పిస్తోలు పరీక్ష చెయ్యండి. (అందరూ ఆశ్చర్యంగా చూస్తూవుంటారు. జగ్గయ్య గజగజ వణికిపోవును)

జడ్జి: (బెల్ కొట్టును.)

సున్న. (దగ్గరికి వచ్చును.)

జడ్జి: అతని దగ్గర పిస్తోలు తీసుకురా (ప్రకాశాన్ని చూపును)

సున్న: (ప్రకాశంవద్ద పిస్తోలు తీసుకొని న్యాయమూర్తికిచ్చును)

జడ్జి: (పిస్తోలును పరీక్షిస్తూ ప్యూనుతో) పోలీసువారు దాఖలుచేసిన ఆయుధాలు తీసుకురా!

ప్యూను: చిత్తం సార్! (వెళ్లి ఒక పిస్తోలు, ఒక కాలిన కార్తూసు గుండూ తెచ్చి జడ్జీగారికిస్తాడు)

జడ్జి (రెండింటినీ జాగ్రత్తగా పరీక్షించి) అబ్బాయ్! నీ పేరు?

ప్రకా: ప్రకాశం!

జడ్జి: మీ తండ్రి పేరు?

ప్రకా: దివాకర్.

జడ్జి: నీవు కాల్చిన గోలీ నెంబరు చెప్పగలవా?

ప్రకా: తమ ఆజ్ఞ అయితే చెప్పగలను.

జడి: ఏది చెప్పు?

ప్రకా: నాలుగువందల అరవై నాలుగు.

జడ్జి: రంగణ్ని నీవెందుకు చంపావు?

ప్రకా: న్యాయమూర్తులు అడుగుతున్నారు గనుక ముఖ్యమైన కారణాలు కొన్ని చెప్తాను వినండి. రంగడు రౌడీల్లో ప్రముఖుడు, దోపిడిదొంగ, త్రాగుబోతు, జూదరి. వానిపేరు చెప్పితే సూర్యాపేట హడలెత్తిపోయేది. వాడు ప్రజల నెవిధంగా బాధపెట్టాడో అది అనుభవించినవారికే తెలుసుంది. కమలను ఒంటరిగా పరాభవించ చూచిన ఈ పాపాత్ముడికు జగ్గయ్యకు సహాయకుడుగా తిరిగాడు, రంగడు. (జగ్గయ్య వణకును) తుదకు ఐదువందల రూపాయల ఆశించి కమలను పిస్తోలుతో కాల్చబోయాడు. ఆ సమయాన నేను నా చేతిలో వున్న పిస్తోలుతో వాణ్ని కాల్చి కమలను రక్షించాను.

జడ్జి: మరి నీవు మారువేషంలో వుండ్డానికి కారణం?

ప్రకా: ప్రభువులు ముఖ్యమైన ప్రశ్నే ప్రశ్నించారు. అయ్యా! కొంతకాలం క్రితం నేనీ జగ్గయ్యగారివద్ద గుమాస్తాగా వుండేవాణ్ణి. అతడు కమలను ప్రేమించ ప్రయత్నించాడు. కమల నిరాకరించింది. ఆ ద్వేషంవల్ల ఆ అమ్మాయితండ్రి కిచ్చిన వందరూపాయల అప్పు ఎనిమిదివందలగా మార్చి వాళ్లపై అబద్ధపు జప్తునామా పంపాడు. ఆ చింతతోనే కమల తండ్రి గోపాలం అంతిమొందాడు. ఇల్లు జప్తుచేస్తున్న సమయంలో గోపాలంగారి స్నేహితుడు గోవిందం అడ్డుపడి బాకీ చెల్లించి ఇల్లు జప్తు కాకుండా కాపాడాడు. ఎవరు దిక్కులేని కమలను తన ఇంటికి తీసుకెళ్ళి పురుషోత్తం అనే అతనికిచ్చి పెళ్ళిచేశాడు. కమల సుఖంగా జీవిస్తున్న సమయంలో ఆమె నెలాగైనా వశపర్చుకోవాలని జగ్గయ్య నా సహాయం కోరాడు. దానికి నేను ఒప్పుకోలేదు. కమలను నీవుపెట్టే కష్టాలనుండి కాపాడతానని ప్రతిజ్ఞ చేశాను. నన్ను నౌకరీలోనుంచి తీసివేశాడు. అప్పటినుండి ఈ మారువేషంతో జగ్గయ్య ఆడే కపటనాటకమంతా కనిపెడుతూ కమల రంగనిచేత చావకుండా రక్షించాను. జగ్గయ్య దొరకకుండా పారిపోయాడు. లేకపోతే ఇప్పుడే అతని అంతు కూడా కనుక్కునేవాణ్ణి.

జగ్గ (జగ్గయ్య లేచి పారిపోబోవును.)

జడ్జి: (జగ్గయ్యను చూచి బెల్ కొట్టుచూ) ఎస్ ఐ గారూ! జగ్గయ్యను అరెస్టు చెయ్యండి. (అని ఫైసలా వ్రాయును.)

జగ్గ: (వణకుతూ తెల బోవును.)

ఎస్. ఐ: ఎస్ సార్. (సెల్యూటు చేసి పోలీసులవైపు అరెస్టు చెయ్యండన్న దృష్టితో చూస్తాడు.)

802: (వెళ్లి జగ్గయ్యను అరెస్టుచేస్తాడు.)

జగ్గ: (చేతులు జోడించి వణకుతూ) అయ్యా! జడ్జీగారూ! నేను నిర్దోషినండీ! నేనంటే ప్రకాశంకు గిట్టక నాపై అన్నీ అబద్ధాలు చెప్తున్నాడండీ. అసలు న్యాయముందా - ఈ లోకంలో?

జడ్జి: న్యాయాన్యాయ విచారణ తుదపరి తెలుస్తుంది. త్వరపడకు. (ఫైసలా వ్రాసిన కాగితాలు చదివి వినిపిస్తాడు.) మానవ సమాజంలో కూడా రాక్షసులున్నారని నేడు ఋజువైంది. మానవునిపట్ల మానవుడు ద్రోహం చేయుట సరియైనది కాదు. పేదలు ఒకవైపు కడుపుమండి చస్తూవుంటే వారికి సహాయం చేయుటకు బదులు బాధలపాలు చేయుటం ఎంత క్రూరకృత్యమో చెప్పతరం కాదు. ప్రభుత్వం దీనిపైన తగిన చర్య తీసుకుంటుంది. పరస్త్రీని తల్లిగా, పరద్రవ్యమును మట్టిపెళ్ళగా భావించాలని మన భారతదేశ నియమము. కాబట్టి వీటికి వ్యతిరేకంగా ప్రవర్తించినందులకున్నూ, కమలపై అబద్ధపు సాక్ష్యం చెప్పినందులకున్నూ జగ్గయ్యకు పదిసంవత్సరముల కఠిన శిక్ష విధించడమైనది.

(రెండవ కాగితంతీసి చదువును.)

పోలీసువారు కమలపై పెట్టిన కేసులో తగిన ఆధారాలు చూపించనందున కమల నిర్దోషి అనితోచి ఆమెను విడుదలచేయడమయినది.

(మూడవ కాగితం తీసి)—ఒక భారతీయ నారీరత్నాన్ని దుష్టులచేతిలోనుండి రక్షించుటకై తనజీవితాన్ని త్యాగంచేసినందులకు ప్రకాశానికి నా అభినందనములు. ప్రకాశం ఆదర్శప్రాయుడు, సమాజోద్ధారకుడు, నిస్వార్థస్వభావుడు అని భావించవలసిందే కాని, ఒక వ్యక్తిని హత్యచేయడానికి ఎవరికి అధికారం లేదు. ఒకవేళ ఎవరైనా తనను లేక ఇతరులను బాధపెట్టుచున్నప్పుడు కోర్టుకు తెలియపర్చి శాంతంగా పరిశీలించడం కోసం న్యాయాధికారిని కోరటం సరియైన పని. ప్రకాశం త్వరపడి రంగణ్ణి హత్యచేసినందులకు చట్టరీత్యా త్రీ-నాట్-టూ (302) సెక్షన్ ప్రకారం ప్రకాశానికి ఇరవై సంవత్సరాలు కఠినశిక్ష మరియు గవర్నమెంటు పర్మిషన్ లేకుండా పిస్తోలు ఉపయోగించినందులకు ఆరునెలల నిర్బంధ శిక్ష విధించడమైనది.

(లేచి వెళ్ళును. అందరు లేచి నిల్చుంటారు.)

ఎస్. ఐ.: (పోలీసుకు జగ్గయ్యపై హుషారుచేయును. పోలీసులు జగ్గయ్యకు బేడీలు వేసి) పదవయ్యా! వరంగల్ సెంట్రల్ జైలుకు.

కమ: దుర్మార్గుడా! నీపాపం బ్రద్దలైంది.

జగ్గ: కమలా! విడుదలైవచ్చాక నీరక్తం కళ్ళచూడకపోతే నాపేరు జగమెరిగిన జగ్గారావే కాదు. తెలుసా?

ప్రకా: (జగ్గయ్యతో) నోర్ముయ్! వెధవా! ఇకనైనా బుద్ధితెచ్చుకోరాదూ! పశువా! (ముందుకు దూకును.)

జగ్గ: (కోపంతో) ఆ! ఏమన్నావ్? (ముందుకు దూకును.)

ఎస్. ఐ.: కుస్తీలు చాలించవోయ్ జగ్గారావూ!

పోలీ: (జగ్గయ్యను బలవంతంగా నెట్టుకుంటూ తీసుకెళ్తారు.)

ఎస్. ఐ.: ఏయ్! ఫోర్ ట్వంటీ! ప్రకాశాన్ని అరెస్టుచెయ్.

పోలీ: ఎస్ సార్! (సెల్యూట్ చేసి ప్రకాశంచేతికి బేడీలు వేయును.)

కమ: (తన్ను రక్షించిన ప్రకాశానికి శిక్ష పడినందుకు చింతిస్తూ) అన్నయ్యా! (ప్రకాశంవద్ద కెళ్ళి చేతులు పట్టుకొనును)

ప్రకా: (దుఃఖంతో) చెల్లాయ్!

కమ: అన్నయ్యా! నా గురించి మీరెందుకిలా విషం త్రాగారు? ఈ తుచ్ఛమైన అబలను రక్షించి మీ అమూల్యమైన జీవితాన్నెందుకు నాశనం చేసుకున్నారు? నన్నప్పుడే ఆ రంగని చేతుల్లో చావనిస్తే మీకీ గతి సంభవించేది కాదుగదా! మీలాంటి త్యాగమూర్తులింకెంతో ఒకరున్నా చాలు. దేశమాత ఎంతో గర్విస్తుంది! మాబోటి అబలలు వేయిమంది వున్నా ఏం ప్రయోజనం?

ప్రకా: చెల్లాయ్! నీవలా చింతించకు. దేశోద్ధరణకై త్యాగమూర్తులను తయారుచేయటం స్త్రీల బాధ్యత. స్త్రీ తన కరుణాశక్తివల్ల కఠిన హృదయాన్ని కూడా కోమల హృదయంగా మారుస్తుంది. పశువుని మనుష్యునిగా మారుస్తుంది! కులభేదాలు కూలద్రోసి, సమాజంలోని మూఢవిశ్వాసాన్నంత మొందిస్తుంది. నీవు నాపై చింతమాని పావనకరుణాపథ మవలంబించి దేశక్షేమముకై పాటుపడు.

పోలీసులు: } పదవయ్యా పద! త్వరగా జైలు చేరుకోవాలి.

గోవిం (ప్రవేశిస్తూ) కమలా! కమలా!

కమ: (గోవిందం దగ్గరకు వెళ్ళి) చిన్నాన్నా! (కౌగిట చేరును)

గోవిం: అమ్మా! నీవు నీ చిన్నాయన్ని మర్చిపోయావా? నా ఇంటిలో నీకెప్పుడైనా ఆశ్రయం లేదన్నానా? నీ వెందుకు రాలేదమ్మా? (ప్రకాశాన్ని చూడకుండానే తల నిమురును)

పురు: (ప్రకాశాన్ని కౌగలించుకొని) ప్రకాశం! (బిగ్గరగా) ప్రకాశం! నేను మొదటే కేసు ఒప్పుకోవద్దని చెప్పాను. నీవు వినిపించుకోలేదు. మా గురించి నీవు నీ జీవితాన్ని నాశనం చేసుకొన్నావ్! మేంకూడా మీతోపాటూ!......

పోలీ: (ఇరువుర్నీ దూరంచేయ ప్రయత్నించును)

ప్రకా: (పురుషోత్తం మాటకు అడ్డువచ్చి) పురుషోత్తం! అస్థిరమైన జీవితంపై మమకారంతో విధ్యుక్తధర్మాన్ని మరచిపోవటం మానవతకాదు. ప్రాణభీతిచే సత్యాన్ని వదలటం ఉచితంగాదు. అదుగో! కమల! నీకొరకై నిరీక్షిస్తోంది. అమ్మాయి నిర్దోషియని నేనిదివరకే చెప్పాను. నీవామెపై ఎలాంటి సంకోచం పెట్టుకోక పూర్వంమాదిరిగా మళ్ళీ మీరు కలిసిమెలిసి జీవించండి. (కమలతో) చెల్లాయ్! పురుషోత్తం తెలియక నీపట్ల కఠినంగా ప్రవర్తించి నిన్ను కష్టాలపాలు చేశాడు. అవన్నీ నీవుమర్చిపో. చెల్లాయ్! నివ్కల్మష హృదయంతో నీవాయన్ని స్వీకరిస్తావని నేనాశిస్తున్నానమ్మా.

పురు: (ప్రేమతో ఆప్యాయంగా) కమలా!

కమ: స్వామీ! (పాదాలకు నమస్కరించును)

పురు: (చేతులు పట్టుకొని) కమలా! నీకు నేనెంతో ద్రోహంచేశాను. నన్ను క్షమించు.

కమ: స్వామీ! నన్ను మీ రీవిధంగా అవమానించకండి. నేను మీ పాద దాసిని.

ప్రభా: (ఆదుర్దాగా పరిగెడుతూ పెద్దగా పిలుస్తూ) వదినా! వదినా! అమ్మా! (కాళ్ళపైపడును.)

కమ: నాయనా! ప్రభాకర్! (తల నిమురుతుంది)

ప్రభా: అమ్మా! నిన్ను మళ్ళీ ఎప్పుడైనా యీ కళ్ళతో చూస్తానో లేదో అని బాధపడ్డాను, నా బాధలన్నీ దూరమైనాయి మాతృదేవతను దర్శించుకొన్నాను. నా జీవితం ధన్యమైంది.

పురు: (ప్రభాకర్ చేతులు పట్టుకొని) ప్రభాకర్! నన్ను క్షమించవూ? నీ పవిత్ర ప్రేమను అర్థంచేసుకోలేక నిన్నవమానించాను. బుద్ధిహీనుణ్ని!

ప్రభా: విచారపడకన్నయ్యా! ఇదిమానవులో సహజంగా జరుగుతూనే వుంటుంది. (ప్రకాశంవైపుచూచి) ప్రకాశ్! ఇదేమిటి మీరు ఇనుపసంకెళ్ళలో...(దగ్గరకు వెళ్లును)

ప్రకా: ఇవి ఇనుపసంకెళ్ళుకావు... ప్రభాకర్! నా జీవిత పరమార్థమునకు చిహ్నాలు. భారతనారి రక్షణదీక్షా కంకణాలు! (కండ్లకద్దుకుంటూను) వెళ్ళివస్తాను. (నమస్కరించి పోలీసులతో వెళ్ళును)

అందరు: (ముందుకు రెండడుగులువేసి) ప్రకాశం! ప్రకాశం! ★

[తెర]

(సమాప్తం)



మహిళలకొక మంచిమాట

(గ్రంథపఠనం మానసిక ఆరోగ్యం కలిగించే బుద్ధి పరిశ్రమ. తీరిక సమయాలు పొల్లు పుచ్చక స్త్రీలు వీలు చిక్కినప్పుడల్లా చదువవలసిన పుస్తకాలెన్నో ఉన్నాయి. దీనివల్ల సంసారంలో శాంతి, మనస్సులో కాంతి నెలకొంటాయంటారు రచయిత్రి.)

ఈకాలంలో చదువుకున్న ఆడవాళ్ళకు, చదువుకోని ఆడవాళ్ళకు కూడా విజ్ఞానం, దానిని తెలుసుకోవాలనే కుతూహలం కూడా సన్నగిల్లి పోతున్నాయనడంలో సందేహం లేదు. అసలు క్రిందటి శతాబ్దంలో కన్న కూడా తగ్గిపోతుందా అని విచారపడవచ్చు. క్రిందటి శతాబ్దంలో స్త్రీల సంగతి వేరు. నేటి మన పరిస్థితి వేరు. వారికి గృహకార్య నిర్వహణతోనే గడిచిపోయేవి రోజులన్నీ. అయినప్పటికి పాపం తీరిక చేసుకొని ఏ రామాయణమో భాగవతమో పఠించేవారు. వారి దృష్టి ఆధ్యాత్మిక విషయాలపై కేంద్రీకరింపబడి ఉండేది. ఇంట్లో జరిగే వేద పాఠాలు శాస్త్ర చర్చలు వారి మనస్సులో నిలిచిపోయేవి. వారికంతగా విజ్ఞానవిషయాలు తెలియవని వారికి తెలుసును. వారు నిర్వహించవలసిన విషయాలు చాలా ఉండేవి. అప్పుడు పాతిక ముప్పైమంది ఉండే ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. కాబట్టి స్త్రీకి గృహనిర్వహణ ఒక పెద్ద బాధ్యత. అయితే నేడు మనలో చాలమందికి విజ్ఞానవిషయాలను నేర్చుకునేందుకు అవకాశాలు ఎక్కువ. మనలో చాలామందికి ఇంగ్లీషు మాటటుంచి తెలుగు పుస్తకాలనైనా అర్థం చేసుకోకలిగిన దాటి భాషవచ్చునా? మనకి తీరిక సమయం కూడా ఎక్కువే. మధ్యాహ్నమంతా మగవారు ఆఫీసుకి, పిల్లలు స్కూళ్ళకు వెళ్ళిపోవటంవలన మనకు తీరుబడిగా ఉంటుంది. రాత్రి వారికివలె గుడ్డిదీపాల ముందు కూర్చోనక్కర్లేదు. మనకి అనేక గ్రంథాలయాలు పుస్తకాలను సరఫరా చేస్తాయి. అనేక పత్రికలు పావలాకీ, అర్ధకీ వస్తూంటాయి. అయితే మనం ఈ సదవకాశాలను వినియోగించుకొంటున్నామా? అథమం తెలుగు భాషలోనైనా ఏమూల ఏముందో చూస్తున్నామా? చాలామంది వినియోగించుకోరు. తీరిక సమయాన్ని ఏవో పనికిరాని చవక డిటెక్టివ్ పుస్తకాలను చదవడంవలనో సినిమా సంగీతంతో ఆనందించడంవలనో, ప్రక్క ఇంటి ఇల్లాలితో ప్రపంచ వ్యవహారాలను కూలంకషంగా చర్చించడంతోనో, నిష్ప్రయోజనకరమైన ఆలోచనలతోనే వృథా చేస్తున్నారు.

సి. అన్నపూర్ణ

ఇంగ్లీషు రాదు కాబట్టి మాకు విజ్ఞానం నేర్చుకొనే అవకాశం లేదని కొందరంటారు. ఈ వాదం వారికి విజ్ఞానాభిలాష లేకపోవడాన్ని సూచిస్తుంది కాని మరొకటి కాదు. ఒక్కసారి యీ తెలుగుభాష నలుమూలలా పరికించండి. తెలుగుభాషలోని విజ్ఞానాన్నంతా అలవరచుకొన్న మీదట కదా అయ్యో! మనకి ఆంగ్లభాషావిజ్ఞానం రాదు అనుకోవడం! విజ్ఞాన విషయంలో మనభాష ఈమధ్య చాలా విధాల వృద్ధిపొందింది. అనేక విజ్ఞానవిషయిక గ్రంథాలు అనువదింపబడ్డాయి. వేదాంతగ్రంథాలు, నవలలు, పద్య కావ్యాలు, ఆర్థికశాస్త్ర విషయాలు, శరీరశాస్త్ర పరిచయగ్రంథాలు రాజకీయాలు ప్రపంచ వ్యవహారాలు ఇవన్నీ అంత పెద్ద ఎక్కువగా కాకపోయినా కొంతవరకైనా తెలుగులో వచ్చాయి. మన తీరిక వేళలో అవి చదువవచ్చును. ఎందుకు మనకీ శాస్త్ర విషయాలు? ఈ విజ్ఞానమంతా ఇనుపపెట్టెలో పెట్టిదాచుకోనేందుకా? అనే ప్రశ్న అజ్ఞానమూలంగానే అంకురిస్తుంది. విజ్ఞానం ఒక దీపం వంటిది. అది మనహృదయాలలో దశాబ్దాలుగా కాపురం ఉంటూన్న అజ్ఞానాంధకారాన్ని పోగొడుతుంది. మనకి విశాలదృక్పథాన్ని కలిగిస్తుంది. ప్రతిదినం, మన గృహవిషయాలందు, ఇరుగు పొరుగులతోడి వచ్చి తీవ్రరూపం ధరించే సమస్యలను తృణప్రాయంగా చూడకలిగి మనస్సును ప్రశాంతంగా ఉంచుకోకలిగిన గంభీరత అలవడుతుంది. ఈ విజ్ఞానపు వెలుగువలన, అన్నిటికన్నా ముఖ్యం మన బుద్ధిబలాన్ని అధికం చేసి మనం ఎందుకు జీవిస్తున్నామో, మనం ఏ ఆదర్శాలకోసం జీవించాలో మన బ్రతుకుబాటను ఎలా సర్దుకోవాలో అర్థమవుతుంది. ఈ విషయాలు అర్థంకాక ఎన్ని కోట్ల జీవితాలు ఆశాభగ్నమై అంతం కాలేదు!

కాబట్టి ఎన్ని వీలైతే అన్ని పుస్తకాలను ఎపుడు వీలైతే అప్పుడు చదవండి. అయితే ఏ పుస్తకాలను పడితే ఆ పుస్తకాలను చదువవద్దు. వంద మంచిపుస్తకాలను చదవడం వలన కలిగే వికాసం ఒక్క చెడ్డపుస్తకం చదవడంవలన సమూలనాశనం కావచ్చును. మీరు చీరలకోసం, నగలకోసం, నిత్యావసరాల కోసం డబ్బుని ఎలా కేటాయించుకొంటారో అలాగే పుస్తకాలకోసం కూడా కేటాయించుకోండి. నెలకొక్క మంచి పుస్తకం కొనుక్కోండి. మీ సమీపంలో

సరిశ సలహా!

నాకు—అంటే... నాకే కాదు—బహుశా మీకు కూడా—అంటే మనకందరికీ 'మితం'—అన్నిట్లోనూ ఎంతో ముఖ్యం. మాటల్లో, ఖర్చులో, ఆఖరికి వంటల్లో, అంగుళ్లోనూ, కూరల్లో వేయవలసిన నూనె, కారం, ఉప్పు, దగ్గరనించీ 'మితం' కావాలి. అంతేకాదు. 'మితం'లోనూ మితమే కావాలి. 'అతిమితం' పనికిరాదు. 'అమితం' అసలు అనర్థం!

'మితంగా' అంటే అతివృష్టి, అనావృష్టి లేకుండా శరదృతువులా కాపురం వెళ్ళబుచ్చాలి. ఉన్నదంతా ఒలకబోసుకోడం హోదాకైనా తగదు. లేనిదంతా తెచ్చుకోడం ఆదాకైనా తగదు.

ఒక్కమాటలో 'మితం' మన 'మతం' కావాలి.

యక్ష ప్రశ్నలు

మధ్యతరగతి మగువలు

హనుమావతి

జన్మంటూ ఎత్తాక ప్రతివారికీ కొన్ని అభిరుచులుంటాయి. ఆడవాళ్ళ విషయంలో వీటినే "సరదాలు" అని కూడా అనవచ్చు. అవి తీరకపోతే జీవితంలో ఏదో వెలితి గోచరిస్తుంది. తల్చుకున్నప్పుడల్లా బాధ కలుగుతుంది.

ఈ సరదాలు తీరని స్త్రీలు చాలామటుకు క్రింది మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారై ఉంటారు. వారి ఆర్థిక పరిస్థితులు వీరి సరదాలలో ఏమాత్రం తీరనివ్వవు. అందుకని లోలోపలే కుమిలిపోతారు. సరదాలు తీర్చుకోగలవారిని చూసి మురిసిపోతారు ... ఈర్ష్య పడతారు ...అది సహజం.

ఇక సరదాలకేని రకరకాలు: సినిమాలకు, డ్యాన్సులకు వెళ్ళటం, మైసూరు సిల్కులు, కంచి పట్టుచీరెలు, ధరించటం. నెక్లెసులు, గాజులు, చేసుకోవటం. మొదలయినవి. తక్కువ ఆదాయాలు గలవారికి ఈ ముచ్చట్లు ఎలా తీరుతాయి? దినదినం గండమే! దానికి తగ్గట్టు సంతానాలుకూడా విపరీతమే దరిద్రులకి. పైగా పనిభారం! కొందరికి పనిమనుష్యుల్ని పెట్టుకునే తాహతు కూడా వుండదు. అటువంటివాళ్ళు సినిమాలేం చూస్తారు! పట్టుచీరెలేం కట్టగలరు? నగలేం కొంటారు! ఇంకా పుట్టింటినుంచి తెచ్చుకొన్న దేవయినా ఉంటే మార్వాడీపాలు చేస్తారు. బోసిమెడ, బోసి చేతులు! అటువంటి స్త్రీలను చూస్తే ఎవరికి హృదయాలు ద్రవించవు చెప్పండి!

అయితే మరి దీనికేమా విమోచనమార్గం లేదా! కొంత ధైర్యం చెయ్యకపోతే ప్రస్తుత పరిస్థితుల్లో లేనట్లే కనిపిస్తుంది. అంబర్ చరఖా, అగ్గిపుల్లల తయారు, టైలరింగు, హిందీవంటివాటిద్వారా ఆదాయాలు వృద్ధి చేసుకోవచ్చు. ట్యుటోరియల్ కాలేజీలలో చేరి మెట్రిక్ అయినా ప్యాసవచ్చు. కాని ఎంతమంది ఆడవాళ్లు గడపదాటి వీటిని నేర్చుకునేందుకు ముందుకు వస్తారూ? అన్నది ప్రశ్న. అసలు చదువుకున్న ఆడవాళ్లలోనే చాలామంది ఉద్యోగాలు చెయ్యటానికి వెనకాడతారు. భర్తలు, అన్నలు, తండ్రులు, ఒప్పుకోరు. అటువంటివి విద్యావకాశాలకు నోచుకోక, చిన్న ఈడునుండే పెళ్లిళ్లయి, పిల్లల్ని కంటూ, వంటిల్లు, కాపి, పంపు, వీటితో సతమతమయ్యే ఈ అసంఖ్యాక క్రింది మధ్య తరగతి స్త్రీలు గడపదాటటానికి వీలెక్కడ! పైగా భర్తలు ఒప్పుకోవద్దా! ఒకవేళ ఏవయినా గౌరవప్రదమైన వృత్తులు నేర్చినా, వాటిద్వారా పై సంపాదనకు పూనుకుందామంటె మగవాళ్లు అది తమకు చెప్పుదెబ్బ కొట్టినట్లుగా భావిస్తారు. మగవాళ్ల దాకా ఎందుకు? ఆడవాళ్లల్లోనే వుంది ఆ మూతివిరుపుల మనస్తత్వం! ఇలాంటి వారుంటే ఆడవాళ్లు ఎలా పైకొస్తారు? ఆదాయాలెలా పెరుగుతాయి? ఒక్క మగమనిషి ఎందరికని తెచ్చిపెడతాడు! ఆడవాళ్ళు గడపదాటితే అనుమానపడే భర్తలున్నారు. భర్తలు మంచివాళ్ళయినా, పెద్ద దిక్కులేని కొంపల్లో పిల్లల్ని చూసే వాళ్ళుండరు! పెద్దవాళ్ళుంటే గడప దాటనివ్వరు! సదాచారం సంప్రదాయం అడ్డొస్తాయిట!

ఈ పరిస్థితులన్నీ బస్తీలలో క్రింది, మధ్య తరగతి స్త్రీలను శారీరకంగా బలహీనపరచి మానసికంగా కృంగదీస్తున్నాయి.

ఎప్పుడూ ఇంతే—14 శంకర్



ఉన్న గ్రంథాలయాలను పూర్తిగా వినియోగించుకోండి. అవకాశం వుంటే పరభాషలను ముఖ్యంగా ఆంగ్లభాషనుకూడా తృప్తిగా నేర్చుకొనేందుకు ప్రయత్నించండి.

మీకు నిజంగా ఆసక్తికలిగి తీరిక సమయాలలో అభ్యసించే విజ్ఞానమే విజ్ఞానం. డిగ్రీకోసం డాక్టరేట్లకోసం పుస్తకపఠనం విజ్ఞానంకాదు. విశ్వవిద్యాలయాల డిగ్రీలుకాదు ముఖ్యం - మీమనస్సు ఎన్ని డిగ్రీల వికాసం పొందుతోందో అదిముఖ్యం ★

మధ్యతరగతిమగువలు

తమ అగ్రాంచల బాధలను, ఆవేదనలను, సానుభూతితో అర్థం చేసుకునే భర్తలెంద రున్నారు? తమ సరదాలు కాసిని తగ్గించుకుని, భార్యల ముద్దుముచ్చట్లు వీలయినంతలో కొన్నయినా తీర్చగల భర్తలెందరు చెప్పండి? ఎక్కణ్ణుంచయినా నాలుగు డబ్బులు రాగానే, అవి జేబులో పోసుకుని తాము మాత్రం సినిమాలకెళ్లి తగలేసుకొస్తారేగాని, ఆడవాళ్ళని వెంటబెట్టుకు తీసుకెళ్లాలి, వాళ్ళకికూడా సరదా తీర్చాలి, అని తహతహపడే భర్తల సంఖ్య ఎంత?

'అయ్యో! ఈ అందాలరాశి నన్ను నమ్ముకుని గంపెడు కోర్కెలతో వొచ్చిందే! ఈ నా జీవితసహభాగిని ముచ్చటేంవిటో! సరదాలేంవిటో!' అని అడగనయినా అడుగుతారా అని కొందరు?

ఇహ వారు పడలేకనో, విధి లేకనో, అన్నట్లు 'నువ్వూ వెళ్లొద్దుగానే...పక్కింటావిడతో కలిసి మ్యాటినీ కెళ్ళు నేలటిక్కెట్టుకి' అని పావలా డబ్బు లిచ్చి పంపిస్తారు!

ఆడదాని ఖర్మం ఏం కాలింది? భర్తతో పాటు ఖులాసాగా కబుర్లు చెపుతూ, రోడ్డుమీంచే సరదాగా నవ్వుతూ నడుస్తూ, పిల్లాడిని మధ్య మధ్య ముద్దు ముద్దుగా నడిపిస్తూ వెడుతుంటే కలిగే ఆనందం, ప్రక్కింటావిడతో కలిసి వెడితే వుంటుందా?

ఎదురుగా ఉన్న అందాల రాణి నీరజ తన భర్త వెనుక మోటారు సైకిలుపై కూర్చుని, జడ ముందు కేసుకు, తనవంక ముసిముసి నవ్వులు నవ్వుతూ చూస్తూ వెడుతున్నా...

ప్రక్కింటి కాలేజీ అమ్మాయి టకటకా స్నేహితురాండ్రతో కలసి హేండ్ బ్యాగ్ వూగించుకుంటూ పోతున్నా...

వీధి చివర వున్న భద్ర సైకిలుమీద హాడావిడిగా ఆఫీసు కెడుతూ, మధ్యమధ్య చేతిగడియారం దర్జాగా చూసుకుంటున్నా...

అసలేలేని ఆవదిఉన్న ఒక్క ఇస్త్రీ చీరనూ పాడుచేసే వంటివాణ్ణిదంక చేసుకునమ్మంలో నుంచుని, వాళ్ళవైపే చూస్తూ ఎంత బాధ పడుతుంది తన పరిస్థితికి!

భర్తలు ఆలోచించారా?

ఆలోచిస్తారా?

ఆలోచించి పైనచెప్పిన సలహాలు పాటిస్తే వాళ్ళకూ భారం తగ్గుతుంది! ఆడవాళ్ళకూ సరదాలు తీరుతాయి! అన్నిటికంటె ముఖ్యం కుటుంబనియంత్రణ విధానం అనుసరించటం,

అప్పుడే విముక్తి అందరికీ ... లేకపోతే జీవితం నరకమే. ★

అనూరాధ డైరీ

నాకేమైనా ప్రత్యేకంగా కోపాలుండి ఉండచ్చు. కాని పెద్దకోడుకోడలు మాకేంవిటి? అవిడా అత్తగారిలా యిదే అంటుంది!

ఈ మాటలు వైటేకితే నా కలలన్నీ కల్లలే. నా హృదయంలో మాటలు డైరీలో గిలుకుతున్నాను. ఇక ఈ డైరీ నా హృదయంలో దాచుకోవాలి.

పక్కింటి కామాక్షి సంగతి పాపం విచారమేస్తుంది. దాని బ్రతుకు సక్కుబాయి నాటకమైపోయింది. ఏంలాభం – నాబోటి సగాయివాళ్ళంతా ప్రేతుకుతే – అర్చగలమా తీర్చగలమా?

అభ్యుదయమంటూ పరుగులు పెడుతూ కూడా, సంఘంలో యింకా ఈ అంతర్నాటకాలేమిటి? నామటుకు నాకు అనిపిస్తుంది. ఆడదానిగతి అనాడూ యీనాడూ ఒకటేగానే ఉంది అని. కాదా మరి!

లేకపోతే ఆ సక్కుబాయి అత్తగారు దాన్ని పెట్టే బాధలే నా...రామ రామ శత్రువుకైనా వద్దు ఈ నరకం. చదూకున్న పిల్లగాబట్టి, పేదయింటిది కాబట్టి, ఓపిక గలదీ పనిమంతురాలూ గాబట్టి అది బండలాక్కొస్తోంది. అయినా ఆ అత్తగారి చేతుని ఏంలాభం? కట్టుకున్న మగవాడికి మగసిరీ, అభిమానం ఉంటేగా...ముప్ఫయేళ్లు నెత్తిమీద కొచ్చినయ్. పాపం ఆ అబ్బాయికి అమ్మను చూస్తే చేయి, వాయి ఆడదు. కామాక్షి గ్రహచారానికి అతన్నని ప్రయోజనం లేదు.

అమ్మ మనశ్శాంతికీ, సంతోషానికి పైపెచ్చు సాధింపు మానడానికి ఈ కొడుకు చాలా పుణ్యకార్యాలు చేస్తూంటాడు. అందులో ఒకటి ఆ 'కాళీదేవతా ప్రీత్యర్థం' కట్టుకున్న పెళ్ళాన్ని కొట్టటం! ఏమిటీ అన్యాయం – పోనీ అతనేమైనా తెలీనివాడా – అమాయకుడా–! ఒకదినంగా అతను మహా తెలివిగలవాడని తెలిసింది!

ఒకసారి ఆయన దనువుమీద అడిగారట! 'ఇది న్యాయమేనా' అని – పాపం అతను బదులు చెప్పాడుట – 'ఏం చేయమంటారు. మనశ్శాంతికోసం చేయక తప్పటం లేదు. అటు మా సె తల్లి – ఇటు భార్య–! ఎవరితో తెగతెంపులు చేసుకోగలను – నా భార్యనైతే నేను కొట్టగలను – అమ్మనేమంటాను ...గత్యంతరంలేదు – నా కర్మ అంతే' అని—

ఇంకెక్కడి అభ్యుదయం! నా పిచ్చిగాని – వీరేశలింగం – గురజాడవంటి మహనీయులు పుట్టటంవల్ల పూర్ణమ్మ కథలు జరుగక పోవచ్చుగాక! ఈ చుట్టుపట్ల ఆ కథలేం లేవు. లోకమంతా లేవంటారు! దూరపు కొండలు నునుపు – వాటి విషయం నే నేరనలేను.

కాని పక్కింటి సక్కుబాయి మొరకు పాండురంగ డేమైనట్లు!

మధ్యాహ్నంపూట కొడుకు ఆఫీసునుంచి రాకముందు – ఈ అత్తగారు ఇరుగమ్మతో పొరుగమ్మతో కబుర్లకు చాంద్రాయణం పోతూ ఉంటుంది. దొడ్డి తలుపు దగ్గర్నించి తెరవటమే ఉండదు. వాకిలి తలుపు తాళం వేసుకు మరీ పోతుంది. కామాక్షికి కాపురం యావజ్జీవిత కారాగారమైపోయింది. ఏ గారెలో చేస్తే, పక్కింటికి వెళ్ళొచ్చేలోగా కోడలుపిల్ల కడుపాత్రం కొద్దీ ఎక్కడ మింగేస్తుందో అని జాగ్రత్తగా లెక్కపెట్టుకు మరీ వెడుతుంది!

ఏమిటో సొద, ఆడబిడ్డ ఊసుతో ఇదంతా గిలికాను. 'పాపం శమించుగాక' ఓసారి కామాక్షిని పలకరించి రావాలి.

అయినా నా పిచ్చిగాని ఎవరి బుద్ధులు వాళ్ళవి – ఎవరి నమ్మకాలు వాళ్లవి – వదినబుద్ధికి నేను బాధపడటం నా బలహీనతే. అమ్మ యెప్పుడూ చెబుతుంది. 'నొప్పింపక తానొవ్వక తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ' అని – నేనట్లా తప్పించుకుని తిరుగుతాను. నాకెలా సాధ్యం? అందుకే మనవాళ్లు రాసేవీ చెప్పేవీ మగవాళ్ళకే గాని ఆడవాళ్లకు కాదు. మనమతంగాని, సాహిత్యంగాని, శాస్త్రంగాని మగవారికోసమే గాని. ఆడవాళ్లకోసం కాదు. పైగా అంటారు పెద్దవారంతా–మగవారితోనే మగువల అభ్యుదయమూ ముడివేసుకుని ఉన్నదని– ఇది ఏం ముడో మరి ... ఏం ముడో... లేకపోతే కామాక్షి వంటివాళ్ల గతి యిలా ఎందుకుంటుందీ? మా బాబాయి కోడలు అన్నపూర్ణ మాటేమిటి...? ★

పుట్టింటి అభిమానం

ఎంతవరకు సమంజసం?

[పుట్టింటిఅభిమానం లేనివారు ఉండరు. మెట్టినింటిపై కూడా అభిమానం మహిళలకు సహజం. పుట్టినింటికీ, మెట్టినింటికీవన్నె, వాసీతెచ్చే అభిమానమూ, ప్రవర్తన ఆడవారికి చాలా అవసరం. అయితే అభిమానం మితిమించినప్పుడే— దురభిమానంతోనే కష్టాలు తెచ్చిపెట్టుకుంటారు అమ్మాయిలు. ఆ యీ విషయాలు ఈ వ్యాసంలో చర్చించబడినాయి.]

స్త్రీకి పుట్టినింటిమీద అభిమానం ఉండడం సహజం. తనజన్మకు కారకులైన తలిదండ్రుల మీద భక్తి శ్రద్ధలు చూపకపోవడం మానవలక్షణంకాదు. "జననీజన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి" అన్నారు పెద్దలు. తలిదండ్రుల శరీరాలలోని ఒకభాగమేగా బిడ్డ. పసితనం మొదలు, కాపురానికి పోయేదాకా ఆడపిల్లలను తీర్చిదిద్దవలసిందితల్లి. తండ్రిలేని లోటుకంటె తల్లిలేనిలోటు గొప్పది. చులకనైన అన్ని పదార్థాలకంటె తల్లిలేనిబిడ్డ చులకనగా కనిపిస్తుంది ప్రపంచానికి. తల్లిప్రేమ అగాధమైంది. పసితనములో పెంచడానికి తల్లి ఎంత శ్రమిస్తుందో, ఎంత త్యాగానికి ఒడిగడుతుందో ఎంత బాధను సహిస్తుందో చెప్పలేం. అటువంటి జీవితమూ రిమీద, యించుమించు అంతే బాధ్యతగల తండ్రిమీద అభిమానం లేకుండా ఉండడమెలా?

చిన్నతనంనుండి తనతో ఆడి పాడిన స్నేహితురాండ్రను, తన చిన్నతనముతోపాటు పెరిగి నవ్వుతూ తనను నవ్వించే పరిసరాలను విడిచి ఉండడం కష్టమే.

వ్యక్తురాలై కాపురానికి వెళ్ళే స్త్రీహృదయంలో ఆనందానికి అంకురార్పణ జరిపేది భర్తృపద సేవాభాగ్యమే. భర్తయొక్క లాలనలో పాలనలో యేదో చెప్పరాని అనురసౌఖ్యానుభూతిని ఆశిస్తుందామె. ఆ యాశతోనే ఆమె తలిదండ్రులను, స్నేహితురాండ్రను, పరిసరాలను వదలివెళుతుంది. ఆమె ఆశించినట్లు భర్త తనకు అనుకూలుడై తనగృహమొక స్వర్గధామమే ఐందనుకుందాము. అయినా ఆమెలో పుట్టినింటి అభిమానము మాయదు. తనవలె స్నేహితురాండ్రందరు కాపురాలకు పోయి, పరిసరము తనకు మరపువచ్చినా పుట్టినింటిని మాత్రము మరచిపోలేదు. అది న్యాయముకూడ.

కార్యంపూడి లక్ష్మీకాంతమ్మ

కాపురానికి వెళ్లడముతో స్త్రీయొక్క జీవితములో ఒక నూతనాధ్యాయము ప్రారంభమౌతుంది. తన సేవతో భర్తనలరించి, ఆయనగారి ఆదరణలో తాను మురిసి, తనగృహాన్ని స్వర్గసీమగా మార్చవలసిన బాధ్యతను వహిస్తుంది. ఇప్పుడు చాటుబిడ్డ కాదు. సహధర్మచారిణి గృహాధికారిణి.

గృహిణికి పుట్టినింటి అభిమానముండకూడదని ఎవరు అనరు. కాని స్వగృహం తరువాతనే పుట్టినిల్లనుకోవాలి. అంటే పుట్టినింటి అభిమానం నిజగృహాభిమానాన్ని తలదన్నేదిగా ఉండకూడదు. అందరిలో కాకపోయినా కొందరిలో ఈ యభిమానం మితిమీరిందిగా వుంటుంది. తమ సంసారాలు చెడుతున్నా వారు లెక్కచేయరు.

ఈ పుట్టినింటి అభిమానం అనేక రూపాల్లో వ్యక్తమౌతుంది. కొందరు యింటిలోవారికి తెలియకుండా పుట్టినింటికి చేరవేస్తారు. ఈ రహస్యం యేనాటికైనా బయటపడుతుంది. తనను నమ్మినభర్తకు ఈవిషయం తెలిసినప్పుడు ఆయన హృదయము క్షుభితమౌతుంది. ఆయనకు భార్యమీద ఉన్న నమ్మకము, గౌరవము నశిస్తాయి. ఒకవిధమైన తేలికభావమేర్పడుతుంది. గూడుకట్టుకున్న యీ అలసభావం అనేక యితర విషయాలమీద ప్రతిఫలిస్తుంది. తరువాత స్త్రీ తానెంత నిరపరాధినని ఋజువు చేసికోడానికి ప్రయత్నించినా ప్రయోజనముండదు. ఒకసారి నమ్మకాన్ని పోగొట్టుకున్న తరువాత రాబట్టుకోవడం కష్టం. మనసు విరిగి పోయిన తరువాత మరి అతుకరాదయా!" అన్నాడు వేమన.

మరికొందరు తమ యిల్లు లక్ష్మీనిలయమైనట్లు, తమకీర్తిలతలు దిగంతాలలో అల్లుకొని అలలాడుతున్నట్లు మాట్లాడతారు. ఇది యదార్థానికి చాలా దూరంగా ఉంటుంది. తమ యింటినిగూర్చి యితరులు గొప్పగా చెప్పినప్పుడు "ఇదేమి అందమమ్మా! మా పుట్టినింట్లో" అంటూ మొదలెడతారు! ఈ ధోరణిలో విసిగిపోయిన భర్తగారికి అత్తగారింటిమీద యేవగింపు కలుగుతుంది. అత్తవారు తనెంత తృప్తిపరచడానికి ప్రయత్నించినా తనకేదో లోపం చేస్తున్నట్లు భావిస్తాడు. "ఇంతలావు అత్తవారు యీ మాత్రమేనా నాకు చెయ్యవలసింది" అనుకుంటాడు. ఇందుకు చాలచోట్ల స్త్రీయొక్క విపరీత వాగ్ధోరణియే కారణంగా వుంటుంది.

మరికొందరు తమ మరిది బిడ్డ యెంత చురుకుదనముగలవాడైనా వాణ్ణి దద్దమ్మక్రింద జమకడతారు. వాడి ముద్దుమాటలను యేవగించుకుంటారు. వాడి ముచ్చటైన పనులకు విపరీత అర్థాలు కల్పిస్తారు. ఇక తమ యింటి ప్రక్కనున్న పుల్లమ్మగారిదద్దమ్మను గూర్చి తెగపొగుడుతారు. వీరికి తమ పుట్టింటి గొప్పదనం, అక్కడి వాతావరణపు కమ్మదనం, ఆ గడ్డయొక్క గొప్పదనం పొగడడంలోనే కాలంగడుస్తుంది. "మీతమ్ముడిగారబ్బాయి వొకసారి చూడండి! మావారి యింటి ప్రక్క సరోజ చూశారూ! ఎంత చురుకైందో!" అంటే ఎంత మంచి భర్తకైనా యెలా ఉంటుందో చెప్పండి.

మరికొందరు భర్తతరఫువారి అవగుణాలను లెక్కపెట్టడమే పనిగా పెట్టుకుంటారు. తనుచేస్తున్న ఈపనికి భర్తచేతనే ఆమోద ముద్ర పొందడానికి ప్రయత్నిస్తారు. పుట్టినింటివారి అవగుణాలు మహోత్కృష్ట గుణాలుగా రూపకల్పనచేస్తారు. ఇటువంటివారిమీద సానుభూతి యెలా కలుగుతుంది చెప్పండి.

ఇంకా కొందరున్నారు. అత్తగారు తన్నుబిడ్డకన్న మిన్నగాచూచినా తృప్తిపడరు. మామగారెంత మంచివారైనా మెచ్చరు. పుట్టినింట తన తల్లి, తండ్రి తనపై చూపిన అనురాగాన్ని పదేపదే గుర్తుకుతెస్తారు. అంతటితో ఊరుకుంటారా! గొప్ప ప్రచార కార్యక్రమం సాగిస్తారు. ఈ విషయం తెలిసిన అత్తమామలు, భర్త ఎంత వ్యథపడతారో ఆలోచించరు.

(54-వ పేజీ చూడండి)

పాకశాల :

పసందైన పచ్చళ్లు...

(రామములగకాయలతో)

న్యాయపతి అమ్మాజీ

'టమాటో నిల్వపచ్చడి'

టమేటో పండ్లు 1 వీ॥
చింతపండు 1/4 వీ॥
ఎండు మిరపకాయలు 1/4 శే॥
మెంతులు 1/8 శే॥
నువ్వులనూనె 1/4 శే॥
ఇంగువ 1/4 తు॥

శుభ్రమైన టమాటోపండ్లు తీసుకొని ముక్కలుతరిగి ఎండపెట్టాలి. ఉదయమంతా బాగా ఎండినతరువాత, సాయంత్రము కుంపటిమీద నిల్వరుమూకుడు కాలేసి మిరపకాయలు, మెంతులు వేయించి, పొడికొట్టి, పళ్లెంలో వుంచుకోవాలి, ఆ మూకుడులో మరికొంత నూనెవేసి, తరిగి వుంచుకొన్న టమాటోముక్కలు వేసి ఎర్రగా వేగిన తరువాత, చింతపండు, తగినంత ఉప్పు, పసుపువేసి శుభ్రమైన రోలులో నీళ్లు చల్లకుండా మెత్తగా రుబ్బాలి. కుంపటిమీద మూకుడుకాలేసి, మిగిలిననూనె పోయాలి, పొగరానిచ్చి ఇంగువ వేయాలి. ఇంగువ బాగా వేగి పొంగినతరువాత, మూకుడు క్రిందకుదించి ఇంగువముక్క మెత్తగానూరి, రుబ్బినపచ్చటిలో ఈ నూనె, ఇంగువ, కారముగూడా వేసి, బాగా కలియపెట్టి తడిలేని జాడీలో, వేసి మూతపెట్టి వుంచుకొని మనకు కావలసినప్పుడు గరిటెతో వేసుకొంటే, ఆరు మాసములు నిలవ వుంటుంది. తడిచేయిమాత్రము పెట్టకూడదు.

టమాటో పచ్చడి

సవాశేరు టమాటో కాయలు, నాలుగు పచ్చిమిరపకాయలు, రెండునీరుల్లి పాయలు, ముక్కలుతరిగి దేనికది వేరుగ వుంచుకోవాలి. కుంపటిమీద మూకుడు కాలేసి, కొద్దిగా నూనె వేయాలి, కొంత పొగ రానిచ్చి, నాలుగు ఎండుమిరపకాయలు, టీస్పూను ఆవాలు, కొద్దిగా మెంతులు, చిన్న ఇంగువముక్క వేసి, పోపు వేగినతరువాత, ఒకపళ్లెంలో వుంచుకోవాలి. మరి కొంత నూనెవేసి టమాటో ముక్కలువేసి మూతపెట్టాలి. ముక్కలు బాగుగా వేగిన తరువాత మూకుడు క్రిందకుదించి మూడు తులములు చింతపండు కొద్దిగా పసుపు, ఉప్పు, రెండు తెల్ల వుల్లిపలుకులు, వేసి వుంచుకొన్న మిరపకాయలు, ఇంగువ వేసి మెత్తగా రుబ్బి మిగిలిన పోపువేసి, బాగుగ కలియబెట్టి ఒక జాడీలో వుంచుకోవాలి. ఈ పచ్చడి ఒకటి రెండు రోజులుకంటే అధికం వుండదు.

* * *

సవాశేరు టమాటోపండ్లు, రెండు నీరుల్లి పాయలు, నాలుగు పచ్చిమిరపకాయలు, దేనికది ముక్కలుతరిగి వుంచుకోవాలి, కుంపటిమీద మూకుడు కాలేసి కొద్దిగా నూనె వేసి రెండు టీస్పూనులు. మినపప్పు, రెండు మిరపకాయలు, అరస్పూను ఆవాలు, చిన్న ఇంగువముక్క, కొద్దిగా మెంతులు పోపు వేసి ఎర్రగా వేగిన తరువాత, తరిగివుంచుకొన్న వుల్లిపాయలు, పచ్చిమిరపకాయలు వేసి వేగువాసనవచ్చిన తరువాత టమాటో పండ్లు ముక్కలువేసి మూతపెట్టాలి, ముక్కలు బాగుగావేగిన తరువాత, వేరొక గిన్నెలో రెండు తులములు చింతపండు కొద్దిగ నీళ్లుపోసి పిసికి తగినంత ఉప్పు, పసుపు వేసి వుడుకుచున్న ముక్కలులో వేసి బాగుగ కలియపెట్టి, మూతపెట్టి పదినిమిషములు పోయిన తరువాత కొద్దిగ కొత్తిమిర వేసి క్రిందకు దించాలి.

* * *

నాలుగు టమాటోపండ్లు ముక్కలు తరిగి ఒక స్టీలుగిన్నెలో వేసి కొద్దిగా నీళ్లుపోసి కుంపటిమీద పెట్టాలి. మెత్తగ వుడికిన తరువాత క్రిందకుదించి, పైపొంతీసి వేరొకస్టీల్ గిన్నెలో వేసి పావుశేరు కమ్మని పెరుగు వేసి కలియపెటాలి. కుంపటిమీద ఇనపగరిటె కాలేసి నేయి, మిరపకాయలు, ఆవాలు, కజీలర్ర, మెంతులు, ఇంగువపోపువేసి ఎర్రగ వేగిన తరువాత ఈ పెరుగులోవేసి, పచ్చిమిరపముక్కలు. కొత్తిమీర వేసి మూత పెట్టాలి.

* * *

నాలుగు టమాటోపళ్లు. చక్రాలులాగ ముక్కలు తరిగి వుంచుకోవాలి. ఒక స్టీలు గిన్నెలో పావుశేరు కమ్మని పెరుగుపోసి ఈ ముక్కలు వేసి రెండు పచ్చిమిరప ముక్కలు, కొద్దిగ ఉప్పు, పసుపు, కొత్తిమిర వేయాలి. కుంపటిమీద ఇనపగరిట కాలేసి, నేయి, మిరపకాయలు, ఆవాలు, జీలకర్ర, ఇంగువ, మెంతులు పోపు వేసి, చిటపటలాడిన తరువాత ఈ పెరుగులో వేసి మూతపెట్టాలి!

* * *

పెసరపప్పు, రాయిలేకుండా బాగుచేసి ఒక స్టీలు గిన్నెలో తగినన్ని నీళ్ళుపోసి కుంపటిమీద పెట్టి, ఒక పొంగురానిచ్చి, రెండు టమాటో పండ్లు ముక్కలు తరిగి వేయాలి. ఇవి రెండు మెత్తపడిన తరువాత, ఒక ఇనపగరిట వేసి, నూనె, ఆవాలు, మిరపకాయలు, ఇంగువ, జీలకర్ర, మినపప్పు, పోపువేసి ఉడుకుచున్న పప్పులో వేసి, ఉప్పువేసి కలియపెట్టి మూతపెట్టాలి కావలసినవాళ్ళు, కరివేపాకు, పచ్చిమిరపకాయలు కూడ పోపులో వేసుకొనవచ్చును.

* * *

టమాటో పండ్లు మనము కొనేటప్పుడు గట్టిగా నున్నవి, ఎర్రనివి చూసి కొనాలి, మనము వీటిని అనేక రకములుగా ఉపయోగించుకొనవచ్చును. ఇవి, చారులోకాని, పులుసులోకాని, వేసుకొంటే కమ్మని సువాసన వస్తుంది. ఇంటికి అతిథులు వచ్చినపుడు, డ్రింకులు కూడ తయారుచేసి, ఇవ్వవచ్చును. బాగుగా పండిన పండ్లు కట్‌చేసి కొంత పంచదార మిరియాలపొడి వేసుకొని తింటే, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. నాకు తెలిసిన కొన్ని వంటలు, చెప్పుచున్నాను. తయారుచేసి చూడండి. ఒక్క విషయము. మనము టమాటోతో ఏమి చేసినప్పటికి ఇత్తడిగిన్నెలు మాత్రము వాడ

★ గృహమే స్వర్గసీమ ★

(8-వ పేజీ తరువాయి)

పిల్లలను చక్కదిద్దుకోవడంలో ఆమె జన్మ సార్థకం అవుతుంది"

"అయితే భర్తకాళ్లు పట్టడం, పిల్లలను కనటం తప్పితే మరోకమార్గం లేదా?"

"కాళ్లుపట్టడం అనేదాన్ని అంత తేలిగ్గా తీసిపారెయ్యకు. కాగా ముక్తి నిచ్చేదీ తరింపచేసేది అదే!"

"ఒహోహో! ఏమిఘోరమండీ! ఎంతబాగుందీ ఈ వాదన! అలాగయితే రేపు మీ ఆయన కాళ్ళు నువ్వుకూడా పడతావా?"

"ఆ పనిసైనా నేను అగౌరవం అని తలచను"

"ఓసి ముసలమ్మా!" తరతరాలు ఆడవాళ్ళంతా సిగ్గుతో కుమిలిపోయే మాటన్నావుగదే! నువ్వు నిజంగా నే ఏ పురాణయుగం నాటిదానవో. నీకంటే ఏమి ఎక్కువని కాళ్లుపట్టి దండం పెడతావ్? మొగుడంటే ఏమన్నా దేవుడనుకున్నావా? నీకు నిజంగా లజ్జకలగడంలా మాలతీ? అంత నిస్సంకోచంగా చెప్పావ్?" పెళ్ళిచేసుకోడం చాలా తప్పయినట్లు భర్త కాళ్లుపట్టడం అంతకన్నా పాపమైనట్లు లబలబలాడింది రాధ.

శ్రుతిమించి రాగానపడుతోందని మాలతి గ్రహించి, మాట్లాడకుండా ఉత్తరాలు వ్రాసుకోవాలని లోనికి వెళ్లింది. తన జీవితమార్గాన్ని ఏవిధంగా మలచాలా అని ఆలోచిస్తూ కుర్చీ వెనక్కు వాలింది రాధ.

* * *

ఆనాటి ఆ వాదన తలచుకొని చిన్నగా బాధగా నవ్వుకుంది రాధ. ఒళ్ళో నిద్రపోతున్న బాబిగాడిని తీసి ఉయ్యాల్లో పడుకోబెట్టి కుర్చీలో వాలింది. అక్కయ్యతో పోట్లాట, తనలో సంఘర్షణ, తన పెళ్లి అన్నీ ఒక్కసారిగా గుర్తుకొచ్చాయి.

నిజంగా మాలతి పెళ్లి అయిన దగ్గరనుంచి తనలో మార్పువచ్చింది. అంతదాకా ముఖమయినా చూడని వ్యక్తిమీద ఆ మూడుముళ్ళూ వేసేసరికి ఎందుకో అంత మమత! మాలతికికూడా బావ అంటే అంతులేని ప్రేమ. పండక్కి బావ రావడం, అక్కయ్య ముఖం కలువపువ్వుగావడం, ఇద్దరూ నవ్వుతూ తేలుతూ కబుర్లు చెప్పుకోవడం తనకు వింతగా, బాధగా ఉండేది. ప్రొద్దుగూకులూ ఇద్దరూ గుసగుసలాడేవారు. అన్ని కబుర్లు ఏముంటాయో అనుకునేది తను. బావ వస్తే మాలతి తనతో మాట్లాడేదేగాదు. బావ ఉన్నన్నాళ్లు తనేదో ఒంటరి అయినట్లనుకునేది. వాళ్ళ సంతోషం చూస్తుంటే తను దానికి చాలా దూరమయ్యానేమో అనిపించేది. అప్పుడప్పుడు బావ తనని పేకాటకి పిలిచేవాడు. తను రావడానికి ఇష్టపడినా మాలతి వెంటనే దానికి "మొగాళ్లంటే గిట్టదులెండి. అది పురుషద్వేషిణి. మీతో ఆడదు" అని చెప్పేసేది. అది నిజమే అయినా తనకేమిటో ఆ మాటలు ములుకుల్లాగ గ్రుచ్చుకునేవి. అక్కయ్య మాటల్లో వ్యంగ్యమో లేక, ఆ మాటలే నిజమవుతాయో మరి ఏమిటో ఆ బాధ అర్థమయ్యేది గాదు. రోడ్డుమీద జంటలు జంటలుగా నడుస్తూ, నవ్వుతూ భుజాలు రాసుకుంటూ తిరిగే భార్యాభర్తలను చూసే తన చేతులారా సుఖాన్ని కాలదన్నానా? అనిపించి తన అంతరాత్మని ప్రశ్నించుకొనేది. అదిమటుకు ఆ బింకం సడలకుండా 'అది నిజంగాదు. అలా ఎన్నటికీ జరగదు' అని సమాధాన మిచ్చేది. కాని మనసులో ఏదో వ్యథ తనను వేధిస్తూ వుండేది. ఆ సమయంలో రామకృష్ణతో పరిచయం అయింది. కొట్టుకుపోతున్న ప్రాణికి పట్టుకొమ్మ చిక్కినట్టయింది. అశాంతిలో కుమిలిపోతున్న తనకు, కొత్త అతని స్నేహం వల్ల శాంతి లభించినట్లు అనిపించేది. అతనితో మాట్లాడుతున్నంతసేపూ ఏదో హాయిగా మత్తుగా ఉండేది. అతని మాటలకు కరిగిపోయేది. మళ్ళీ అంతలోనే కొరడాదెబ్బ తిన్నట్లు ఉలిక్కిపడి గబగబా వెళ్లిపోయేది. తన ప్రవర్తనకు రామకృష్ణ చాలా బాధపడేవాడు. అయినా అతని స్నేహం మానలేకపోయింది. చివరకు అతన్ని చూడకుండా ఒక్కరోజు గూడా గడపలేనేమో అనిపించింది. తనకు తెలియకుండా తన మనస్సు అటు లాగుతోంది. ఏం చెయ్యడం? కర్తవ్యం ఏమిటి? తన ప్రతిజ్ఞ వమ్ముచేయడమా? అతన్ని వదులుకోవడమా? తను వివాహం చేసుకోనని ఎంత దృఢంగా మాలతితో చెప్పింది! ఆనాడయితే అంత తేలిగ్గా చెప్పగలిగింది? అమ్మో! జీవితాంతం ఒంటరిగానా? అలా బ్రతకగలనా? అని ఆలోచిస్తే ఏమిటో గుబులుగా ఉండేది. తనతో తిరిగే రామకృష్ణని చూసి అమ్మ అంది 'ఆ అబ్బాయి నచ్చితే అతన్నే చేసుకోవమ్మా' అని. అమ్మ ఎంత మంచిది. తను మాలతికేసి చూసింది, ఏమంటుందోనని. మాలతి మటుకు తనకేమీ అందులో సంబంధంలేనట్టు తలొంచుకొని కూరలోకి ఉల్లిపాయలు తరుగుతోంది. అప్పటికేమీ సమాధానం చెప్పలేదు. అదే ప్రశ్న రామకృష్ణ నిగ్గదీసి అడిగేసరికి ఖంగారుపడింది. ఏంచెప్పాలి? తనమౌనం చూసి రామకృష్ణ బాధపడ్డాడు. "నేను నీకు తగనా రాధా! ఆలోచిస్తున్నావు. నేను మటుకు నిన్ను మనస్ఫూర్తిగా కోరుతున్నాను. అందుకు అనర్హుణ్నేనేమో. ఏం చెయ్యను? నా మనస్సు నీవేపు లాగుతోంది. నీలో ఏదో ఆకర్షణ. అదే నన్ను పట్టి నీవేపు లాక్కుంటోంది. చెప్పరాధా! నీకు నన్ను వివాహం చేసుకోవడం యిష్టంలేదా? అది అసంభవమా? ఒక్కముక్క చెప్పెయ్యి!" అని అతను అడుగుతూంటే తనకు ఏం చెప్పాలో అర్థంకాలా.

ఆరాత్రి అంతా నిద్రలేదు. పెళ్ళి చేసుకోకపోతే తను బ్రతకలేదా? తను ఉద్యోగం చేసి ఎవర్ని సంతోషపెట్టాలి? దానివల్ల సుఖపడేది ఎవరు? మాలతి వాదనలో అర్థం లేకపోలేదు. అవును ఆడదానికి బయట గౌరవంలేదు. వద్దన్నకొద్దీ తనొక్కతే మహాబలిపురం వెళ్ళినప్పుడు ఏమయింది. అల్లరి వెధవలంతా చుట్టూచేరి గొడవచేస్తుంటే తను తెల్లబోయింది. అసలు నోటివెంట మాటే రాలేదు. ఆ పెద్దమనిషి గనక రాకపోతే తన పరువు నట్టేట కలిసేది! బ్రతుకు జీవుడా, అని యింటికొచ్చింది. అవును మాలతి అన్నది నిజం! ఆడది అబల! మాలతి అన్నదంతా నూటికి నూరుపాళ్ళు నిజం. రామకృష్ణంత అందగాడు తనకు భర్తగా లభిస్తే అంతకంటే అదృష్టం ఏముంది? అతనికి వంక అన్నది లేదు. ఇప్పుడు కర్తవ్యం ఏమిటి? ఏంచెయ్యాలి?

ఆ రాత్రల్లా బుర్ర బద్దలు కొట్టుకొనేటట్టు ఆలోచించింది. మెరుపులా ఆలోచన వచ్చింది. అంతే! మర్నాడు రామకృష్ణతో వచ్చేసి రిజిష్టరు మ్యారేజి చేసుకొంది. రామకృష్ణ మొదట అలా వప్పుకోకపోయినా తన బలవంతంమీద వప్పుకొన్నాడు. ఎంత

గృహమే స్వర్గసీమ

విచిత్రం! తను ఓడిపోయింది. తర్వాత తను ఎన్నిసార్లు భర్త పాదాలు ఒత్తలేదు!

తర్వాత తను మాలతికి వ్రాసింది.

"అక్కా! మాలతీ!

నేను చేసిన తప్పుని అమ్మా, నువ్వూ క్షమించండి. మీ ఎదుట చెప్పలేక యిలా సాహసించాను. నిజంగా ఆడదానికి భర్తే దైవం. అది ఈనాడు తెలుసుకొన్నా. అజ్ఞానంతో ఏమేమో వాదించా. పురుషుడి సహాయం లేనిదే స్త్రీ ఏమీ చెయ్యలేదన్నది ఋజువయింది. నిజంగా నేను చాలా బలహీనురాలను అక్కా! చిన్న గాలి విసురులకు కూడా తట్టుకోలేను. ప్రేమంటే ఎటువంటిదో అనుకునేదానిని. రామకృష్ణని చూడకుండా ఉండలేక పోయేదానిని. బహుశా అదే ప్రేమేమో. మీతో ఆ సంగతి చెప్పడానికి ముఖం చెల్లక ఈ పని చేశాను. మీరిద్దరూ క్షమించండి. నేను పూర్తిగా పరాజితురాలనయ్యా మాలతీ! బావ సెలవులకు వచ్చాడా? వస్తే అడిగానని చెప్పు. నా ఈ ఉత్తరం చూసి నువ్వు చిన్నగా నవ్వుతుంటే, బావ ఏమిటని అడుగుతాడు. నువ్వు తలపంకిస్తూ, 'ఏమీ లేదు రాధమ్మ ఓడిపోయింది!' అని అంటావు కదూ! సరే! ఇంకేమీ లేవు. ఇక్కడ వసతి బాగానే ఉంది. వెంటనే ఉత్తరం వ్రాయి. అమ్మ ఆశీర్వచనం అందుకోవాలని ఆతురతగా ఉంది. త్వరలో వస్తాము.

రాధ."

....

అన్నీ గుర్తుకొచ్చి బాధగా నవ్వుకుంది రాధ. ఉయ్యాలలో బాబిగాడు కొంపలంటుకున్నట్టు 'కెవ్వు' మన్నాడు. వాడిని సముదాయించడం చేతకాలేదు.

నిజం!

రాధమ్మ ఓడిపోయింది! ★

కథక్ నాట్యం

(19-వ పేజీ తరువాయి)

భావప్రదర్శనకు అవకాశం తక్కువగా ఉంటుంది. దీనివల్ల నాట్యంలో హాయి, అభినయమూ ఒకవిధంతక్కువనిపిస్తాయి. 'లక్నోయూరీతి' అంటే లక్నోలో వర్ధిల్లిన పద్ధతి. ఇందులో ముఖకవళికల ద్వారా కూడా భావప్రదర్శనకు అనేక అవకాశాలున్నాయి. మాటలతో చూపుతో హావభావాలు విపులంగా ప్రదర్శించవచ్చు ఈ నాట్యంలో సౌందర్యమూ, సాత్వికత్వమూ ఎంతైనా ఉన్నాయి.

కథక్ నాట్యరీతికి నిండుతనమూ పారమ్యమూ తీసుకువచ్చిన కీర్తి శ్రీ కల్కాప్రసాద్, బృందాదిన్ మహారాజ్‌లకు దక్కుతుంది. వీరు అన్నదమ్ములు ఇద్దరూ రాధాకృష్ణులుగా నాట్యాభినయం చేసి భావప్రదర్శనకు కథక్ నాట్యంలో స్థానం కల్పించారు. తరువాతతరంలో కల్కాప్రసాద్ కుమారులు ముగ్గురూ ఈ నాట్యకళను సుప్రసిద్ధం చేశారు. ఈనాటికీ ఆకీర్తి వారిదే. శంభూ మహారాజ్ అచ్చన్ మహారాజ్, లచ్చూ మహారాజ్ అనుముగ్గురి పేర్లూను.

ఈ రీతులు కాక మధురా (మత్రా) నగరంలో మరొకరకానిరీతి వర్ధిల్లింది. కథక్ నాట్యాల్లో ప్రసిద్ధమైన 'రాసలీల' అక్కడిదే. ఇక్కడ శ్రీకృష్ణుని పవిత్రస్మృతిచిహ్నంగా చేసే ఉత్సవాలలో ఈ నాట్యం ప్రదర్శిస్తారు. పాలమ్మే గోపికలతో ఆగడాలు, యమునాతీర వనాల్లో ఒంటరి పడుచులవద్ద తుంటరితనాలు 'కదంబ' వృక్షచ్ఛాయల్లో రాధతో ఏకాంతం వెన్నెలరాత్రుల కేళీ విలాసాలు మొదలైన కృష్ణలీలలు 'రాసలీల'లో ప్రధానాంగాలు. ఇది దైవప్రీతికి యాత్రీకులకోసం వీరు ఏర్పాటుచేస్తారు.

కథక్ నాట్యాన్ని మొగల్ చక్రవర్తులు పోషకులుగా ఉండి అభివృద్ధి చేశారు. వారి పాలనలో కథక్ నర్తకులు గురువులు గొప్ప సన్మానాలు పదవులు పొందారు. ★

పుట్టింటి...

(51-వ పేజీ తరువాయి)

కొందరు పుట్టినింట ఎక్కువకాలం యెందుకుంటారో అర్థంకాదు. భర్త హోటలులో తింటున్నా, చేయికాల్చుకుంటున్నా పట్టించుకోరు. హోటలు భోజనం మగవారికి సరిపడుతుందా? లేదా? అన్నప్రశ్న వారికి తట్టదు. మగవారు వంటచేసికొని తినటంలోని కష్టాన్ని గమనించరు. భర్తను చేయికాల్చుకోమని లేదా హోటలువారికి అప్పగించి పుట్టినింట హాయిగా విందులు ఆరగించడానికి మనసెలా ఒప్పుతుందో తోచదు. పండుగలకు వంటరిగా వెళ్ళవలసిన ఖర్మమేం. మగవారికి ఆఫీసులో సెలవు దొరకనప్పుడు లేక యితర పనుల వత్తిడి కలిగినప్పుడు పుట్టినింటి ప్రయాణం మానుకోవచ్చు. తమయింట్లో లేదా పండుగ? పోనీ వెళ్ళినవారు పండుగ వెళ్ళినవెంటనే తిరిగిరారు. ఇతరపనులు చూచుకుంటూ మగవారు వంటసాగించడం యెంతకష్టమో ఆలోచించరు. అటువంటివారిమీద మగవారికి విసుగుపుడుతుందంటే పుట్టదూమరి. పండుగలకు పుట్టినిండ్లకు వెళ్ళకూడదని కాదు. వెళ్ళవలసిందే. మగవారికికూడా వీలుకుదిరినప్పుడు చిలకా, గోరువంకలవలె యిద్దరూ వెళ్ళి తిరిగి యిద్దరూ రావచ్చును గా. అలా చేసే ఎంత ముచ్చటగా ఉంటుంది. అవాంతర పరిస్థితులు యేర్పడినప్పుడు, తప్పనిసరిగా ఉండవలసి వచ్చినప్పుడు ఉండవలసిందే. కాని మామూలు పరిస్థితులలో — పుట్టినిల్లని — పెనిమిటి యిబ్బందులు పడుతున్నా ఉండడం భావ్యం కాదు.

వీరేకాక యింకా అనేకరకాలుగా పుట్టినింటిమీద అభిమానాన్ని చూపించేవారున్నారు. ఎతావాతా చెప్పవచ్చేదేమిటంటే స్త్రీకి పుట్టినింటిమీద అభిమానం ఉండవలసిందే. ఉండకతప్పదు. కాని ఆ అభిమానం మంచి, చెడులను గమనించేదిగా ఉండాలి. భర్తను కాని. అత్తమామలను కాని బాధపెట్టేదిగా ఉండకూడదు. నిండుగా ఉన్న పాలకుండను కలుషితం చెయ్యడానికి ఒక విషబిందువు చాలు. సవ్యంగా సాగుతున్న సంసారాన్ని పెడదారి పట్టించడానికి యీ ఒక్క చిన్నకలతయొక్క ప్రభావమైనా పనిచేస్తుంది. కాబట్టి సోదరీమణులు సవ్యాపసవ్యాలు గమనించని పుట్టింటి దురభి

★ పెన్సిలు కథ ★

(43-వ పేజీ తరువాయి)

పోవుటవలన ములుకు పెళుసుతనము పోతుంది. గాలిబుడగలు వుండటము వల్ల పెన్సిలుములుకు పెళుసుగా తయారవుతుంది. ఈ కడ్డీలను తెగగొట్టి పెన్సిళ్ళలో ములుకులుగా వాడతారు. కాని అప్పుడే ములుకులుగా వాడ్డానికి వుపయోగపడవు. ఎందుకంటే ఈ కడ్డీలు చాలమెత్తగా వుంటాయి. కడ్డీలు గట్టిపడేందుకు బాగా వేడిచేస్తారు. నీరేమైనావుంటే ఆవిరయిపోతుంది. తరువాత కడ్డీలను గ్రీజుతో ఇగరనిస్తారు. ఇప్పటికి కాగితముమీద వ్రాసేందుకు వీలుగా పెన్సిలుముల్లు తయారవుతుంది" అన్నాడు బాబయ్య.

దేవదారుపలకల్ని యంత్రాలు పలుచని చెక్కలుగా కోస్తాయి. ప్రతీచెక్కలోను ఆరు సన్నటి తూములుంటాయి. యంత్ర సహాయముతో గ్రాఫైటు ములుకులు వచ్చి ఈ తూములో చేరుతాయి. వీటిమీద మరొక పలక వచ్చి మూతగా వ్రాలుతుంది. ఈ రెండు పలకలూ జిగురుతో దగ్గరగా అతికించివేయబడతాయి.

ఒకదాని ప్రక్కగా ఒకటి ఆరు పెన్సిళ్లు ఒకే దేవదారు పలకలో ఉన్నాయన్నమాట. పెన్సిళ్ళను వేరుచేసి నున్నగా అందంగా ఉండడానికి వేరొక యంత్రం వార్నిష్ వేస్తుంది. అంటే పెన్సిలుకి రంగువెయ్యడము అయిందన్నమాట. తరువాత అల్యూమినియంపొడితో కంపెనీ పేరు పెన్సిలుపై వేరొక యంత్రం అచ్చొత్తుతుంది. ఇప్పటికి మనం బజార్లో కొనుక్కునే పెన్సిలు తయారయింది" అన్నాడు బాబయ్య. "ఒక్క దేవదారుచెక్కల్ని కొయ్యటము మాత్రమే యంత్రసహాయంద్వారా జరుగుతుందా" అని అక్కయ్య అడిగింది.

"కాదు. గ్రాఫైటు గనినుంచితీసి శుభ్రపరచటము మొదలుకొని, మన్నుతో కలుపుట, జిగురుతో ముద్ద తయారగుట, పెన్సిలు రూపంలో యంత్రంలోంచి ఇవతకు వచ్చేటంతవరకు అన్నీ యంత్ర సహాయముద్వారా అంచెలవారీగా జరుగుతుంది. రోజుకు కొన్నివేల పెన్సిళ్లు తయారవుతాయి"అన్నాడు బాబయ్య.

"రోజూ ఒకటిచొప్పున మన వాళ్లే పారేస్తూంటారు. రోజుకు వేల సంఖ్యలో తయారవకపోతే సరే పోవు" అంది అమ్మ.

'అబ్బా! ఇంతకథ వుందా పెన్సిలుకి' అనుకున్నారు పిల్లలు.

మీరు ఎప్పుడూ పాడుచేసే పెన్సిలుకి ఇంతచరిత్ర వుందంటే నమ్ముతారా? ★

"అంతా మన మంచికే"

(41-వ పేజీ తరువాయి)

మని చెప్పి, తాను గుర్రం ఎక్కి ఒక్కపరుగులో ఊళ్ళోకొచ్చి పడ్డాను.

వెంటనే మంత్రిగారిని జైల్లోంచి విడిపించి, జరిగిన సంగతంతా చెప్పాడు. "క్షమించండి మిమ్మల్ని అనవసరంగా జైల్లో ఉంచినందుకు విచారిస్తున్నాను. మీరు చెప్పిన మాట నిజమైంది" అన్నాడు.

"నువ్వేమీ బాధపడకునాయనా! అంతా మన మంచికే జరిగింది" అన్నాడు చిన్నగానవ్వుతూ మంత్రి.

రాజుగారికి ఆశ్చర్యం వేసింది. "నా వేలు తెగడం నా మంచికే జరిగింది. ఒప్పుకున్నాను. కానిమిమ్మల్ని జైల్లోపెట్టడం మీ మంచికే ఎలా అయిందో అర్థమవడం లేదు" అన్నాడు.

"నన్ను జైల్లోపెట్టకపోతే నేను కూడా నీతో వేటకు వచ్చివుందును. నాకు ఏ అవయవం లోపించలేదు కాబట్టి, వాళ్ళు నన్నుపట్టుకుని నరికి పారేద్దురు. నేను జైల్లో వుండబట్టి నీతో రాలేకపోయాను. నువ్వు నన్ను జైల్లోపెట్టడం నా మంచికే జరిగింది నాయనా!"అన్నాడు ముసలిమంత్రి.

రాజుగారికి భలే ఆశ్చర్యం వేసింది. "అవునండి! అంతా మన మంచికేనండి!" అంటూ, లేచి మంత్రిగారికి భక్తితో నమస్కరించాడు. ★

చప్పున చెప్పుకోండి

42-వ పేజీలో ప్రశ్నలకు

జవాబులు

(1) ధమ్మపదం, (2) మాజిలన్, (3) జోన్ ఆఫ్ ఆర్క్, (4) ముద్దుపళని, (5) శ్రీ పింగళి వెంకయ్య, (6) రవీంద్రుడు.

సంక్షోభంలో సినిమా - ౨

మూడుపువ్వులూ ఆరుకాయలుగా కనిపిస్తున్న పరిశ్రమను నడిపే కనిపించని కారణాలు

'ఫిలింపోలం'లో రూపాయలపంటకు బాక్సాఫీసుదోహదాలవల్ల జరిగేదేమిటి?

కథలు విడచిన సాము

ఎప్పుడో ఏదో జరిగి మంచిరోజులు వస్తాయనీ, అప్పుడు ఇంతకన్న బాగా శ్రద్ధగా చిత్రాలు తీద్దామనీ సమాధానపరచుకొంటున్నారు కొందరు.

ఆంధ్రులు అమోఘంగా భోగలాలసులై పోయి ఉన్నారనీ, ఇంకా రెండెడ్ల బళ్లమీదనే ప్రయాణం చేస్తున్నారనీ వారం లో జెట్‌లా రాకెట్‌లా ఎక్కి తిరిగే పర్యంతం తెలుగు సినిమా ప్రయాణం అరంగుళం కూడా పెరగకూడదనీ మరికొందరు నమ్ముతున్నారు.

మొత్తానికి వారూ వీరూ అనే మాటల తాత్పర్యం ఒకటే అయితే. చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఇలాంటి సిద్ధాంతాలు తయారుచేసి వీరంతా తమను సమర్థించుకోజూస్తున్నారని అనడం, అనుకోవడం కూడా పెద్ద అపరాధం కొందరు పెద్దలు శాస్త్రీయంగా తీరిక వేళలలో విమర్శలు విసిరి పట్టాగా తెలుగు చలన చిత్రకారులు అసమర్థులు ఏమీ కారు. దేశం మొత్తంమీద గౌరవనీయమైన స్థానాన్ని అలంకరిస్తారు బంగ చిత్రాలను తప్పనిస్తే, తరవాత చెప్పుకోదగ్గది తెలుగు, మహారాష్ట్ర చిత్రాలే బొంబాయివారు ప్రధానంగా సాంకేతిక రంగంలోనే అగ్రగాములు.

అందువల్ల మనకున్న సమస్యలలో ముఖ్యమైనది- నేటి విషవలయాన్ని బద్దలు కొట్టి బయటపడడం. వ్యాపార పవనాల వాలుకు వీలుగా 14 వ శతాబ్దపు తెరచాప ఓడలా పోకుండా, ఈనాటి మర ఓడలా నడవగలగడం. ఇంతటి పెద్దపరిశ్రమలో ఇలాంటి మహత్కార్యాలు చప్పున జరగవు విమర్శ విసిరినంత సుళువుగా, త్వరగా పరిష్కారం అమలు జరగదు.

అయితే జరగదు అని ఉదాసీనంగా ఊరుకోవడం దగ్గరే ఈ చర్చ. ఈనాటి దుస్థితి అదే. స్థూలంగా, ఈపరిస్థితిని ప్రతిఘటించడానికి సామర్థ్యం, కావాలనుకున్న వారూ లేనివారూ కూడా ఉదాసీనంగానే వర్తిస్తున్నారు. మనం ఏమి చేయగలమన్న ధోరణిలోనే వ్యవహరిస్తున్నారు.

కొత్తకథలు దొరకవని, ఏ ప్రాంతంలో ఏ భాషాచిత్రం డబ్బుగడిస్తుందో చూసి ఆ చిత్రాన్ని కాపీచేసి నిర్లక్ష్యంగా అనుకరిస్తున్నారు. జీవితపు సుడిగోరం లేకుండా చేస్తున్నారు.

అలా ఏర్పరచిన కథనుకూడా కనీసమర్యాదలు జరపడం లేదు. సినిమా అనే దానికి యాంత్రికంగా వస్తువవే నగరపాల, పాటల, నృత్యాల కోటాలూ వాటాలూ తయారవుతున్నాయి. తెలుగుజనం సుబ్బరమైన ఇళ్లు మాడ్డానికి మొహంవాచి ఉన్నారన్న గురుభిప్రాయం వంటి వాటి ధర్మమా అని సెట్లవగరనుంచి కథను, వాస్తవానికి దూరదీకాలు తెగతెంపులు చేసివేస్తున్నారు. అపైన వినోదదాయకాలు (బాక్సాఫీస్ కొట్టేవి) అని వాడ సుకునే అంగాలు



'శ్రీకృష్ణ మాహాత్మ్యం'లో జమున.

కోసం కథలందిస్తే ఎవరికివారో చిలవట్లు రాసి పాడుచేస్తున్నారు.

కళాత్మకతలో ముఖ్యాంశాన్ని, కథను దర్శకుడూ నిర్మాతా స్వీయంగా చిత్రించాలని నిజంగా అనుకొన్నారు అనిపించే సందర్భాలు అరుదుగానే ఉన్నాయి...

ప్రతిభగల రచయితలూ, సంగీత రచయితలూ, నటీనటులూ, ఛాయాగ్రహణదర్శకులూ యీ దిగ్బంధంవల్ల తమ సహజ ప్రతిభను ప్రదర్శించలేకపోతున్నారు. కొత్తకొత్తగా తమకుగల ఆశయాలకై కృషి చేయలేకపోతున్నారు.

కాకే, ఈ ఉదాహరణలు బలపరచే విషయం మరొకటి ఉంది. కుటుంబ జీవితం గురించి మాట్లాడే చిత్రాలకే ప్రజాదరణ లభిస్తుంది అన్నది. ఈ యేడాది ఆ క్రితం సంవత్సరమూ కూడా సాంఘికాలే ఎక్కువ వచ్చాయి. విశేష వ్యయప్రయాసలతో తీసిన జానపదాలూ దెబ్బతిన్నాయి. జానపదాన్ని అని పబ్లిసిటీ ఒప్పుకొనక సాంఘికచిత్రంలా కనబడే వేషాలకట్టినచిత్రాలూ రెండుందాలా చిన్నబుచ్చుకున్నాయి.

భారీజయాలూ, భారీ అపజయాలూ భారీ ఎత్తున చిత్రాలుతీసేవారికే. మనకున్న చిన్న మార్కెట్ అవధులనుబట్టి పొదుపుగా చిత్రాలు తీసే వారిని తెలుగు ప్రేక్షకులు మన్నన చేసి. మళ్ళీ ఓ చిత్రం తీయడానికి అవకాశం కల్పిస్తున్నారు.

1959 లో చిత్రాలు మరొక, మంచిధోరణికి నాంది ప్రస్తావించాయి ముడిఫిలిం కట్ కటలవల్ల గాని, మరేందువల్ల గాని, తెలుగు చిత్రాల సగటు నిడివి తగ్గింది 19, 18 వేల యూగం ఫీడొట్ అవుతోంది అనవసరపు నిడివి అవస్థాలన్నిటికీ, (కథ చెప్పడంపోతే) మూలకారణం అని సర్వత్రా గుర్తిస్తున్నారు.

మొత్తంగా ఇదీపరిస్థితి 1959 లో వచ్చిన చిత్రాల పైవాక్యాలకు ఉదాహరణలు.

* * *

ఈ యాడాది నిర్మాణంలో ఉన్న చిత్రాల సంఖ్య ఆరంభించినవి, తీస్తున్నవి, సాగుతున్నవి, ఆగిఆగి సాగుతున్నవి, పూర్తయి విడుదల అక దారికోసం చూస్తున్నవి, ఎక్స్ పాటేవి, ఏవున్న పట్టేవి, గాన ఘట్టంలో ఉన్నవి— అన్ని కలిపి నూరు పైచిలుకు ఉన్నాయి. ఇవన్నీ 1960 లో పే వచ్చిపడతాయని భయపడనవసరంలేదు, ఏడాది పొడుగున్నా కనీసం అరవై చిత్రాలకైనా నిర్మాణం సాగుతూ ఉంటుంది

ఉన్నవారికి చాలినంత పని ఉండగా, గత సంవత్సరం వచ్చిన కొత్త నటులు రమణమూర్తి, బాలయ్యవంటివారు నిలబడ్డారు. ఇటీవల వచ్చిన మరికొందరు కొత్త నటులు- హరనాథ్, రామకృష్ణ, కృష్ణారావు, (మనోరమ) సత్యనారాయణ మొదలగు వారు రాబోయే కొన్ని చిత్రాలలో ముఖ్యపాత్రలు నిర్వహించబోతున్నారు. మధుసూదనరావు (సతీతులసి) చంద్రమోహన్, (సతీసుకన్య) రామినీడు (మాయింటి మహాలక్ష్మి) అనే కొత్త దర్శకులు ముగ్గురు వచ్చారు. కొత్త నిర్మాతలు చాలమంది వచ్చారు. ఇద్దరు ముగ్గురు నలుగురుగా కలసివచ్చి తొలి చిత్రం తరువాత, రెండు, మూడు, నాలుగు కంపెనీలు పెట్టుకొని విడిగా చిత్రాలు తీస్తున్నవారు ఉన్నారు.

1958 లో డబ్బింగ్ చిత్రాల అధిక విజయంవల్ల 1959 లో ఈ ఉద్యమం వృద్ధి చెందింది ఇది తెలుగుచిత్రాలకు ఈ యేడాది ఏమంత అపకారం చేయలేదు సహజీవనానికి స్థిరపడింది దీనికొక రకమైన వ్యాపార ఛాయా ఏర్పడుతోంది 59 లో 19 అనువాదచిత్రాలు వచ్చాయి పై నాలు ఇంకా చాలా రాగలవని ఇప్పటి అంచనాలు

1959 లో చాలా మంచి సంగీతం వినిపించిన సంగీత దర్శకుడు పెండ్యాల శాస్త్రీయ సంగీతాన్ని సర్వజనరంజకంగా వినిపించడానికి ఆయన మంచి ప్రయత్నం చేశారు. అందులో కూడా వ్యాపార పరమైన స్వరాలు వినబడకుండా తప్పనిసరిఅయినా ప్రయత్నం సాగించటంగది ఇతర చిత్రాలలో అప్పుచేసి పప్పుకూడులో రాజేశ్వరరావు పాటలు కొన్ని, మాంగల్యబలంలో వేణు మనోహరంగా ప్రశంసనీయంగా తిరగించిన నాదాలూ, ఇల్లరికంలో చలపతిరావుగారి పాటలు ఒకటిరెండు, వీరభాస్కరుడు చిత్రంలో సాలూరు హనుమంతరావుగారి సంగీతం, కూతురు కాపురం, మనోరమ చిత్రంలో రమేష్ నాయుడు చేసిన పాటలు, పెళ్ళిమీద పెళ్ళి చిత్రంలో కన్నడ సంగీత దర్శకులు, రాజన్ నాగేందర్ లు స్వయంగా పాడిన యుగళగీతం (శ్రీనివాస్, నాగేందర్ పాడినది) ఎన్నదగినవి. అనువాదచిత్రాలలో కూడా కొన్ని మంచిపాటలు ఉన్నాయి.

మిగతా చిత్రాలలో పాటలు ఎన్నో బొంబాయి బాణీలకు వచ్చికోతలు. కొన్ని ఏమంత సవ్య కోతలు కావివి. ఎన్నో పాటలు బాగుండడానికి ఆయా గాయకులు వాటిని మధురంగా పాడడం కారణమైంది.

★



కె. పి. ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి 'కన్నకొడుకు'లో జగ్గయ్య, కృష్ణకుమారి.

వార్తావరణం

కొత్త స్టుడియో

ఆరు నెలలు తిరిగేసరికి మద్రాసులో మరొక ఫిలిం స్టుడియో అవతరించి, ఉన్న వాటి సంఖ్యను 17 కు పెంచబోతోంది. పేరు ప్రసాద్ స్టుడియోస్. నిర్మాత, ప్రసిద్ధ దర్శక నిర్మాత ఎల్. వి. ప్రసాద్.

ప్రసాద్ గారు ఇందుకోసం కోడంబాకంలో అరుణాచలం స్టుడియోస్ దగ్గరగా (వాహినీకి) అవతల ఉన్న స్థలం అక్కడ సగం నిర్మించిన భవనం, సరంజామాలు సహా కొనివేశారు. త్వరలోనే నిర్మాణం ఆరంభించి జూన్ ప్రాంతాలకు ముగించి, చిత్ర నిర్మాణం ఆరంభిస్తారని తెలుస్తుంది. ప్రస్తుతానికి రెండు షూటింగ్ ఫ్లోర్ లు, ఒక థియేటర్ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆపైన, ఆయన ఇక్కడనే తెలుగు, తమిళ, హిందీ భాషలలో చిత్ర నిర్మాణం సాగిస్తారట.

1959 లో విడుదల అయిన చిత్రాలు 44

మాంగల్యబలం	—	ఆదుర్తి సుబ్బారావు
అప్పుచేసి పప్పుకూడు	—	ఎల్. వి. ప్రసాద్
సతీ సుకన్య	—	చంద్రమోహన్
రాజా మలయసింహ	—	బి. ఎస్. రంగా
సతీ తులసి	—	వి. మధుసూదనరావు
పెళ్ళి సందడి	—	యోగానంద్
జయభేరి	—	పి. పుల్లయ్య
జయ విజయ	—	విఠలాచార్య
ఇల్లరికం	—	తాతినేని ప్రకాశరావు
వీర భాస్కరుడు	—	కె. బి. నాగభూషణం
రేచుక్క - పగటిచుక్క	—	కమలాకర కామేశ్వరరావు
కూతురు కాపురం	—	శోభన్‌రావు
మాయింటి మహాలక్ష్మి	—	జి. రామినీడు
కృష్ణలీలలు	—	జంపన చంద్రశేఖరరావు
శభాష్ రాముడు	—	సి. ఎస్. రావు
సిపాయి కూతురు	—	సి. చెంగయ్య
దైవబలం	—	పొన్నలూరి వసంతకుమార రెడ్డి
బాలనాగమ్మ	—	వేదాంతం రాఘవయ్య
వచ్చిన కోడలు నచ్చింది	—	యోగానంద్
భాగ్యదేవత	—	తాపీ చాణక్య
మనోరమ	—	కమల్ ఘోష్
బండరాముడు	—	పి. పుల్లయ్య
పెళ్ళిమీద పెళ్ళి	—	విఠలాచార్య
ఆలుమగలు	—	కృష్ణారావు
భక్త అంబరీష	—	బోళ్ళ సుబ్బారావు

అనువాద చిత్రాలు : సంపూర్ణ రామాయణం, వీరసింహ, జింబో, సౌభాగ్యవతి, అంతా పెద్దలే, ఇల్లాలి అదృష్టమే ఇంటికి భాగ్యం, అనగనగా ఒక రాజు, మంత్రవాది, గాంధారి గర్వభంగం గోప్పింటి అమ్మాయి, వీర ఘటోత్కచ, వీరపాండ్య కట్టబ్రహ్మన, శభాష్ పిల్లా, పెద్దకోడలు, మహిషాసుర మర్దని, హనుమాన్ పాతాళ విజయం, స్త్రీ శపథం. చెవిలో రహస్యం, మహాలక్ష్మి మహిమ.

ఈ యేటి తెలుగు చిత్రం సగటు నిడివి సుమారు 15 450. పొడుగులో ముందడుగు బాలనాగమ్మ, రేచుక్క-పగటిచుక్క చిత్రాలది. బాలనాగమ్మ పొడుగు 18,265 అడుగులు కాగా రేచుక్క-పగటిచుక్క చిత్రం మరొక్క అడుగు పొడుగు. అన్నిటికన్న చిన్న చిత్రాలు జయవిజయ, దైవబలం. సుమారు 14 400 అడుగులు.

శత దినోత్సవాలు జరుపుకొన్న చిత్రాలు మూడు : మాంగల్యబలం, అప్పుచేసి పప్పుకూడు శభాష్ రాముడు. ఇల్లరికం రజతోత్సవాలు జరుపుకొంది.

సేకరణ : దామినేని నరసింహారావు (పొన్నెకల్లు-గుంటూరు జిల్లా)

పునరాగమనం

ఆంధ్రలోనూ, ఉత్తర భారతంలోనూ కూడా బహుళ జనాదరణ పొందిన అంజలీ పిక్చర్స్ వారి సంగీత చిత్రం 'సువర్ణ సుందరి'ని డిసెంబరు 31 న తిరిగి ఆంధ్రలో విడుదల చేస్తున్నారు. అంజలీదేవి, నాగేశ్వరరావు, రేలంగి, రమణారెడ్డి, బాలకృష్ణ నటించిన ఈ చిత్రానికి వేదాంతం రాఘవయ్య దర్శకుడు. రచయిత మల్లాది రామకృష్ణశాస్త్రి సంగీతం ఆదినారాయణరావు.

జారుడు కొండ

"దాని పేరు జారుడు కొండ" అని చెప్పారు ఎవరో.

ఓహో అన్నాడు గుమ్మడి

"—చాలా ప్రమాదకరమైన చోటు."

"అలాగా", అన్నాడు గుమ్మడి.

"కిందటేడు ఒకాయన అక్కడ కాలు జారి పడి,—పోయారు."

"నిజం? అయ్యో పాపం." అన్నాడు గుమ్మడి.

* * *

మర్నాడు జారుడుకొండతో పరిచయ భాగ్యం లభిస్తుందని, దానిని తను జయించబోతున్నానని తెలియదు సుమండీ అన్నాడు గుమ్మడి ఆ ఉదంతం చెబుతూ,—ఆనాటి విజయానికి చిహ్నంగా మోకాలు మీద తగిలిన దెబ్బను సముదాయిస్తూ.

మర్నాడు ఆయన అపూర్వ చింతామణి (పక్షిరాజా వారి కొత్త తెలుగు చిత్రం)లో మాంత్రికుడి వేషం వేసుకుని ఔట్ డోర్ షూటింగ్ కు వచ్చాడు. కొండ శిఖరంమీద, ఎటో చూస్తూ నడచిపోతూ ఉండగా, నేల మీదనించి షాట్ తీసే ఏర్పాటు జరిగింది. డైరెక్టర్ లాల్ చేయి ఊపి సైగచేశారు. కెమెరా తిరిగింది. కొండమీద గుమ్మడి కదిలాడు.

"దీనిని జారుడుకొండ అంటారు......" అంటూ క్రితంరోజున ఎవరో చెప్పినమాటలేమీ ఆయనకు గుర్తులేవు. తను ధరించిన పాత్ర తాలూకు సమస్యను గురించి ఆలోచిస్తూ, దిగంతాలవేపు దృష్టిసారించి వెళ్ళిపోతున్నాడాయన—కొండ అంచుమీదుగా. అది నున్నటి రాయి. కాని అక్కడ ఒక అడుగు మేరకు పెళ్ళను చాటుచేసుకుని, వాననీటికి నాచుపట్టింది. ఆనాచు ఇసుక కప్పుకుని సహజమైన నేలలా అభినయిస్తోంది మంచి నటనను ప్రదర్శించి మన్నించే గుమ్మడి, దానిని చూసి శంకించలేదు. అందుకని మామూలుగానే అక్కడ కాలుమోపాడు.

నిర్మాణంలో ఉన్న తెలుగు చిత్రాలు సుమారు నూరు

కొత్తసంవత్సరం పుట్టేనాటికి నిర్మాణంలోఉన్న తెలుగుచిత్రాల జాబితా సంగ్రహంగా ఈక్రింద పొందుపరచి ఉంది. ఇంకా తొలిదశలోఉన్న కొన్నిచిత్రాలనుకూడా కలిపితే నూరు పైచిలుకు అవుతాయి. అనువాదచిత్రాలను ఈ జాబితాలో చేర్చలేదు. అవి ఒక డజనుపై చిలుకు ఉన్నాయి.

అంజలీ పిక్చర్స్ వారి సాంఘికం. నటులు అంజలీదేవి, కృష్ణకుమారి, నాగేశ్వరరావు, రంగారావు, గుమ్మడి, రేలంగి, పేకేటి. మాటలు ఆత్రేయ. పాటలు సముద్రాల సంగీతం ఆదినారాయణరావు, దర్శకుడు వేదాంతం రాఘవయ్య.

అన్నపూర్ణ పిక్చర్స్ సాంఘికచిత్రం. నాగేశ్వరరావు, సావిత్రి ముఖ్యనటులు. రచయిత ఆత్రేయ, దర్శకుడు ఆదుర్తి, సంగీతం వేణు.

అశ్వరాజ్ ప్రొడక్షన్స్వారి దీపావళి. నటులు: సావిత్రి, ఎస్. వరలక్ష్మి, కృష్ణకుమారి, రామారావు, రంగారావు, గుమ్మడి, కాంతారావు, రమణారెడ్డి. రచయిత సముద్రాల రాఘవాచార్య. దర్శకుడు రజనీకాంత్, సంగీతం ఘంటసాల.

అనుపమవారి సాంఘికం దర్శకుడు తిలక్.

భరణివారి 'ఎండమావులు' (బాడీది), నటులు: భానుమతి, నాగేశ్వరరావు, జానకి, రమణమూర్తి, రామన్నపంతులు రాజనాల, రాజారెడ్డి. రచయిత సముద్రాల రాఘవాచార్య. సంగీతం వేణు, దర్శకుడు రామకృష్ణ.

భార్గవి ఫిలింస్ వారి 'మరణం జయించిన మనిషి'. నటులు రామారావు, కృష్ణకుమారి, రంగారావు, కె. వి. ఎస్. శర్మ, కాంతారావు, రఘురామయ్య, శంకర, పేకేటి, హేమలత, మోహన. రచయిత సదాశివబ్రహ్మం, దర్శకుడు సి. పుల్లయ్య.

భారతి ప్రొడక్షన్స్ - బభ్రువాహన. రామారావు, ఎస్. వరలక్ష్మి, రాజసులోచన, సంధ్య, చలం; సి. ఎస్. ఆర్. ముక్కామల, రఘురామయ్య, శంకర, పేకేటి, కె. కె. గోవిందరాజులుసుబ్బారావు. రచన దర్శకత్వం సముద్రాల రాఘవాచార్య.

బి. ఎ. ఎస్. వారి జానపదం. నటులు రామారావు, అంజలీదేవి, సంధ్య, రేలంగి, గుమ్మడి, సి. ఎస్. ఆర్, బాలకృష్ణ, దర్శకుడు బి. ఎ. సుబ్బారావు, సంగీతం రాజేశ్వరరావు.

భాస్కర్ ప్రొడక్షన్స్వారి సతీ అరుంధతి. రచయిత మహారథి. దర్శకుడు భాస్కరరావు. సంగీతం రమేష్ నాయుడు.

భవానీ ప్రొడక్షన్స్- శ్రీశైల మల్లికార్జున మాహాత్మ్యం. జమున. హేమలత, కాంతారావు, సి. ఎస్. ఆర్. నాగయ్య. రచన, దర్శకత్వం కె. జి. శర్మ.

చేతనా ఫిలింస్ వారి గుళ్లో పెళ్ళి. కృష్ణకుమారి, బాలయ్య, రమణమూర్తి, మిక్కిలినేని, రమణారెడ్డి, చదలవాడ, శోభ, నిర్మల, సూర్యకళ. రచయిత అనిసెట్టి. సంగీతం రమేష్ నాయుడు. దర్శకుడు కె యస్. ప్రకాశరావు.

చంద్రికా ఫిలింస్ శ్రీకృష్ణ రాయబారం. రచయిత మల్లాది రామకృష్ణశాస్త్రి దర్శకుడు జగన్నాథ. సంగీతం అశ్వత్థామ. నటులు గుమ్మడి, రాజనాల, కాంతారావు, సూరిబాబు, రఘురామయ్య. అద్దంకి, కె. వి. యస్. శర్మ, వల్లం నరసింహారావు, ఎం. వి. సుబ్బారావు. సంధ్య, హేమలత.

చైతన్య ప్రొడక్షన్స్ వారి వాగుడడాలంచే. నటులు నాగేశ్వరరావు, సావిత్రి, ఛాయాదేవి, రేలంగి, రమణారెడ్డి, పేకేటి. దర్శకుడు లక్ష్మీకుమార్ రెడ్డి

జి. వి. యస్. ప్రొడక్షన్స్ వారి 'భక్త రఘునాథ్'. జమున, కాంతారావు, రేలంగి నాగయ్య, పేకేటి, సూర్యకాంతం, కమలకుమారి, లక్ష్మి, నిర్మల. రచన దర్శకత్వం సముద్రాల రాఘవాచార్య

గీతా పిక్చర్స్ వారి ఋష్యశృంగ. రాజసులోచన, గిరిజ, ఆశాలత, సీత, హరనాథ్, గుమ్మడి, రేలంగి, శంకర, సీతారామయ్య, భట్, పేకేటి. దర్శకుడు ముక్కామల కృష్ణమూర్తి.

గాయత్రి ఫిలింస్ వారి భక్త కుచేల. సి. ఎస్. ఆర్., కన్నాంబ, పద్మనాభం. దర్శకుడు చిత్రపు నారాయణమూర్తి.

హైదరాబాద్ మువీస్ వారి "జల్సారాయుడు". జగ్గయ్య, జమున, గుమ్మడి, రమణారెడ్డి. దర్శకుడు తాపీ చాణక్య.

జగపతి పిక్చర్స్ వారి సాంఘికం. జమున, గిరిజ, జగ్గయ్య, రేలంగి, గుమ్మడి, రమణారెడ్డి, సి ఎస్. ఆర్., హేమలత, దేవి ఉమ ఛాయాదేవి. దర్శకుడు మధుసూదనరావు.

జయంతివారి మూడవ చిత్రం. రచయిత పింగళి నాగేంద్రరావు దర్శకుడు కె. వి. రెడ్డి.

కె. పి. ఆర్. ప్రొడక్షన్స్—'కన్నకొడుకు.' జగ్గయ్య, గిరిజ, కృష్ణకుమారి, రామకృష్ణ, బాలకృష్ణ, కె. వి. యస్. శర్మ. శివరామకృష్ణ, పేకేటి. రచయిత రమచండ. సంగీతం ఎస్. పి. కోదండపాణి. దర్శకుడు కృపారావు.

కృష్ణచిత్ర-బావ మరదళ్ళు. కృష్ణకుమారి

నాగు 'ఇసుక మేకప్' వదిలేసింది. వెంటనే కేలు జారింది.

ఆతరవాత—"మనం కిందపడి పోతున్నట్టున్నాం కాబోలు—రెండుకాళ్లు రెండు చేతులూ ఉన్నాయి ఎన్ని మిగులుతాయో." అనుకోవటం మాత్రం లీలగా గుర్తుంది. గుమ్మడికి.

కొంచె విసురన, 40 అడుగులక్రింద ఉన్న జనాభా హాహాకారాలు, పైనారికేకలూ దూరంగా వినిపిస్తున్నాయి.

కిందపడి ఆగడంకూడా ఎరగడు గుమ్మడి. ఒక గంటతరవాత తెలివివచ్చింది.

"మీరుకొంచెమించి దొర్లిపడ్డారు. ఒకటి రెండూ కాదు 40 అడుగులు—పెద్ద గండం గడచింది" అని చెప్పారు ఆయన మిత్రులు చేమటలు తుడుచుకొంటూ. 'పూర్తిగా ఉన్నానా?' అన్నారు సౌఖ్యంగా గుమ్మడి.

అరగంటలో డాక్టరు వచ్చి ఆశ్చర్యపోయారు. మీరు ఉన్నారే! ఎంత గట్టివాళ్లు! ఎంతఅదృష్టవంతులు!' అన్నారాయన. గుమ్మడి కొండవాలున 40 అడుగులూ దొర్లి ఎదురుకొండకు ఢీకొనబోయిన అరక్షణంలో ఒక మిత్రుడు పరుగునవచ్చి అక్కడకాని, అయనను పట్టుకున్నాడు. అదే అదృష్టం.

ఇంకో గంటతరవాత, గుమ్మడి లేచి, షూటింగ్ కొనసాగిద్దాం అన్నారు ఉత్సాహంగా!

ఈ సాహసయాత్రలో విజయుడు గుమ్మడికి 15 రోజులతరవాత మిగిలినగుర్తు మోకాలు మీదదెబ్బ, దానిమీదప్లాస్త్రీను. ★



'శాంతినివాసం'లో నాగేశ్వరరావు, రాజసులోచన.

నిర్మాణంలో ఉన్న తెలుగుచిత్రాలు

రమణమూర్తి, సూర్యకాంతం, మాలిని, శోభ, బాలకృష్ణ, చదలవాడ, సి ఎస్ ఆర్ అల్లు రామలింగయ్య, నాగభూషణం సంగీతం పెండ్యాల రచన శ్రీ శ్రీ, ఆత్రేయ దర్శకుడు పద్మనాభరావు

లలితకళా నికేతన్ – భక్త జయదేవ రచయిత సముద్రాల రాఘవాచార్య సంగీతం సాలూరి రాజేశ్వరరావు నటులు నాగేశ్వరరావు అంజలీదేవి, రేలంగి, నాగయ్య, సి ఎస్ ఆర్ ముక్కామల దర్శకుడు పి వి రామారావు

లలితా ఫిలింస్ – లవకుశ (గేవాకలర్) అంజలీదేవి, రామారావు, రంగారావు, కాంతారావు, నాగయ్య, కన్నాంబ, సంధ్య సూర్యకాంతం, రమణారెడ్డి, కె వి ఎస్ శర్మ దర్శకుడు సి పుల్లయ్య

లక్ష్మీ ప్రొడక్షన్స్‌వారి సాంఘికం. దర్శకుడు ఎల్ వి ప్రసాద్

మాసర్ థియేటర్స్ – అపూర్వ చింతామణి గుమ్మడి, రాజనాల, రమణారెడ్డి, పేకేటి, దేవిక, గిరిజ, బి ఎస్ సరోజ, ఛాయాదేవి, రాజశ్రీ, కమలకుమారి రచయిత ఆత్రేయ దర్శకుడు లాల్

ఈ సంస్థ విఠలాచార్య దర్శకత్వాన ఒక సాంఘికం కూడా నిర్మిస్తుంది

మహేంద్ర ప్రొడక్షన్స్‌వారి కృష్ణప్రేమ జమున, గిరిజ, బాలయ్య, రేలంగి బాలకృష్ణ దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు

మంజీరాఫిలింస్ వారి సాంఘికం. సావిత్రి బాలయ్య నాయికా నాయకులు దర్శకుడు రామినీడు

ఎం ఎ వి (సేలం) ఎదురీత నటులు జగ్గయ్య, గిరిజ, ఛాయాదేవి, రమణారెడ్డి, కె వి ఎస్ శర్మ, పేకేటి దర్శకుడు కృష్ణారావు

నేషనల్ ఆర్ట్ థియేటర్స్ (ఎన్ ఎ టి) సీతారామకల్యాణం ఎన్ టి రామారావు, సరోజాదేవి, కాంతారావు, రాజారెడ్డి రచయిత సముద్రాల రాఘవాచార్య సంగీతం గాలిపెంచల దర్శకుడు వి ఎన్ మూర్తి

ఎన్ ఎ టి వారు ఒక సాంఘిక చిత్రం కూడా నిర్మిస్తున్నారు

నంది పిక్చర్స్‌వారి — నాగార్జున రాజకుమార్, సుజాత, కాంతారావు, రమణారెడ్డి, మిక్కిలినేని, రమాదేవి దర్శకుడు వై వి రావు

మహేశ్వరి పిక్చర్స్–చిదంబర రహస్యం రచయిత ఆత్రేయ దర్శకుడు కె కామేశ్వరరావు

నాట్యభారతి ప్రొడక్షన్స్‌వారి–'దేవుడు చేసిన మేలు' జమున, జగ్గయ్య, జి వరలక్ష్మి గుమ్మడి, రమణారెడ్డి, కె వి ఎస్, శర్మ, బాలకృష్ణ, సూర్యకాంతం, లక్ష్మి

పద్మశ్రీ పిక్చర్స్ శ్రీ వెంకటేశ్వర మాహాత్మ్యం రామారావు, సావిత్రి, ఎస్ వరలక్ష్మి, గుమ్మడి. రచయిత ఆత్రేయ సంగీతం పెండ్యాల దర్శకుడు పి పుల్లయ్య

పద్మశ్రీ ఫిలింస్—జగన్నాటకం కృష్ణకుమారి, గిరిజ, సూర్యకళ, ఆదోనిలక్ష్మి, అమర్‌నాథ్, రామకృష్ణ, మిక్కిలినేని కె. వి. ఎస్. నాగేశ్వరరావు. రచయిత శ్రీరామచంద్. దర్శకుడు శోభనరావు.

వీరే ప్రమీలార్జునీయం చిత్రం తీస్తున్నారు. రామారావు, సావిత్రి నటులు. రచయిత మహారథి. దర్శకుడు రజనీకాంత్.

ప్రకాష్‌వారి రేణుకా మాహాత్మ్యం. జగ్గయ్య, గుమ్మడి, జి. వరలక్ష్మి. రచయిత డి. వరపరాజు. సంగీతం మల్లేశ్వరరావు. దర్శకుడు ప్రకాశరావు.

శక్తిరాజావారి—మరకతం. సావిత్రి, రామారావు, రేలంగి, గుమ్మడి, సి. ఎస్. ఆర్ రాజనాల, రమణారెడ్డి. దర్శకుడు ఎస్. ఎం. శ్రీరాములు నాయుడు.

ప్రతిభా ఫిలింస్ వారి సాంఘికం. నాగేశ్వరరావు, సావిత్రి. రచయిత సముద్రాల జూనియర్ దర్శకుడు తాతినేని ప్రకాశరావు

పొన్నలూరి బ్రదర్స్‌వారి–'కాడెద్దులూ, ఎకరా నేల' జానకి, రామారావు, రేలంగి, ప్రియదర్శిని దర్శకుడు జంపన

పద్మిని పిక్చర్స్—పిల్లలు తెచ్చిన చల్లని రాజ్యం రమణారెడ్డి, రాజనాల, బాలకృష్ణ, రాజమ్మ, ఉదయలక్ష్మి దర్శకుడు బి ఆర్. పంతులు

రాజుపిక్చర్స్‌వారి నిత్యకళ్యాణం పచ్చతోరణం కృష్ణకుమారి, సంధ్య, హేమలత, రాజశ్రీ, సూర్యకాంతం, సీత, చలం, రామకృష్ణ, గుమ్మడి, సి ఎస్ ఆర్ కె వి ఎస్ శర్మ, రమణారెడ్డి, సల్లరామ్మూర్తి, అల్లురామలింగయ్య, పేకేటి రచన దర్శకత్వం పినిశెట్టి

ఆర్ ఆర్ పిక్చర్స్‌వారి సాంఘికం – రామారావు, జగ్గయ్య, రేలంగి, బి సరోజాదేవి, గిరిజ, ఇ వి సరోజ. దర్శకుడు బి ఎన్ రెడ్డి

రామకృష్ణ ఫిలింస్ వారి సాంఘికం–రామారావు సావిత్రి, జగ్గయ్య, రేలంగి, కె వి ఎస్ శర్మ, పేకేటి దర్శకుడు మధుసూదనరావు

శోభా ఫిలింస్ తల్లి-బిడ్డ నాగయ్య, లింగమూర్తి, కృష్ణకుమారి హేమలత, హరనాథ్ బాలయ్య, శివరావు, పేకేటి రచన యుద్ధనపూడి, దర్శకత్వం పి ఎస్ శ్రీనివాసరావు

రిపబ్లిక్ వారి సత్యం శివం సుందరం, ముఖ్యనటుడు బాలయ్య దర్శకుడు వి సీతారాం

శంభు ఫిలింస్‌వారి సమ్మెవబంటు–నాగేశ్వరరావు, సావిత్రి, రంగారావు గుమ్మడి, రేలంగి దర్శకుడు ఆదుర్తి

సాహితీ చిత్రవారి సాంఘికం రచయిత ఆరుద్ర దర్శకుడు ఆమంచర్ల శేషగిరిరావు

శ్రీ ప్రొడక్షన్స్‌వారి శాంతి నివాసం – నాగేశ్వరరావు, రాజసులోచన, కృష్ణకుమారి దేవిక, కాంతారావు, రేలంగి సూర్యకాంతం రమణారెడ్డి దర్శకుడు సి. ఎస్. రావు

సరళ చిత్రవారి మగవారిమాయలు: అమరనాథ్, కృష్ణకుమారి, చలం, రమణారెడ్డి, రాజనాల, రాజారెడ్డి, శివరామకృష్ణయ్య, రాజశ్రీ, హేమలత. దర్శకుడు శోభనరావు

సారథివారి కులదైవం. అంజలీదేవి, కృష్ణకుమారి, గిరిజ, ఆదోనిలక్ష్మి, విజయలక్ష్మి, సూర్యకాంతం, జగ్గయ్య, గుమ్మడి, చలం, కృష్ణారావు, పెరుమాళ్ళు, చదలవాడ, పేకేటి దర్శకుడు కబీర్.

సారథీవారి తరువాతి సాంఘికం. దర్శకుడు తాపీ చాణుక్య.

సంగీతా ప్రొడక్షన్స్. మామకు తగ్గ అల్లుడు. సావిత్రి, గిరిజ, ఎం. సరోజ, రేలంగి, రంగారావు. చలం, బాలకృష్ణ. సి. ఎస్. ఆర్. పేకేటి దర్శకుడు వేదాంతం రాఘవయ్య.

సుభిక్షవారి శబరి పండరీబాయి, రాజశ్రీ మీనాకుమారి, హరనాథ్, రామకృష్ణ, నాగయ్య, ఎ. వి. సుబ్బారావు, పద్మనాభం, అల్లు రామలింగయ్య, రచయిత కథ, మాటలు పద్మరాజు. పాటలు కృష్ణశాస్త్రి సంగీతం పెండ్యాల. దర్శకుడు చిత్రపు నారాయణమూర్తి.

శర్వాణీవారి గంధర్వ సుందరి: జమున, రమణారెడ్డి, బాలకృష్ణ, మిక్కిలినేని. దర్శకుడు గోపి.

సారణీవారి కాళిదాసు. నాగేశ్వరరావు, అంజని జూనియర్, రాజసులోచన, రంగారావు, రేలంగి, సి. ఎస్. ఆర్., శర్మ, లింగమూర్తి, సూరిబాబు, సీతారాం. రచయిత పింగళి నాగేంద్రరావు. సంగీతం పెండ్యాల. దర్శకుడు కె. కామేశ్వరరావు.

సారంగావారి పూలరంగడు. జగ్గయ్య, గిరిజ, రమణారెడ్డి, శర్మ, పేకేటి. దర్శకుడు కృష్ణారావు

తిరుమలావారి 'సమాజం': జగ్గయ్య, గిరిజ, రాజసులోచన, రేలంగి, నాగయ్య, గుమ్మడి సి. ఎస్. ఆర్, పేకేటి, లక్ష్మి, విజయలక్ష్మి, కె. వి. ఆర్. నాగేశ్వరరావు. దర్శకుడు అడ్డాల నారాయణరావు

ఉదయినీఫిలింస్‌వారి సాంఘికం. జగ్గయ్య కె. వి. ఎస్. శర్మ, రమణారెడ్డి, పేకేటి, గిరిజ, కృష్ణకుమారి.

వాహినీవారి 'రాజమకుటం'. రామారావు రాజసులోచన, కన్నాంబ, గుమ్మడి, రాజనాల, పద్మనాభం, శివరావు, వంగర. రచయిత సరసరాజు. దర్శకుడు బి. ఎన్. రెడ్డి.

వి. ఎస్ ఫిలింస్‌వారి "భక్త రామదాసు" నాగయ్య, కన్నాంబ. గుమ్మడి, లింగమూర్తి ఎ. వి. సుబ్బారావు, రమణారెడ్డి ఋష్యేంద్రమణి, సూర్యకుమారి, రామశర్మ, వంగర, శివరామబ్రహ్మయ్య, చదలవాడ, పేకేటి. రచన యడవల్లి. దర్శకుడు నాగయ్య.

వరలక్ష్మీ ఫిలింస్ వారి సాంఘికం. జగ్గయ్య, జమున, కన్నాంబ, గిరిజ, గుమ్మడి రేలంగి, రమణారెడ్డి, లింగమూర్తి, అల్లు రామలింగయ్య బేబీ ఉమ. దర్శకుడు కె. బి. నాగభూషణం.

వీనస్ పిక్చర్స్‌వారి పెళ్ళికానుక – నాగేశ్వరరావు, జగ్గయ్య, రేలంగి, సరోజాదేవి, కృష్ణకుమారి, గిరిజ. దర్శకుడు శ్రీధర్.

విరే వంగకథ 'శ్యామలి'ని తెలుగులో తీస్తున్నారు. నటులు నాగేశ్వరరావు, జగ్గయ్య, రేలంగి, సావిత్రి, వాసంతి. దర్శకుడు శ్రీధర్.

పి. ఎ. పి (ఇల్లరికం) వారి కొత్తచిత్రం.

విక్రమ్ ప్రొడక్షన్స్ వారు "దశావతారాలు" తీయబోతున్నారు. దర్శకుడు బి. ఎస్. రంగా.

విజయవారు జానపదచిత్రం తీయ సంకల్పించినట్లు తెలుస్తూంది దర్శకుడు కె వి. రెడ్డి.

విజయగోపాల్ వారి సాంఘికం. సూర్యకాంతం, రేలంగి, రమణారెడ్డి, బాలకృష్ణ, పేకేటి. దర్శకుడు తిలక్.

వరదూవారి సాంఘికం. దర్శకుడు వేదాంతం రాఘవయ్య.

ఝాన్సీవారి జన్మహక్కు. రమణమూర్తి, హరనాథ్, సి. ఎస్. ఆర్, డా॥ శివరామకృష్ణయ్య, జానకి, ఛాయాదేవి, హేమలత. రచయిత శ్రీ రామచంద్ దర్శకుడు మహాలి.

రోహిణీవారి 'గజదొంగ' రామారావు, సావిత్రి, రాజారెడ్డి. దర్శకుడు వై. ఆర్. స్వామి

సిటాడెల్ వారి ముగ్గురువీరులు. రచయిత ముద్దుకృష్ణ. దర్శకుడు జోసెఫ్ తలియత్ జూనియర్.

సెల్వకోటివారి రత్నకిరీటం. దర్శకుడు యోగానంద్.

పి. వి. వి. ఎస్. ఎం. వారి 'భట్టివిక్రమార్క'. రామారావు, అంజలీదేవి, రంగారావు, రేలంగి, గిరిజ దర్శకుడు జంపన.

కాశీనాథ్‌వారి వేములవాడ భీమకవి. దర్శకుడు ఎ. ఎస్ ఆచార్య.

ఇవిగాక, ఇంకా రచన ఘట్టంలో ఉన్నవీ నిర్మాణం త్వరలో ఆరంభించబోతున్నవీ మరి పది పన్నెండు ఉన్నాయి. పూర్ణావారి 'మహాభారతం' వంటి భారీప్రయత్నాలు, కథ ఎన్నిక పూర్తికాకపోయినా, త్వరలోనే నిర్ణయించేసి ఈ ఏడాది ఖరారుగా చిత్రం తీయగల జయంతివంటి సంస్థల చిత్రాలూ కొన్ని ఉన్నాయి.

(సేకరణ: పేకేటి శివరాం.)

పుస్తకసమీక్ష

గడిచిన ఘడియలు

(నవల) రచన. డాక్టర్ పోతరాజు రామమూర్తి ప్రచురణ లంకం గాపల్లి శేషన్స్, పోస్టుబాక్స్ 122, గుంటూరు. 274 పేజీలు; వెల 3 50 న పై

తన ఆదర్శ జీవితంలో గడిచిపోయిన ఘడియలను రాసుకున్న ఒక యువకుని గాథ ఇది. ఈ పుస్తకాన్ని రచించినాయన తెలుగు. ఆ యువకుడు బెంగాలీవాడు. కాదనుకోటానికి ఎక్కడా ఆస్కారం లేదు; ఎంచేతంటే అతను ఏనాడూ తెలుగుదేశం గురించి గాని — మనుషులగురించి గాని మాట్లాడడు. పద్ధతులు ఆచారాలూ అన్నీ బెంగాల్ కుసంబంధించినవే. అంచేత ఇది ఒక బెంగాల్ యువకుని గాథ. ఇది ఏదయినా బెంగాలీ నవలకు అనువాదమేమో అనే సందేహం కలుగుతుంది — 'పరిచయం'లో రాసినట్టు. కాని కాదుట. ఇది పూర్తిగా స్వతంత్ర రచనట. రచయిత చాలా కాలం బెంగాల్, ఉత్తర ప్రదేశ్ లలో వుండటమే ఈ నవలను ఇట్లా ఆ వాతావరణంలో రాయటానికి కారణమట!

ఇందులో పెద్దగా 'కథ' అంటూ కనిపించదు. ఆ కుర్రాడు విప్లవకారుడు — (విప్లవం ఎందుకో. ఏమిటో స్పష్టంగా రచించలేదు రచయిత) అతని తల్లిదండ్రు లెవరో మనకు తెలీదు. డాక్టరు పరీక్షకు చదువుకుంటున్నా డనుకుంటాను. అతను ప్రేమించిన అమ్మాయినే పెళ్ళి కూడా చేసుకోబోతున్నాడు. ఇతనికున్న ఆదర్శాలలో ఒక 'ఆదర్శం' ఆ అమ్మాయికి కట్టక అతన్ని విడిచిపెట్టేస్తుంది.

కథకు ఈ 'నవల'లో ప్రాముఖ్యం లేకపోయినా ఇతరసమస్యలు చాలా చర్చించారు రచయిత. నాటకప్రదర్శనాలగురించి, దేవుడున్నాడా లేడా, వరకట్నాలసమస్యలు స్త్రీలకు సమానహక్కులు, మొదలైనవి అనేకం.

ఈ పుస్తకంలో వున్న భాష గ్రాంధికం కాదు. అట్లాగని గ్రామ్యమూ కాదు. కథ కోసం ఈ పుస్తకం చదవాలనుకునే వాళ్లకు మాత్రం మధ్యలో విసుగుపుడుతుంది. ఫరవాలేదు చదువుదాం అనుకునే వాళ్ళకు బాగానే వుంటుంది ఏమైనా ఒకటుంది — ఇది బెంగాలి వాతావరణంలో రాయబడిన స్వతంత్ర తెలుగురచన ఐనప్పుడు. తెలుగు పదజాలం, తెలుగు నుడికారం లేకుండా అనువాదపు తెలుగులాగానే రాయటం మాత్రం సమంజసంగా లేదు.

నిరపరాధి

రచన: సీతంరాజు ప్రకాశకులు: కాళహస్తి తమ్మారావు అండ్ సన్స్, రాజమండ్రి. వెల: రూ 1–50 న పై. పేజీలు 112.

సాంఘిక నాటకం. నిరుపేదలకు సంబంధించిన ఇతివృత్తం.

గోపాలరావు గుమాస్తా. గుమాస్తా వుద్యోగం చేస్తూనే తలిదండ్రులు లేని తమ్ముడిని దగ్గరకు తీసుకొని విద్యావంతుని చేశాడు. తమ్ముని అదృష్టంవలన లాటరీలో లక్షరూపాయలు వస్తవి. బెల్లం వుండగా చీమలు వచ్చినట్లుగా డబ్బురాగానే చారి అను స్నేహితుడు, వేశ్యకాంతం హరి చుట్టూమూగి డబ్బంతా కాజేస్తారు. చారి ఇన్సూరెన్సు ఏజెంటు. అన్యోన్యంగావున్న అన్నదమ్ములకు విరోధాలు పెట్టుతాడు. సత్యకాలపు అన్నగారు తనభార్యా, బిడ్డలు దరిద్రానికి బలిఅయ్యారని విచారించుతాడు. చారి కాంతాన్ని హత్యచేసి ఆ నేరం హరి మీదమోపి తప్పించుకుంటాడు. హరి తాను నిర్దోషినని అన్నతో చెప్పుకొని ఏడుస్తాడు. గోపాలరావు తన తమ్ముని నేరం తనపైవేసుకొని హరిని 'నిరపరాధి'గా చేస్తాడు. స్థూలంగా కథ యిది.

గోపాలరావు పాత్ర చదువుతుంటే అతనిపై జాలిపుడుతుంది. డాక్టర్లు పేదవారి ఏడుపులకు, ఆదుర్దాలకు కరుగుబడరని రోగి తాలూకు ఫీజువసూలుచేసి మందిచ్చుట వారి సాంప్రదాయమని డాక్టర్ పాత్ర ద్వారా అనిపిస్తారు.

అనుకోకుండా డబ్బు చేతికివచ్చినవాడు రక్తపుస్పర్శయనికాని, పెంచినప్రేమయని కాని గుర్తించకుండా ఏవిధంగావుంటాడో హరి పాత్రద్వారా తెల్సుకోవచ్చు.

సన్నివేశాలు బాగున్నాయి.

పాత్రధారుల ప్రవేశం చక్కగావున్నది.

గుమాస్తాల కష్టసుఖాలనుగూర్చి తెల్పు నాటికలనేకంవున్నవి. వాటిల్లో ఇదొకటి.

"రా. మూ"

ఆంధ్ర దర్శిని:

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ. వెల రూ. 10. పేజీలు 862. ఆంధ్రుల సంక్షిప్త చరిత్ర, ఆంధ్రజిల్లాల చరిత్ర, ఆంధ్రలో నగరాలు, ప్రాజెక్టులు, వ్యవసాయం గ్రంథాలయోద్యమం, ఆంధ్రులసాహిత్యాది లలితకళలు మొదలైన ఎన్నోవిషయాలపై సమగ్ర వివరాలతో కూడిన ఈపుస్తకం "రెడీ రిఫరెన్స్"గా చాలా ఉపయోగపడుతుంది. ముద్రణ, బైండింగ్ చక్కగా వున్నాయి.

సారంగి

మాసపత్రిక, సంవత్సరచందా: 8 రూ. విడిసంచిక 80 న. పై. నెం. 186 లాయిడ్స్ రోడ్, మద్రాసు-8 నుంచి వెలువడుతున్న ఈ కొత్త మాసపత్రిక తొలి (నవంబరు) సంచిక, డిసెంబరు సంచిక మా కార్యాలయానికి చేరాయి. సంపాదకుడు శ్రీ తుమ్మలపల్లి సీతారామారావు. కథలు, నాటికలు, గేయాలు, పద్యాలు, సాహిత్య, నాట్య, శిల్పాదికళలపై వ్యాసాలు ఈ పత్రికను అలంకరిస్తున్నాయి. ★

అదీ ఇదీ

లా వొక్కింతయు లేదు

ఒక హత్య కేసులో అనుమానంమీద అరెస్టయి మరికొందరితో కలిసి పోలీసు లాకప్‌లో వున్న స్వరూప్‌సింగ్ అనే ఆసామీని షహీదాబాద్ — దౌలతాపూర్ గ్రామపంచాయతీ అధ్యక్షునిగా ప్రజలు ఎన్నుకున్నారు. స్వరూప్‌సింగ్ లాకప్‌లో వున్నాడు గనుక ఉపాధ్యక్షుడు దలీల్ సింగ్ ప్రస్తుతానికి అధ్యక్షుడుగా వ్యవహరిస్తాడని పంచాయతీల డైరెక్టరేట్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

నిద్రజిత్

ఉత్తర రొడీషియాలో 27 ఏళ్ళ నేత పని వాడు హావెలక్ బ్రిగ్డర్ ప్రకటించాడు. పోటీలో ఇతనితోపాటు మరోక పదిమంది పాల్గొన్నారు. ఒకమూల కిటికీలో ఈ పోటీ జరిపారట. అతగాడు 181½ గంటలసేపు నిద్రలేకుండా ఆ కిటికీలో కూర్చున్నాడట.

విచిత్ర హంతకుడు

ఉట్టి పుణ్యానికి మనుష్యుల్ని హత్య చేస్తున్న విచిత్ర హంతకుడు (16 12 60 వారపత్రిక — "అది ఇదీ) లక్ష్మీనారాయణ్ అనే బాబా లక్ష్మీదాసును పోలీసు ఈ మధ్య పట్టుకున్నారు. కొన్నాళ్ళలో ఇతని హత్యాకాండకు ఇప్పటిదాకా 7 గురు గురి అయ్యారు; మరోక 14 గురు గాయపడ్డారు. ఇతడు పిచ్చివాడని, ఆదివారం అతని పుట్టినరోజు కావడంవల్ల ప్రతి ఆదివారం అందినవారినల్లా కేవలం ఆనందం

క్రీడారంగం:

కాన్పూర్ టెస్ట్‌లో మన ఘన విజయం

క్రికెట్ కేవలం వ్యక్తికి మాత్రమే పరిమితమైన ఆటకాదు. పదిమంది కలిసికట్టుగా ఆడేది. కనుకనే వ్యక్తికి ప్రాధాన్యం తక్కువ.

అయినా ఒకొక్కప్పుడు వ్యక్తికి విశేషమైన ప్రాధాన్యం లభిస్తుంది.

అలాంటి సందర్భాలు చరిత్రలో అనేకం. లోగడ వరుసగా ఇంగ్లండుతో పోటీలలో అపజయం పొందుతూ వచ్చారు ఆస్ట్రేలియా ఆటగాళ్ళు. రిఛీబెనాడ్‌ను కాప్టన్‌గా వరించడంతో ఆస్ట్రేలియా నైరాశ్యం తొలగిపోయి తిరిగి ప్రపంచంలోకెల్లా మిన్న అయిన స్థితికి వచ్చినది.

ఇటీవల భారతదేశంలో పర్యటించిన వెస్ట్ ఇండీస్ ఆటగాళ్ళు మన వారిని అవలీలగా ఓడించగలిగారు. ఇంగ్లండులో గయక్వాడ్ నాయకత్వాన పర్యటించిన భారత జట్టు ఘోరమైన పరాజయాలకు గురి అయినది.

దానితో దేశంలో అంతటా నైరాశ్యం అలముకొన్నది. మన దేశానికి టెస్టు క్రికెట్‌లో పాల్గొనే యోగ్యతలేదని, ఆ ప్రతిపత్తి రద్దు చేయాలని విదేశీయులు సూచించనూ సూచించారు.

ఢిల్లీలో ఆస్ట్రేలియాతో మొదటి టెస్టు సరేసరి—అపజయ పరంపరలో మరొక ఘట్టమైనది.

కాన్పూర్‌లో రెండవ టెస్టుకు ముందు ఉన్న వాతావరణం, పరిస్థితి అలాంటివి.

కాని గుజరాత్ బౌలర్ జాసూ పటేల్ అద్వితీయమైన ప్రతిభ ప్రదర్శించి అసంభవాన్ని సంభవం చేశాడు. ఆస్ట్రేలియాతో టెస్ట్ పోటీలలో తొలిసారి భారతదేశం గెలుపొందినది.

ఈ టెస్ట్ కూడా మామూలుగానే ప్రారంభమైనది. భారతజట్టు మొదట 152 పరుగులు చేసినది. ఆస్ట్రేలియా ఆటగాళ్ళు బాట్ చేయడానికి పూనుకొన్నారు. పటేల్ రంగంలో ప్రవేశించాడు. 69 పరుగులకు తొమ్మిది వికెట్లు తీసుకొన్నారు. దానితో వాతావరణం మారిపోయినది. తతిమ్మా ఆటగాళ్లు ఉత్తేజితులైనారు. రెండవ ఇన్నింగ్సులో వరుసగా నారీ కంట్రాక్టర్, అబ్బాస్ అలీబేగ్, చందూ బోర్డే, రామనాథ్ కెన్నీ, బాపూ నడ్కర్ణి తమ ప్రతిభకు తగినట్లుగా బాట్ చేశారు. ఆధిక్యం సాధించారు. ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్సులో కథ పునరావృతమైనది. పటేల్ 55 పరుగులకు అయిదు వికెట్లు తీసుకొన్నారు. పోలీ ఉమ్రీగర్ అయనకు తోడై 27 పరుగులకు నాలుగు సాధించారు. 119 పరుగుల తేడాతో భారతజట్టు గెలిచినది.



జాసూ పటేల్

రెండు ఇన్నింగ్సు కలిపి బౌలింగ్ వివరాలు:

60, 9—23—124—14

ఈవిధంగా ఈ ఘన విజయానికి పలువురు తోడైనారు. ఏమైనా ఇది పటేల్ చేకూర్చిన విజయం. పటేల్ టెస్టుగా చరిత్రలో నిలుస్తుంది.

ఆస్ట్రేలియాతో పదిటెస్టులలో మొదటిసారి మాతృదేశానికి విజయం చేకూర్చి, తిరిగి అంతర్జాతీయ క్రికెట్ రంగంలో సగర్వంగా తలఎత్తుకొనేటట్లు చేసిన జాసూ పటేల్‌ను క్రికెట్ అధికారులు లోగడ ఎలా సన్మానించారు?

ఇంగ్లండు పర్యటనకు ఆటగాళ్ళను పంపేటప్పుడు పటేల్‌ను వారు స్మరించలేదు. ఢిల్లీలో జరిగిన మొదటి టెస్టుకు పిలువలేదు. ఆ టెస్టులో రమాకాంత్ దేశాయ్ గాయపడితే పోనీ చూద్దామని పటేల్‌ను ఎన్నుకొన్నారు. ఇక ఎన్నటికీ పటేల్‌ను విస్మరించలేరు.

పటేల్ నైపుణ్యం ఏమిటి? అతడు 'ఆఫ్ స్పిన్నర్'. ఎన్నికైన ఆఫ్‌స్పిన్ బౌలింగును ఎదుర్కొనడం ఆస్ట్రేలియా ఆటగాళ్ళకు చేతకాదని లోగడ ఇంగ్లండులో లేకర్, లాక్ ఋజువుపరిచారు. ఆ నీరసాన్ని ఆధారంచేసుకొని విజయం సాధించిన ప్రతిభాశాలి పటేల్.

—కామరాజు.

★ ఉత్తరాలు ★

(2 వ పేజీ తరువాయి)

మొదటి ఉత్తరం

16-12-59 నాటి వారపత్రికలోని ముఖచిత్రం—"మొదటి ఉత్తరం" చూచిన తరువాత భానుమతీ, ఇందిరా, భానుమతి భర్తా ఎలా వుంటారో, ఎలా వుండాలో అని మాలో మేము చాలా వాగ్వివాదాలు జరిపాము. ఆఖరికి మా అందరికీ వచ్చిన ఏకాభిప్రాయము యేమిటంటే మీరు మళ్ళీ మరొక ముఖచిత్రంద్వారా వారినందర్నీ మాకు 'పరిచయము' చెయ్యాలని. మరో చిన్న సూచన. ఆ కొత్త ముఖచిత్రంలో సిగ్గుతో, కొంత గర్వంతో తలవంచుకున్న భానుమతీ, ఆమెకు తగిన వరుడైన నరవరుడూ, పాటూ షియంలాంటి ఇందిరా వుండాలని నా మనవి. వెనుకగా సగంభారం తీరిన (ఇంకా ఇందిర వుందిగా) గృహయజమాని, తల్లిప్రేమ ఆనందాశ్రువులుగా మెరుస్తున్న కళ్లతో గృహలక్ష్మి వుంటే, భానుమతీ & కో మాకు ఇచ్చే ఆనందానికి హద్దు వుండదనుకొంటున్నాము. సాధ్యమైనంత త్వరగా మాకు "పెండ్లికోజా" ముఖచిత్రం కన్పించుతుందని ఆశిస్తున్నాం.

"బ్రోచా" హాస్టల్ ఆంధ్ర విద్యార్థులు.
(బెనారస్ హిందూ యూనివర్సిటీ)


వనితాలోకం

ఈ మధ్య సరళగారు కొన్ని సలహాలనిస్తున్నారు. వారెంతో సుందరముగా, సులభముగా అందరికి అర్థమగు రీతిని చాలగు వాక్యాలలో సలహాలనిస్తున్నారు. వారు తారాజువ్వలా వచ్చి తాను చెప్పదలచిన మాటలు సూటిగా చెప్పి కనురెప్పపాటులో నిష్క్రమిస్తున్నారు. నాలుగైదు పేజీల వ్యాసం వ్రాయటంకన్న ఈ విధముగా రెండు ముక్కలలో తేల్చి చెప్పటంలోనే అందం, గొప్పతనముంది.

కిరణ్, భీమవరం.

ముఖ్యంగా ఇది చదివేముందు నేను కాలేజీ విద్యార్థినికాదని, గృహిణినని మనవి. 28-12-59 ఆంధ్రపత్రికలో వి. శివకామేశ్వరిగారు వ్రాసిన ఆడా, హోదాగల వరుడు కావాలంటే.. అను వ్యాసం చదివాను అసలు హెడ్డింగుకీ అందులో ఉన్న విషయానికీ ఏమీ సంబంధంలేదు. నాగరి

ఆంధ్రపత్రిక గళ్లనుడికట్టు 12



ఆధారాలు

అడ్డం

1. ఉన్నచోటే నిలిచిపోవటంవల్ల అల్లరవుతుంది.
2. అడిగి ఉండటం.
4. కాలితో కూడిన నిండు చంద్రుడు.
6. కాళ్లు పాడుపడేవి.
7. చేపలలో పాపురం రెండుపాళ్లు కూడేది.
8. చేతులలో తోక ఒక ఆయుధం.
10. కచ్చితముగా ఉండేవాడు మంచి వాడేగాని తోమ్ము తిరిగితే మాత్రం చెడ్డవాడవుతాడు.
12. ఏనుగులమీద వి. కొట్లు వేసేపక్కోళ్లు.
13. నుడిగాలిలో చిక్కుకున్న నాయకుడు.

నిలువు

1. అ, సహాయం చేస్తాను పరా!
3. దేవుడిచ్చే నాణాలు.
5. క్రైస్తవుల చిహ్నం.
6. గడ్డిపోచలో ఎనిమిదో వంతు
7. ఎటు చూసినా సంతోషం.
9. ఇవి కలిగిన చింతలు అదృష్టం తెస్తాయి
11. ప్రేముడిలోని బంధం
12. ఈ కాలం ఈవరి కోస్తే చాలు చలి వేస్తుంది.
14. తోక తెగిన గాడిద.

11-వ నుడికట్టుకు జవాబులు

1 మ	2 ప	లు	3 టే	■	4 కుం	స్త	5 శా	6 స్త్రీ
7 మ	హా	■	కు	■	స్త	■	8 రి	మే
■	య	■	■	■	■	■	ర	■
9 త్ర	ము	10 చి	■	■	■	11 త	ము	12 లం
ప	■	లి	■	■	■	దా	■	దం
■	13 కే	పి	■	■	■	14 ఖా	15 తా	■
16 దా	ర	■	■	17 గ	■	■	18 రు	చి
■	త	■	19 పే	రం	20 టం	■	మా	■
■	21 లం	గ	రు	■	22 కం	గా	రు	■

★ ఉత్తరాలు ★

గత పెరిగిన మన ఆంధ్రదేశంలో నైలాన్ లేని ఇల్లులేదు. కనుక విద్యార్థినులు, పెళ్ళి కాని పిల్లలూ కడుతున్నారని మనం అనుకో కూడదు. నైలాన్ చీరలూ, రెండు జడలూ వేసుకుని అమ్మాయిలకు ఎంతమందికి పెళ్ళిళ్లు అయ్యాయి? అలా అని తెలిస్తే అందరూ ఈ చిట్కా ఉపయోగించుకుందురు. కట్నం ఇవ్వ గలిగి ఏ జడ్జిగారి అమ్మాయో, లేక ఏ కలెక్టర్‌గారి అమ్మాయో అయితే ఈ నైలానులూ, రెండు జడలూ పెళ్ళికి ఎప్పుడూ అడ్డురావు. మధ్య తరగతి కుటుంబాలలో ఎంతమంది అనాకర, అందంగల ఆడపిల్లలు లేరు. పెళ్ళి అవకను పేది ముత్యాలసోదరి చెప్పినట్టు పునర్జన్మే. నైలాన్ చీరలూ, రెండు జడలవలన పెళ్ళిళ్ళు అవటం లేదనేది శుద్ధ అబద్ధం. పెళ్ళికాని ఆడపిల్లల గురించి ఈ మాదిరిగా, ఇంతనీచంగా విమర్శించడం ఏమీ బాగుండలేదు. ఏడాదికి కొన్ని వేల మంది డిగ్రీలు పొందుతున్నారు. వీరంతా అడా, మోడాగల వరులు కాదా? ఆడపిల్లల ఆడంబరం చూసి చదువుమానేసే తెలివి తక్కువ విద్యార్థులు చాలా అరుదు. అందు చేత మనం పత్రికలలో ఈ మాదిరిగా వ్రాసుకు గాబరాపడక్కరలేదు.

కె. రాజేశ్వరి,
విశాఖపట్నం.

28 వ తేదీ సంచికలో వి. శివకామేశ్వరి గారు వ్రాసిన 'అడా, మోడాగల వరుడు కావాలంటే' ... అని వ్రాసిన వ్యాసంలో పవరాలతో రెండు జడలు ఫేషన్ అయిందని వ్రాశారు. నేను రెండు జడలు వేసుకునేవాళ్ళను చూశానుకాని, పవరాలతో రెండు జడలు వేసుకునేవాళ్లను చూడలేదు! 'పెళ్ళికానివాళ్ళ పూల్లూ, పెట్లూ' మితి మీరుతున్నదన్నమాట పెళ్ళికానివాళ్ళందరికి వర్తిస్తుంది అలా వ్రాయటంలో పెళ్ళి కానివాళ్ళమీద రచయిత్రిగారికున్న దురభిప్రాయం తప్ప వేరే ఏమీలేదు. నాకు పెళ్ళికాలేదు. నా మటుకు నేను ఏమాత్రం పూల్లూ, పెట్లూ లేకుండా వున్నానని విశ్వాసం నాకు వున్నది.

కె. సరోజ, ముప్పాళ్ల.

అడా మోడాగల వరుడు కావాలంటే అన్న వ్యాసం నవీనయువతులలోని లోపాలను చక్కగా బయటపెట్టింది. నేటి యువతులు తమలోని లోపాలను తెలుసుకొనక నేటి యువకులను చేసే విమర్శలను చక్కగా చిత్రించారు. వ్యాసం చాలా బాగుంది.

ఎం. ఎస్. శర్మ, అనంతపురం.

* * *

"అడా, మోడాగల వరుడు కావాలంటే"...అను శీర్షిక చాల బాగుంది. పక్షపాతం లేకుండా ఆమె స్త్రీ పురుషులను గురించి బాగా వ్రాసింది. ఇకముందుకూడ ఇలాంటి రచనలే ప్రచురిస్తారని ఆశిస్తాను.

పి. వి. సుబ్బారావు, బాత్రేల.

★

సవరణ

'బాలసాహితి' విభాగంలో 'అంతా మన మంచికే' అను కథ వ్రాసిన వారు తంగిరాల సుబ్బారావు అని గుర్తింప ప్రార్థన.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at
The Andhra P…






గడచిన పాతిక ఏళ్లాయి తల్లులు వారి కేశముల
అందమునకు కారణము టాటావారి పెర్ఫ్యూమ్డ్ కోకొనట్
హెయిర్ ఆయిల్ అనే రహస్యమును కుమార్తెలకు
చెబుతూ వస్తున్నారు. ఆహ్లాదకరమైన పూల పరిమళముగల
యీ శుద్ధమైన కొబ్బరి నూనె మీ కుమార్తెల
కేశములను కూడ ఎంతో సొగసుగ ఉంచుతుంది!

తాతావారి పెర్ఫ్యూమ్డ్
కోకొనట్ హెయిర్ ఆయిల్

ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్


అతి త్వరలో విడుదల!
SF
SAMBHU FILMS
శంభూ ఫిలింస్ వారి
నమ్మిన బంటు
నిర్మాత
యార్లగడ్డ వెంకన్న చౌదరి
డైరెక్షన్ ఆదుర్తి
నవయుగ